గురువులు

# మన దేవతలు - ఋషులు -1



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

**http://www.new.dli.ernet.in**



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ఓం శ్రీగణేశాయ నమః

శ్రీ శారదాంబాయై నమః

# మన దేవతలు-ఋషులు

## ప్రథమ భాగము

*This Book is Published with the Financial Assistance of Tirumala Tirupati Devasthanams under their Scheme "Aid to Publish Religious Books."*


రచయిత్రి :


పురాణపండ అలివేలు మంగతాయారు



రాజమండ్రి-భరద్వాజా బైండింగ్ వర్క్స్ వారి సౌజన్యంతో

శ్రీరామ రక్ష సర్వ జగద్రక్ష

మన దేవతలు-ఋషులు - సంపాదకులు, పరమార్ధవాది - సంపాదకులు, సత్ఫలదాయకమైన శ్రీరామ రక్షాస్తోత్రమ్ - కోటి ప్రతుల ప్రచురణ వితరణోద్యమానికై జీవన సర్వస్వాన్ని అంకితంచేసి అహోరాత్ర దీక్షలో తపస్సు చేస్తూన్న మహా తపస్వి !



శ్రీ రాజరాజేశ్వరీ సహిత శ్రీ మారుతీ సీతారామ ధ్యాన మందిర సంస్థాపకులు, భాగవత మందిర వ్యవస్థాపకులూ, శ్రీరామరక్షాయంత్ర, శ్రీచక్రరాజ పూజా పరాయణులూ, శ్రీ మద్భాగవత మహాపురాణ అనువాదకులూ, ప్రకాశకులూ అయిన

**శ్రీ పురాణపండ రాధాకృష్ణమూర్తి గారు**

మద్రాస్ : శివానందా ఛారిటబుల్ ట్రస్ట్ ప్రెశిడెంట్ :
శ్రీశ్రీశ్రీ ఓం నారాయణ్‌జీ మహరాజ్ వారి ఆశీస్సులతో.

శ్రీమతే భగవతే తిరుపతి క్షేత్రాధివాసాయ వేంకటేశాయ నమో నమః

శ్రీమతి కాంతాయ కళ్యాణనిధయే నిధయేఽర్థినామ్.
శ్రీవేంకటనివాసాయ శ్రీనివాసాయ మంగళమ్.
నమః శ్రీ వేంకటేశాయ శుద్ధ జ్ఞాన స్వరూపిణే
వాసుదేవాయ శాంతాయ శ్రీనివాసాయ మంగళమ్.

# కృతజ్ఞతాంజలి

పాఠక మహాశయులారా !

పరమాత్మ ప్రసాదించిన శక్తితో విశ్వవ్యాప్తంగా గల ఆంధ్రుల సద్వినియోగార్థం నేను వ్రాసిన ఈ గ్రంథరత్న ప్రచురణకు తిరుమల తిరుపతి దేవస్థానములవారు సకాలంలో సహకరించి ప్రోత్సహించినందులకు వారి ఎక్స్‌పర్ట్స్ కమిటీ సభ్యులకూ, విశేషించి కార్య నిర్వహణాధికారి శ్రీ సి. హెచ్. వెంకటపతిరాజు, I.A.S. గారికీ, శ్రమయనిభావించక ఓర్పుతో నిండుహృదయంతో సహకరించిన ఎడిటర్ శ్రీకాట్రు సుబ్బారావు M.A గారికీ వినయాంజలులు అందజేయడానికి మహానందం చెందుతూన్నాను భవిష్యత్తులో కూడ నా రచనలకు వీరి సంపూర్ణ సహకారం లభించగలదని ఆశిస్తూన్నాను.

రాజమండ్రి—4
1988 నాగులచవితి

విధేయురాలు,
పురాణపండ అలివేలు మంగతాయారు

# ఉమామహేశ్వరస్తవః

1. నమశ్శివాభ్యాం నవయౌవ్వనాభ్యాం పరస్పరాఽఽశ్లిష్టవపుర్ధరాభ్యాం॥ నగేంద్ర కన్యా వృషకేతనాభ్యాం నమో నమశ్శంకర పార్వతీభ్యాం 2. నమశ్శివాభ్యాం సరసోత్సవాభ్యాం నమస్కృతాభీష్ట వరప్రదాభ్యాం నారాయణేఽనార్చిత పాదుకాభ్యాం నమోనమశ్శంకర పార్వతీభ్యాం. 3. నమశ్శివాభ్యాం వృషవాహనాభ్యాం విరించి విష్ణ్వింద్ర సుపూజితాభ్యాం। విభూతి పాటీర విలేపనాభ్యాం నమోనమశ్శంకర పార్వతీభ్యాం. 4. నమశ్శివాభ్యాం జగదీశ్వరాభ్యాం జగత్పతిభ్యాం జయ విగ్రహాభ్యాం జంభారి ముఖ్యైరభివందితాభ్యాం నమోనమశ్శంకర పార్వతీభ్యాం 5. నమశ్శివాభ్యాం పరమౌషధీభ్యాం పంచాక్షరీపంజర రంజితాభ్యాం ప్రపంచ సృష్టి - స్థితి సంహృతాభ్యాం నమోనమశ్శంకర పార్వతీభ్యాం 6. నమశ్శివాభ్యా మతిసుందరాభ్యాం అత్యంతమాసక్త హృదంబుజాభ్యాం అశేష లోకైక హితంకరాభ్యాం నమో నమశ్శంకరపార్వతీభ్యాం. 7. నమశ్శివాభ్యాం కలినాశనాభ్యాం కంకాల కళ్యాణవపుర్ధరాభ్యాం కైలాస శైలస్థిత దేవతాభ్యాం నమోనమశ్శంకర పార్వతీభ్యాం. 8. నమశ్శివాభ్యా మశుభాఽప హాభ్యాం అశేష లోకైక విశేషితాభ్యాం అకుంఠితాభ్యాం స్మృతి సంభృతాభ్యాం నమో నమ శ్శంకర పారత్వతీభ్యాం 9. నమశ్శివాభ్యాం రథ వాహనాభ్యాం రవీందు వైశ్వానరలోచనాభ్యాం రాకాశశాంకాభ ముఖాంబుజాభ్యాం నమో నమశ్శంకర పార్వతీభ్యాం. 10 నమశ్శివాభ్యాం జటిలం ధరాభ్యాం జరామృతిభ్యాం చ వివర్జితాభ్యాం జనార్ధనాబ్జోద్భవ పూజితాభ్యాం నమో నమశ్శంకర పార్వతీభ్యాం. 11. నమశ్శివాభ్యాం విషమేక్షణాభ్యాం బిల్వచ్ఛదా మాల్లిక దామభృద్భ్యాం॥ శోభావతీ శాంతవతీశ్వరాభ్యాం నమో నమశ్శంకర పార్వతీభ్యాం 12. నమశ్శివాభ్యాం పశుపాలకాభ్యాం జగత్త్రియీ రక్షణ బద్ధహృద్భ్యాం॥ సమస్త దేవాసుర పూజతాభ్యాం నమో నమశ్శంకర పార్వతీభ్యాం. 13. స్తోత్రం త్రిసంధ్యం శివపార్వతీభ్యాం భక్త్యాపఠే ద్ద్వాదశకం నరోయః స సర్వసౌభాగ్య ఫలాని భుంక్తే శతాయు రంతే శివలోక మేతి

—0—

ఓం శ్రీ గణేశాయ నమః

# మన దేవతలు - ఋషులు

ప్రతీ పదార్థం యొక్క, దృశ్యమానమైన జడ సత్తాకు నియామకమైన శక్తిని మన శాస్త్రాలు అంగీకరిస్తున్నాయి. ఈ శక్తి చైతన్యవంతమై ఉంది. ఇదియే ఆ పదార్థం యొక్క అధి దైవశక్తియై భాసిల్లుతూంటుంది. సర్వత్రా వ్యాపించి ఉన్న చేతన సత్తాయే సార్వత్రిక స్వరూపమై ఉంది. పదార్థాల స్వరూప, గుణ, ఉపయోగ భేదాలకు అది ఆధారమై ఉండదు. పదార్థంలో ఉన్న భిన్న సత్తాయొక్క అహంభావమే దాని గుణ రూపాదులకు ఆధారమై ఉంటుంది. చైతన్యాధార రహితంగా జడానికి ఎట్టి స్థితీ ఉండదు. శరీరం నుండి శరీరాభిమానియైన చేతన జీవుడు వేరైన క్షణంలో శరీరం నిలువజాలదు. అట్లే ప్రతీ వస్తువుకూ అధిష్ఠాతృ దేవత లుంటారు. వారు లేకుండ వస్తువులకు అస్తిత్వమే ఉండదు.

ఈ దేవతలు 33 కోట్ల మంది ఉన్నారని మనీషులు చెబుతూన్నారు. ఇందులో కొందరే ముఖ్యులు. బ్రహ్మ విష్ణు మహేశ్వరులూ, వారి శక్తులయిన సరస్వతి, లక్ష్మి, పార్వతులు. సూర్య, గణేశు లిర్వురూ భగవత్స్వరూపులే. భగవంతుని అవతారాలు కూడ. అతని నిత్య సగుణ లీలా స్వరూపులే. వీరు కాక అధిదైవిక జగత్తులోని ముఖ్య దేవతలు, అష్ట లోక పాలురు — ఇంద్ర, వరుణ, కుబేర, యమ, అగ్ని, నిరృతి, మరుత్, అర్యమ, పూష, భగ, అశ్వినీకుమార, సోము (చంద్ర) లు — యజ్ఞాలలో వీరి ప్రయోజనం ఉండడం వల్ల శ్రుతులలో వీరి వర్ణన విశేషంగా జరిగింది.

దేవ గురువైన బృహస్పతి, దేవ సేనాపతి అయిన కార్తికేయ స్వామి ఆరాధన విశేషంగా ఉంది. ప్రస్తుత కాలంలో కామదేవతోపాసన మాత్రం లోపించింది. కానీ విష్ణు భగవానుని ఈ పుష్పధన్వీరూపారాధన, కామ గాయత్రీ ఆరాధన ఒకానొక సమయంలో విశేషంగా కొనసాగింది. ప్రజాపతియైన దక్షుడు జగత్ ప్రజాపతియే. యముని, అతని అనుచరుడైన చిత్రగుప్తునీ పూజా విధానాన్నీ కూడ శాస్త్రాలు నిర్దేశించాయి. దైత్య గురువైన శుక్రుడు కూడ అమర గురువైన బృహస్పతితో సమానంగా పూజనీయుడే. దేవ శిల్పి అయిన విశ్వకర్మ హిందూ శిల్ప సేవకులందరకూ పూజనీయుడే. అలాగే దైత్య శిల్పి అయిన మయుడు ఇంద్రజాలికుడు. అసుర శిల్పారాధకులకు ద్వాపర యుగ పర్యంతం — ఉపాస్యుడుగా ఖ్యాతి చెందాడు.

ప్రతి హిందువూ ఇష్ట దేవతతోబాటు కుల దేవతనూ, గ్రామ దేవతనూ, నాగ దేవతనూ యధా సమయంలో పూజించాలన్న శాస్త్రీయ సంప్రదాయం ఉంది. వీరే కాకుండ తమ తమ కోర్కెలు నెరవేరడానికి గాను అనేక మంది దేవీ దేవతలు ఆరాధించ బడుతూన్నారు. ఈ దేవతల సంక్షిప్త పరిచయం యిక్కడ ఈయబడుతూన్నది.

## దేవరాజు - ఇంద్రుడు

ప్రతి మన్వంతరంలోను స్వర్గాధిపతి పదవి మారుతూంటుంది. నూరు అశ్వమేధాలు చేసిన చక్రవర్తి సమ్రాట్టు ఓ మన్వంతరంలో ఇంద్రుడవుతూంటాడు. వర్తమాన కల్ప సమయానికి ఆరుగురు ఇంద్రులు గతించి పోయారు. సప్తమ మన్వంతరం నడుస్తూన్నది. ఈ మన్వంతరంలో పురందరుడు దేవరాజుగా తేజరిల్లుతూంటాడు. ఇతని భార్య— శచీదేవి దైత్యరాజు అయిన పులోముని పుత్రి. వీరికి జయంతుడు, జయంతీ నామాలతో ఓ కుమారుడూ, ఓ కుమార్తె ఉన్నారు.

వర్షాధిపతియైన దేవేంద్రుడు చేసే వృష్టి ద్వారానే లోకపోషణ, జీవనాలు కొనసాగుతూంటాయి. వైదిక కాలంలో మహేంద్రుని నిమిత్తంగా బృహద్యజ్ఞాలు జరిగేవి. శృతులలో ఇంద్రనామం పరమాత్మ వాచకంగా వచ్చింది. దేవేంద్రుని స్తుతులు కూడా ఉన్నాయి. ఇతడు ఐరావతా రూఢుడు గాను, మాతలి ద్వారా నడుపబడునట్టి హరితాశ్వయుక్త రథారూఢునిగా విరాజిల్లుతూన్నట్లు వర్ణనలున్నాయి. త్రేతాయుగంలో వానరరాజు అయిన వాలీ, ద్వాపరయుగంలో అర్జునుడూ ఈతని అంశజులే. రావణనందనుడైన మేఘనాధుడు యుద్ధంలో ఇతణ్ణి ఓడించాడు. ద్వాపరయుగంలో శ్రీకృష్ణ చంద్రుడు ఇంద్ర యజ్ఞాన్ని ఆపుజేయ యితడు ఏడు రోజుల వరకూ ప్రళయ వృష్టిని చేయగా భగవానుడు గోవర్ధనగిరిని ధరించి, వీని గర్వాన్ని అణచి వేశాడు.

అనాది కాలం నుండీ శృతులలో ఇంద్రారాధన వస్తూన్నది. దీర్ఘ కాలం ఇతడు బ్రహ్మచర్య పూర్వకంగా ఉండి బ్రహ్మదేవుని ద్వారా బ్రహ్మజ్ఞానాన్ని పొందాడు. ఇతని కృప వలననే భారతీయ అధ్యాత్మజ్ఞానం మానవ జగత్తులోకి వచ్చింది. ఆయుర్వేద ప్రథమ ఉపదేశకుడు ఈతడే. ధన్వంతరి మహేంద్రుని ద్వారానే ఆయుర్వేదాన్ని పొందగలిగాడు. ఇతని ద్వారానే అనేక శాస్త్రాలు జగత్తులో ప్రచారమయ్యాయి. మన సంస్కృతి అంతా అధిదేవాధిష్ఠితమై యున్నది. అందులో మహేంద్ర పదవి అత్యంత గౌరవప్రదమై ఖ్యాతి గాంచినది.

## రాజ రాజేశ్వరుడు : వరుణుడు

సురాసురులను అందరినీ జయించి సర్వ ప్రథమంగా రాజసూయ యాగాన్ని చేసినది జలాధీశుడైన వరుణుడే. సమ్రాట్టు లందరికీ ఈతడు సమ్రాట్టు. పశ్చిమ దిక్పాలకుడైన ఇతడు జలాధిపతి. పశ్చిమ సముద్ర గర్భంలో యితని రత్నపురి అయిన విభావరి భాసిల్లుతూన్నది. వరుణుని

ప్రధానాస్త్రం— పాశము. ఇతని కుమారుడైన పుష్కరుడు సదా ఇతని దక్షిణ భాగంలో సావధానుడై ఉంటాడు.

ప్రాచీనకాలం నుండీ అనావృష్టి సమయాలలో వరుణోపాసన కొనసాగుతూ వచ్చింది. జలస్వామి అయిన ఈతడు జలాలలోనే నివసిస్తూంటాడు. ఇతనికి సంబంధించిన శ్రుతులు అనేకంగా ఉన్నాయి. ఇంద్ర పదవి మాత్రం కర్మల ద్వారా లభిస్తుంది. కానీ వరుణ, కుబేర, యమాది లోక పాలకులు కారకకోటికి చెందినవారు. వారు భగవత్స్వరూపులే.

## ధనాధీశుడు - కుబేరుడు

పులస్త్య మహర్షి కుమారుడైన విశ్రవుడు భరద్వాజ పుత్రి అయిన ఇలవిళను వివాహం చేసుకొన్నాడు. ఆ దంపతుల శృంగార ఫలంగా ప్రభవించిన వాడే కుబేరుడు. బ్రహ్మదేవుడు కుబేరుణ్ణి సమస్త సంపదలకూ అధిపతిగా చేసాడు. తపస్సు చేసి కుబేరుడు ఉత్తర దిక్పాలకుడు కాగలిగాడు. కైలాస సమీపంలో ఇతని నగరమైన అలకాపురి ఉంది.

శ్వేతవర్ణుడు, తుందిల శరీరుడు, అష్టదంతుడు, త్రివరణుడు, గదాధారీ అయిన కుబేరుడు 70 యోజనాలు వైశాల్యం గల తన వైశ్రవణీ సభలో విరాజిల్లుతూంటాడు. ఇతని పుత్రులయిన నలకూబర, మణిగ్రీవులిద్దరూ నారద మహర్షిచే శపించబడి శ్రీకృష్ణ భగవానుని ద్వారా శాప విముక్తుని పొంది యితని సమీపంలోనే ఉంటారు. ఇతని అనుచరులయిన యక్షులు నిరంతరం యితణ్ణి సేవిస్తుంటారు.

ప్రాచీన గ్రీకులు కూడ 'ప్లూటో' నామంతో ధనాధీశుణ్ణి అంగీకరిస్తూన్నారు. పృథ్విలో వున్న కోశాగార మంతా కుబేరాధీనమై ఉంటుంది. ఇతని కృప వల్లనే మానవ మాత్రులకు భూగర్భస్థిత నిధులు లభిస్తాయి. నిధి విద్యలో నిధి సజీవమైనదిగా అంగీకరింప బడింది. అది స్వతః స్థానాం

తరిత మవుతూంటుంది. పుణ్యాత్ము లయిన యోగ శాసకుల సమయంలో మణి రత్నాదులు స్వతః ప్రకటింపబడు తూంటాయి. ప్రస్తుత కాలంలో అధికాంశ భాగం మణి రత్నాదులు లుప్తమై పోయాయి. స్వతః ప్రకాశ రత్నాలు విశ్వంలో లేవు. యజ్ఞ దానాదులు చేయగా మిగిలిన దానిని అనుభవించే సంప్రదాయం లోపించింది. మానవుల అధికారాన్ని అనుసరించి కుబేరుడు ప్రాదుర్భవించడం, అదృశ్యమై పోవడం చేస్తుంటాడు. శంకర భగవాను డితన్ని తన నిత్య సఖునిగా స్వీకరించాడు. ప్రతీ యజ్ఞాంతంలోను ఈ రాజాధిరాజు అయిన కుబేరునకు పుష్పాంజలి ఈయబడుతుంది.

## పరమ భాగవతుడు - యమరాజు

విశ్వకర్మ పుత్రి అయిన సంజ్ఞ వల్ల సూర్య భగవానుని ద్వారా యమరాజు, శ్రాద్ధదేవుడైన మనువు, యమునాదేవి ఆవిర్భవించారు. ద్వాదశ భాగవతా చార్యులలో యమరాజు పరమ భాగవతుడుగా ఖ్యాతి గాంచాడు. జీవుల శుభా శుభకర్మలను నిర్ణయించు వాడితడే. దక్షిణ దిక్పాలకుడైన యితని నగరం సంయమనీ పురం ఉంది. ఇది అశుభ కర్ములకు భయప్రదమై ఉంటుంది. యమ, ధర్మరాజ, మృత్యు, అంతక, వైవశ్వతకాల, సర్వభూతక్షయ, ఔదుంబుర, దధ్న, నీల, పరమేష్ఠి, వృకోదరచిత్ర, చిత్రగుప్త — ఈ పదునాలుగు నామాలతో మహిష వాహనుడు, దండధారి అయిన యితని ఆరాధన జరుగుతూంటుంది. ఈ నామాలతోనే ఇతనికి తర్పణ కూడ జరుగుతుంటుంది.

నాలుగు ద్వారాలతో, ఏడు తోరణాలతో, పుష్పోదక, వైవస్వత ఆదిగా గల సురమ్య నదులతో నిండిన తన నగరంలో తూర్పు, పశ్చిమ, ఉత్తర ద్వారాలగుండా ప్రవేశించునట్టి పుణ్యాత్ములకు యమరాజు— శంఖ, చక్ర గదా పద్మధారిగా, చతుర్భుజ, నీల ప్రకాశం కల విష్ణు రూపంలో తన మహా ప్రాసాదంలో రత్నాసనంపై దర్శనమిస్తూంటాడు. దక్షిణద్వారం

గుండా ప్రవేశించే పాపులకు మాత్రం తప్తలోహద్వార. పూయ శోణిత. క్షార పశుపూర్ణమైన వైతరణీనదిని దాటగా కనిపిస్తాడు. ద్వారం దాటి లోపల ప్రవేశించగా అత్యంత విస్తీర్ణ సరోవర సమనేత్రాలతో, ధూమ్ర వర్ణంతో, ప్రళయ మేఘ సమంగా గర్జిస్తూ, జ్వాలామయ రోమధారియై మహా తీక్షణ ప్రజల్విత దంతయుక్తుడై, దీర్ఘనఖాలతో, చర్మ వస్త్రధారియై కుటిల భృకుటీతో, భయంకరతమ వేషంలో దర్శన మిస్తాడు. అక్కడ మూర్తివంతమైన వ్యాధులూ, ఘోర తర పశువులు, యమదూతలూ ఉంటారు.

దీపావళి ముందు రోజు యమ దీపాన్ని యిచ్చియు, యితరేతర పర్వదినాలలో యమరాజును ఆరాధించియు, మానవులు అతని కృపకు పాత్రులవుతూంటారు. ఈ నిర్ణేత మనల నుండి సదా శుభ కర్మలను ఆశి స్తూంటాడు. దండం ద్వారా జీవులను శుద్ధులను చేయడమే ఈతని లోకం లోని ముఖ్య కార్యక్రమము.

## చిత్రగుప్తుడు

"తండ్రీ! నా పేరేమిటి? నా కార్యమేమిటి? నా స్థానాన్ని నిర్దేశించండి. పితామహ బ్రహ్మ సృష్టి కార్యాన్ని పూర్తి చేసి పరమ తత్త్వ ధ్యానంలో లీనుడైన తరువాత కొంత కాలానికి ధ్యానం భంగం కాగా కనులు తెరచి చూసే సరికి అతని శరీరం నుండి ఆవిర్భవించిన మసి పాత్రనూ, లేఖినినీ గైకొని తనకు ప్రణామం చేస్తున్న విచిత్ర వర్ణంకల పురుషుడు వినయంగా నిలబడి ఉన్నాడు.

"నా కాయం నుండి ఉత్పన్నుడవయ్యావు, కనుక నువ్వు కాయస్థుడవయ్యావు. నీ వర్ణం ద్వారా నీకు చిత్రగుప్త నామం సార్థకంగా ఉంటుంది. జీవుల శుభా శుభ కర్మలను వ్రాస్తూ నువ్వు యమపురిలో నివసించు", బ్రహ్మ దేవుడు ఆదేశించాడు.

భట్ట, నాగర, పేనక, గౌడ, శ్రీవా స్తవ్య, మాధుర, అహిష్టాణ, శకసేన, అంబష్ట — వీరు తొమ్మండుగురూ చిత్రగుప్తుని కుమారులు. కార్తీక శుక్ల విదియనాడు చిత్రగుప్తుని పూజ జరుగుతుంది. కాయస్థ జాతీయులు యితణ్ణి మూల పురుషునిగా అంగీకరిస్తూంటారు.

## అగ్ని దేవుడు

దక్షిణ, తూర్పు దిక్కులకు గల మధ్య కోణాన్ని ఆగ్నేయ కోణమంటారు. దానికి అగ్ని దేవుడు దిక్పాలకుడు. విరాట్పురుషుని ముఖం నుండి ప్రభవించిన ఈతడు దేవ జగత్తులో ధర్ముని భార్య అయిన వసు భార్య నుండి అవతరించాడు. ఇతని పత్ని పేరు 'స్వాహాదేవి' — మేషం — ఇతని వాహనము. అక్ష సూత్ర శక్తులు యితని ఆయుధాలు. అంగార వర్ణ, పీతలోచనుడు ద్విముఖుడు అయిన అగ్నిదేవుడు యాగాలలో దేవతల ఆహూతులను వహిస్తూంటాడు.

అగ్నికి అనేక రూపాలున్నాయి. ప్రాణుల లోపల జఠరాగ్ని రూపుడై యితడు పచన కార్యాన్ని కొనసాగిస్తూంటాడు. సాగరంలో బడబాగ్ని రూపంలో నిరంతరం యితడు జ్వలిస్తూంటాడు. వనంలో దావాగ్ని రూపంలోను, సూర్య మండలంలో దావాగ్నిరూపంలోను యితడు విరాజిల్లుతూంటాడు. లోకంలో యితడే వ్యక్తావ్యక్త రూపంలో సామాన్యాగ్నిగా ఉంటాడు. మేఘాలలో యితని శక్తియే విద్యుద్రూపంలో భాసిల్లుతూంటుంది.

వ్యవహారంలో వినియోగించే అగ్నికి కూడ బ్రాహ్మ, ప్రజా పత్య గార్హస్థ్య, దక్షిణాగ్ని, క్రవ్యాదాగ్ని — ఈ పంచ రూపాలుంటాయి. బ్రహ్మాగ్ని యాగాలలో అరణిమంథన ద్వారా మంత్రం వల్ల పుడుతుంది. ఇది ఆహవనీయాగ్ని. ప్రజా పత్యాగ్ని బ్రహ్మచారికి అగ్నిహోత్రార్థం

ఉపనయన సమయంలో లభిస్తుంది. వానప్రస్థాశ్రమం వరకూ దీనిని రక్షించు కుంటూ, ఆరాదించుకుంటూ ఇందులో నిత్యం హవనం చెయ్యడం అతనికి కర్తవ్యమై ఉంది. గార్హస్థ్యాగ్ని వివాహానంతరం ప్రతిష్ఠితమవుతుంది. దీని ద్వారానే గృహస్థు యొక్క సమస్త శుభ హవనాదులు కొనసాగుతూం టాయి. చితాగ్నియే దక్షిణాగ్ని. ఇందులో శరీరం యొక్క అంతిమాహు తులు ఈయబడతాయి. అభిచార యజ్ఞాలు కూడ ఇందులోనే కొనసాగు తూంటాయి. యజ్ఞ మండపానికి బాహ్యంలో దక్షిణ భాగంలో ఈ అగ్ని ప్రతిష్ఠితమై ఉంటుంది. క్రవ్యాదాగ్ని పరిత్యాజ్యమైనది.

గతి, తేజ, ప్రకాశ, ఉష్ణత్వ, పచనాదులన్నీ ఏకైక శక్తియొక్క వివిధ కార్యాలై ఉన్నాయి. ఈ విషయాన్ని వర్తమాన విజ్ఞానం వ్యక్తం చేసింది కూడ. ఈ శక్తికి అధిదేవత అగ్నిదేవుడే. ఈతని ఆరాధనవల్ల శక్తి, తేజస్సు, ఆరోగ్యము — కాంతీ లభిస్తాయి. అగ్నిదేవుడు జ్ఞాన స్వరూపుడు. ఈతడు ఉపదేశించిన అగ్ని పురాణం విశ్వ విద్యాకోశ మన బడుతూన్నది. అగ్నిదేవుడు అనేక భారతీయ జాతుల వారికి కుల పురుషుడు.

## నైర్రృత, నిర్రృతులు

నైరృత్యకోణంలో దిక్పాలుడు నిర్రృతుడు. దిక్స్వామిని నిర్రృతి— వీరిరువురి వర్ణన పురాణాలలో వస్తుంది. నిర్రృతిలో కలిలో పుణ్యా పుణ్య శీలురైన ద్వివధ ప్రకార ప్రాణులూ నివసిస్తూంటారు. రాక్షస యోనిలో జన్మించి కూడ హింసాదులు ఆచరించకుండ ఉంటునట్టి వారు, మ్లేచ్ఛ, చండాలాదులై కూడ హింస, దొంగతనం, జూదం, పరపీడనాదుల నుండి దూరంగా ఉండునట్టివాలూ, ఈ లోకంలో పుణ్యాత్ములను భవింపదగునట్టి భోగాలను పొందుతారు.

దిక్పతి అయిన నిర్రృతి పూర్వజన్మలో వింధ్యాచలంలో శబరాధిపతి అయిన పింగాక్షుడు. అతడు యాత్రీకులకు సదా సౌకర్యాలను కలగజేస్తూ క్రూర మృగాల నుండి, దుర్మార్గులైన బందిపోటుల నుండి వారిని సంరక్షిస్తూ ఉండేవారు. ఒకసారి అతడు ఒంటరిగా అరణ్యంలో సంచరిస్తూన్నాడు. యాత్రికుల దళం అతని పేరుపెట్టి 'రక్షించు – రక్షించు' అంటున్నారు. అక్కడకు వచ్చి చూసేసరికి పింగాక్షుని పినతండ్రి బందిపోట్లతో కలిసి యాత్రీకులను బాధించి వారి ద్రవ్యాన్ని అపహరిస్తున్నాడు. పింగాక్షుడు బందిపోట్లను వారించాడు. ఫలితంగా జరిగిన భయంకర యుద్ధంలో అతడు మరణించాడు. పరులకోసం ప్రాణాలు అర్పించిన అతడు లోకపాలుడయ్యాడు.

అమృతమథన వేళలో సాగరం నుండి పాపాధిదేవత నిర్రృతి ప్రాదుర్భవించింది. మహాలక్ష్మికి ముందుగా పుట్టడంవల్ల ఆమె జ్యేష్ఠా అయింది. ఆమె ప్రార్థనానుసారం శ్రీ మహావిష్ణువు ఆమెను అశ్వత్థ వృక్షాన్ని నివాసంగా చేశాడు. మహాలక్ష్మి శనివారం నాడు అక్కడకు తన అక్కగారిని చూడడానికి విజయం చేస్తూంటుంది.

## మరుత్తులు

దైత్యమాత అయిన దితి అత్యంత దుఃఖంగా ఉంది. ఆమె కుమారులైన హిరణ్యాక్ష, హిరణ్యకశిపుల నిద్దరినీ విష్ణుభగవానుడు సంహరించాడు. దితికి మహేంద్రునిపై మహాక్రోధం ఉంది. ఇంద్రుని కోసమే ఆమె పుత్రులు అంతం చెయ్యబడ్డారు. అత్యంత సంయమ ప్రేమ, దక్షతలతో ఆమె భర్త అయిన కశ్యపమహర్షిని ప్రసన్నుణ్ణి చేసుకుంది. భర్త సంతుష్టుడయితే భార్యకు లభించని దేముంటుంది? సంతుష్టుడైన భర్తను తిలకించి దితి - ఇంద్రుణ్ణి అంతం చేయగల శక్తి శంపన్నుడైన కుమారుడు కావా

లని అర్థించింది. తన కుమారుని వధను మహర్షి ఎలా స్వీకరిస్తాడు? దితికి ఆయన పుంసవనవ్రతాన్ని చేయవలసిందిగా ఆదేశించాడు.

దితి మాత నన్ను అంతం చేసే సంకల్పంతో సంతాన ప్రాప్త్యర్థం సర్వాత్మను ఆరాధిస్తున్నదే "ఇంద్రుని విచారం పెరగ సాగింది! వ్రతదీక్షితురాలైన దితిని అతడు సేవించసాగాడు. ఏ మాత్రం పొరపాటు జరిగినా ఆమె సంకల్పాన్ని నాశనం చేసే అవకాశం లభిస్తుందని అతడు ఎదురు చూస్తున్నాడు. కానీ దితి వ్రతపాలన విషయంలో అత్యంత సావధానమై ఉంది. సంవత్సరం పూర్తి కావడానికి కొద్ది రోజులే మిగిలి ఉన్నాయి. ఓనాటి సంధ్యా సమయంలో శాంతమైన దితి నిద్రిస్తున్నది. ఈ పొరబాటును ఆసరాగా చేసుకుని మహేంద్రుడు దితి గర్భంలో ప్రవేశించి గర్భాన్ని వజ్రంతో 39 ముక్కలుగా ఖండించి వేసాడు. కానీ ఆ ముక్కలు మరణించ కాదు. వ్రతప్రభావం వల్ల అవన్నీ బాలక రూపాలను ధరించాయి. ఇంద్రుడు వారినందరినీ సోమ పానం చేసే దేవతలనుగా మార్చి వేసాడు.

వాయువుకు 49 రూపాలున్నాయి. వాటికి అంతమంది అధిదేవతలూ ఉన్నారు. ఒకానొక కల్పంలో వీరు రుద్ర - పృశ్ని నందనులు. వీరి ఉప బేధాలన్నీ కలిపితే 180 రూపాలవుతాయి. శరీరారోగ్యానికీ జీవితంలో సిద్ధికీ సంసారంలో ఉచిత వ్యవస్థను ఏర్పర్చడానికీ వీరి ఆరాధన జరుగుతూంటుంది.

## పితృరాజు - అర్యముడు

అర్యముడు పితరులకు అధిపతి, ఇతడు నిత్య పితరుడు, ఇతనితుష్టి ద్వారానే శ్రాద్ధ కార్యంలో పితృదేవతలు తృప్తులవుతారు. శ్రాద్ధంలో, యజ్ఞాలలో మిత్ర వరుణలతో స్వాహాస్వధల ద్వారా ఈయబడే హవ్య, కవ్యాలను రెండింటినీ స్వీకరిస్తూంటాడు. ఇతడు కశ్యప ప్రజా పతికి దేవ

మాత అయిన అదితివలన జన్మించాడు. దృశ్య జగత్తులో ఉత్తర. ఫల్గుణీ నక్షత్రం — ఇతని నివాసలోకమని శాస్త్రాలు చెబుతూన్నాయి.

అర్యముడు మైత్రికి అధిష్ఠానదేవత. మిత్రత్వ ప్రాప్తి మైత్రీ నిర్వహణ. ఆదిగా గల కార్యాలు ఇతని కరుణవల్ల నే కొనసాగుతూంటాయి. వంశ పరంపర రక్షణార్థం కూడ యితని ఆరాధనా విధానం ఉంది. పితృ కోటికి చెందిన ప్రేతో పద్రవ శాంత్యర్థం అర్యముని ఆరాధన విశేష సత్ఫలదాయకమని మనీషులంటున్నారు.

## పూషుడు

పశువులకు అధిష్ఠాత దండహస్తుడు, మేషారూఢుడు ఇంద్రజాల క్రియకు ముఖ్య దేవత అయిన పూషుడు ద్వాదశాదిత్యులలో ఒకడు, సూర్యమండల స్థితుడై నిశ్చిత కాలంలో ఇతడు జగత్ పరిదర్శనం చేస్తూ పశుసంపదను వృద్ధిచేస్తుంటాడు. దక్షుని యాగంలో వీరభద్రుడు ఇతని దంతాలు విరగ గొట్టాడు. కారణం? బ్రహ్మ సభలో యితడు దంతాలు బయట కనపడేలా నవ్వి శంకరభగవానుణ్ణి అవమానించాడు. ఇతనికి యాగాలలో పిష్టాన్నం ఈయబడుతుంది. భగుడు ఐశ్వర్యాధి ష్ఠాత, వీర భద్రుడు తణ్ణి నేత్రహీనుణ్ణి చేసాడు. మిత్రు (సూర్యుని) ని నేత్రాలతోనే యితడు చూస్తూంటాడు.

## అశ్వినీ కుమారులు

త్వష్టని పుత్రి సుఖ్యలేదా సంజ్ఞ వివస్వాన్ "సూర్య"నికి భార్య. సహించరాని భర్త తేజస్సుకు వ్యాకులయై ఆమె తన ఛాయను అతని దగ్గర విడనాడి అశ్వినీ (ఆడుగుఱ్ఱం) రూపాన్ని ధరించి తపస్యార్థం వెళ్ళి పోయింది. ఆమెను అన్వేషిస్తూ అశ్వరూపంలోనే సూర్యుడూ అక్కడకు

వచ్చాడు. తత్సమయంలోనే సంజ్ఞకు కవల పిల్లలు పుట్టారు. తల్లి అశ్వినీ రూపంలో ఉండగా పుట్టినవారు అశ్వినీ కుమారులని పిలువబడ్డారు. అందులో ఒకని పేరు నాసత్యుడు కాగా రెండవవాని పేరు దస్రుడు. ఆయుర్వేదంలో విశేష జ్ఞానం కల వీరు దేవ వైద్యులుగా ఖ్యాతి గాంచారు. ఆయుర్దాయ, ఆరోగ్యాలకు అశ్వినీ కుమారులు దేవతలయినారు. వీరి ద్వారా ఉపదిష్టమైన అశ్వినీకుమార సంహిత ఆయుర్వేద వాఙ్మయంలో ఉత్కృష్టమైనది.

అమృతమథన వేళలో క్షీరసాగరం నుండి చంద్రుడు అవతరించాడు. అందుకే జగజ్జనని అయిన లక్ష్మీదేవికి యితడు సహోదరుడైనాడు. అందులకే మనందరికీ అతడు 'చందమామ' అయినాడు. బ్రహ్మ మానస పుత్రుడయిన అత్రి మహర్షి తపస్సు వల్ల — ఊర్ధ్వగామి అయిన అతని రేతస్సు సోమరూపంలో పరిణితి చెందింది. బ్రహ్మదేవుడు తన అంశ భూతాధి దేవుడయిన చంద్రుణ్ణి అందులో స్థాపించాడు. కారణం? అత్రి మహర్షికి బ్రహ్మ విష్ణు మహేశ్వరులు ముగ్గురూ తమ తమ అంశలతో పుత్రుడు కలుగుతాడని వరమిచ్చారు. దిగంతోజ్జ్వల మగునట్టి ఆ గర్భాన్ని అత్రి పత్ని అయిన అనసూయాదేవి ఉంచుకోలేక పోయింది. పృధ్విపై పడిన సోముణ్ణి బ్రహ్మదేవుడు తన రథం మీద కూర్చోబెట్టుకున్నాడు. అక్కడ ఆ రథం మీద కూర్చుని చంద్రుడు 21 పర్యాయాలు భూ ప్రదక్షిణ చేశాడు. తత్సమయంలో ద్రవసోముని భాగాలు పడినచోట ఓషధులు ప్రభవించాయి. శంకర భగవానుని కృప వల్ల ఇతనికి చంద్రలోక(దృశ్య మండల) రాజ్యం లభించింది.

జ్యోతిశ్శాస్త్రం చంద్రమండలాన్నే వృష్టికి జలాధారంగా భావిస్తుంది సముద్రంలో కల్లోలం—తుఫానుకు చంద్రునితో సంబంధం వుంది. ఇతి ప్రత్యక్షమే కదా! స్వర్గాది లోకాల నుండి ప్రాణులు చంద్రమండలం నుండి

జలవృష్టి ద్వారానే వస్తాయి. అమృతపాన సమయంలో దేవ వేషాన్ని ధరించిన రాహువును భగవానునకు సంకేతం ద్వారా చంద్రుడే చూపించాడు. తత్సంకేతం ద్వారా రాహువు సంహరించ బడ్డాడు. కానీ శిరస్సు అమృత పానం చేసినది కావడం వలన మరణించ లేదు. అందుకే రాహువు పూర్ణిమ నాడు చంద్రుణ్ణి గ్రాసంగా చేసుకోవా లనుకుంటూ ఉంటాడు. ఎన్నడైనా ఆతని ప్రయత్నం సఫలమైతే గ్రహణం ఏర్పడుతుంది.

యూరోపియన్ విద్వాంసులు మానవజాతిని హేమేటిక్, సేమేటిక్- అని రెండు జాతులుగా విభజిస్తూంటారు. ఈ శబ్దాలు హిరణ్యగర్భ, సోముల అపభ్రంశలు. సూర్యవంశ, చంద్రవంశ నామాలతో భారతదేశంలో క్షత్రియ జాతులు రెండే ఉన్నాయి. సమస్త వనస్పతులకు చంద్రదేవుడు పోషకుడై అధిదేవత అయివున్నాడు. గ్రహాలలో ఇతడు సర్వుల కన్నా శీఘ్రగామి. ఇతని రథానికి మృగాలు జోడించబడి ఉంటాయి. అమృత రూపుడగు యితడు సుధాకరుడు. మనస్సునకు అధిష్ఠాన దేవత అయిన యితడు విరాట్పురుషునకు మనస్సు- అయి భాసిల్లుతూంటాడు, ఈతని ఉపాసన వల్ల కఫరోగాలు శాంతించి, వీర్య దోషాలు పోయి, మనస్సునకు ఏకాగ్రత లభిస్తుంది. శారీరిక కాంతి ప్రాప్త్యర్థం ఈతని పూజలు ఇప్పటికీ కొనసాగుతూన్నాయి.

చంద్ర బింబంలో మనస్సంయమనం చేయడం వలన భూ మండలం లోని విషయాలన్నీ తెలుస్తాయని యోగశాస్త్రం చెబుతూన్నది. అనేక పరివర్తిత రూపాలలో చంద్రోపాసన యహూదీయుల లోను, వారి మత పరంపరలోనూ కొనసాగుతూన్నది.

## దేవగురువు - బృహస్పతి.

అంగిరస మహర్షి భార్య కర్మదోషం వల్ల మృతవత్స అయింది. ప్రజాపతులకు స్వామి అయిన బ్రహ్మదేవుడు ఆమెను పుంస వన వ్రతం చేయుమని ఆదేశించాడు. సనత్కుమారుని వల్ల వ్రత విధిని గ్రహించి ఆమె వ్రతానుష్ఠానం ద్వారా భగవంతుణ్ణి ప్రసన్నుణ్ణి చేసుకుంది. విష్ణు భగవానుని కృప వలన ఆమెకు ప్రతిభాధిష్ఠాత అయిన బృహస్పతి కుమారుడుగా అవతరించాడు.

పీతవర్ణుడు, తేజోమయుడు, జ్యోతిర్విజ్ఞాన ధారు అయిన బృహస్పతిని ఆహ్వానించకుండ యాగాలు పూర్ణం కావు. సూర్య చంద్రులకు యితడే నియంత అని శృతులు పలుకుతూన్నాయి. సమస్త గ్రహాలలోను యితడు సురశ్రేష్ఠ శుభప్రదుడుగా అంగీకరించ బడ్డాడు. అష్టాశ్వయుతమైన తన 'నీతి ఘోష' నామక రథం మీద ఆశీనుడై యితడు గ్రహ గతులను శాసిస్తూంటాడు. భరద్వాజ మహర్షి బృహస్పతికి ఔరస పుత్రుడే.

దేవ గురువు ఇంద్రునకు దాన ధర్మాలపై విశేషంగా ఉపదేశించిన సంగ్రహానికే 'బృహస్పతి-సంహిత' అని పేరు. ఆ గ్రంథ రత్నంలోని సూక్ష్మాంశం మాత్రమే యిప్పు మనకు లభ్యమవుతూన్నది. అసురులను యజ్ఞ యాగ దాన తపాదుల నుండి చ్యుతులను చేసి శక్తి హీనులను చేయుటకే చార్వాక మతాన్ని బృహస్పతియే ఉపదేశించాడని కొంద రాచార్యులు అంటున్నారు.

## కార్తికేయస్వామి

షణ్ముఖుడు, ద్విభుజుడు, శక్తిధారుడు, మయూర వాహనుడు, దేవసేనాపతి కుమారుడు అయిన కార్తికేయస్వామి ఆరాధన దక్షిణ భారత

దేశంలో విశేష ప్రచారంలో వుంది. దేవసేనాపతి కావడం వల్ల సంతాన ప్రాప్త్యర్థం నైష్ఠికరూపేణా ఈ స్వామిని ఆరాధించే విధాన, సంప్రదాయా లున్నాయి.

తారకాసురుని అత్యాచారాల వల్ల పీడితులైన దేవతలపై ప్రసన్నుడై— శంకర భగవానుడు పార్వతీ పాణిగ్రహణం చేసాడు. శంకర భగవానుడు భోలా బాబాయే కదా! ఉమాదేవి ప్రేమలో అతడు ఏకాంత నిష్ఠుడై పోయాడు. అగ్ని దేవుడు దేవ కార్యాన్ని స్మరింపజేసే లక్ష్యంతో అక్కడకు పరమోజ్జ్వల కపోత వేషంలో వచ్చాడు. అయ్యమోఘ వీర్యాన్ని ఎవరు ధరించగలరు? భూమి, అగ్ని, గంగాదేవి, వీరు క్రమంగా దానిని ధరించడంలో అసమర్థులై పోయారు. చిట్ట చివరకు శరవణంలో ఆ వీర్యం నిక్షిప్తం చేయ బడడంతో దాని నుండి తేజోమయమైన బాలకుడు అవతరించాడు. కృత్తికలు అతణ్ణి తమ పుత్రుణ్ణిగా చేసుకోవాలను కున్నారు. బాలకుడు షణ్ముఖాలు ధరించి షట్కృత్తికల స్తన్యపానం చేశాడు. అందు వల్లనే షణ్ముఖుడు కార్తికేయు డయ్యాడు. దేవతలు అతనికి సైన్యాధిపత్యం ఇచ్చారు. తారకాసురుడు షణ్ముఖుని చేతిలో అంతమయ్యాడు. స్కంద పురాణముల ఉపదేశికుడు కార్తికేయుడే. భారతీయ మాహాత్మ్య తీర్థ సర్వస్వ వర్ణన వస్తుంది. పురాణాలలో యిది అన్నింటి కంటె పెద్దది.

కార్తికేయస్వామి సైన్యాధిపతి కావడం వల్ల సైన్య శక్తి ప్రతిష్ఠ, విజయ వ్యవస్థ, అనుశాసనాదులు యితని కృప వల్లనే సంపన్న మవుతాయి. ఈ శక్తికి అతడే అధిదేవత. ధనుర్వేదం మీద—యీతని సంహిత ఉన్నట్లు పేరు ఉంది. కానీ ఆ గ్రంథం లభించడం లేదు.

## కామదేవుడు.

సాక్షాత్తూ విష్ణు భగవానుడు వైకుంఠంలో లక్ష్మీదేవి ద్వారా కామదేవ రూపంలో ఆరాధింపబడుతూంటాడు. ఇందీవర శ్యాముడు, చతుర్భు

జుడు, శంఖ చక్ర, పద్మ, ధనుర్బాణ ధారియై ఈతడు భాసిల్లుతూంటాడు. సృష్టిలో ధర్ముని భార్య అయిన శ్రద్ధ ద్వారా యితడు ప్రాదుర్భవించెడు. దైవ జగత్తులో యితడు బ్రహ్మ సంకల్పం నుండి మానస పుత్రుడుగా అవతరించినట్లు అంగీకరిస్తున్నారు. మానసిక క్షేత్రంలో కాముడు సంకల్ప మాత్రం చేతనే వ్యక్తమవుతాడు. కాముని సోదరుడు—క్రోధుడు. పితృ సంకల్ప కార్యంలో కాముడు అసఫలుడయితే క్రోధుడు సంసిద్ధుడ వుతాడు.

కామదేవుడు యోగులకు అరాధ్యుడు. తుష్టుడైతే యితడు మనస్సును నిష్కామం చేస్తాడు. కవులు, భావుకులు, కళాకారులు, విషయ వాసనా పరాయణులూ, సౌందర్య ప్రాప్త్యర్థం యితణ్ణి ఆరాధిస్తూంటారు. నీల కమల, మల్లిక, చూత, చంపక, శిరీష కుసుమాలే యితని పంచ బాణాలు. పుష్ప ధన్వి, పంచబాణుడు అయిన సౌందర్య, సౌకుమార్య, సమ్మోహనా లకు అధిష్టాత బ్రహ్మదేవుని కూడ—యితడు ఉత్పన్న మవుతూనే క్షుబ్ధుని చేసి వేసాడు. శుక రథంపై మీన చిహ్నం కల అరుణ ధ్వజంతో యితడు విహరిస్తూంటాడు.

శంకర భగవానుడు సమాధి గమ్యుడై ఉన్నాడు. దేవతలు తారకా సుర పీడితులై ఉన్నారు. తారకమారకుడు శంకర వీర్యోద్భవుడే. దేవతలు కాముని పంపారు. ఆదిలో మదనుడు పురారి మనస్సును కలచివేయడంలో సఫలుడయ్యాడు. కాని మరుక్షణంలోనే ప్రళయంకరుని తృతీయ నేత్ర జ్వాల అతణ్ణి భస్మం చేసివేసింది. మన్మథపత్ని అయిన రతీ విలాపం కారణంగా ఆశుతోషుడు ప్రసన్నుడై - 'శరీర రహితంగానే యిత డికనుండి సర్వులనూ ప్రభావితం చేస్తాడు'—అన్నాడు. కామదేవుడు అనంగుడయ్యాడు. ద్వాపరయుగంలో శ్రీ కృష్ణభగవానుని సదనంలో రుక్మిణీ నందనుడుగా ప్రద్యుమ్న నామంతో యితడు ప్రభవించాడు. ప్రద్యుమ్న భగవానుడు

చతుర్వ్యూహ రూపంలో ఇతడు ఒకడై మనస్సుకు అధిష్ఠాతయై భాసిల్లు తూంటాడు.

## దక్ష ప్రజాపతి.

బ్రహ్మదేవుని దక్షిణాంగుష్ఠం నుండి దక్ష ప్రజాపతి ప్రాదుర్భ వించాడు. కల్పాంతరంలో అతడే ప్రచేతసుని కుమారుడయ్యాడు. బ్రహ్మ దేవుని ఆదేశానుసారం ప్రజా సృష్టిలో అతడు సంలగ్నుడయ్యాడు, అతడు ప్రజాపతి అయిన వీరణుని కన్య అయిన అసిక్నిని భార్యగా స్వీకరించాడు, సర్వప్రథమంగా యితడు దశసహస్ర సంఖ్యలో హర్యశ్వనామక పుత్రులను ప్రభవింప జేసాడు. వీరందరి కందరూ సమాన స్వభావం కలవారే. తండ్రి ఆ జ్ఞానుసారం వీరందరూ సృష్టినిమిత్తం తపస్సంలగ్నులయ్యారు. కానీ నారద దేవర్షి ఉపదేశానుసారం వారు విరక్తులై పోయారు. రెండవసారి ఓ వేయి మందిని శబలాశ్వనామక పుత్రులను ప్రభవింప జేసాడు. వారుకూడ దేవర్షి ఉపదేశానుసారం యతులై పోయారు. దక్షునికి క్రోధం కలిగి నారదుణ్ణి శపిస్తూ నువ్వు రెండు ఘడియల కాలం కంటె అధిక కాలం ఎక్కడా స్థిరంగా ఉండ కుందువుగాక!"— అన్నాడు.

రచన నుండి బ్రహ్మదేవుడు ప్రజాపతిని శాంతింప జేశాడు. మానసిక సృష్టి రచన నుండి అతడు విరమించుకున్నాడు అతడు భార్య నుండి 53 కన్యలను ప్రభవింప జేసాడు. ఇందులో 10 మంది ధర్మునకు, 13 గురిని కశ్యప మహర్షికీ 27 గురిని చంద్రునకూ, ఒకామెను పితరులకు, ఒకామెను అగ్నికీ, ఒకామెను శంకరునకు యిచ్చి వివాహం చేసాడు. కశ్యప మహర్షి వివాహమాడిన 13 గురు కన్యల నుండియే జగత్తులోని ప్రాణులన్నీ ప్రభ వించాయి. వారు లోకమాతలుగా ఖ్యాతి చెందారు.

శంకర భగవానునితో వివాదం ఏర్పరచుకొని దక్షుడు అతనికి యాగ భాగాన్నీయ లేదు. తండ్రి యజ్ఞంలో రుద్రునికి భాగం లేకపోవడం చూసి సతి యోగాగ్నితో శరీరాన్ని త్యజించింది. పత్ని దేహ త్యాగం చేసినదన్న వార్త విని శంకరుడు కుపితుడై వీరభద్రుణ్ణి పంపాడు. వీరభద్రుడు దక్షుని మస్తకాన్ని దక్షిణాగ్నిలో హవనం చేశాడు. దేవతల ప్రార్థనకు సంతుష్టుడై శంకరుడు సద్యోజాతప్రాణి శిరస్సుతో దక్షునకు ప్రాణదానం చేశాడు. తత్సమయంలో మేష మస్తకం మాత్రం లభించింది. నాటి నుండీ దక్ష ప్రజాపతి అజముఖుడయ్యాడు,

దక్షత—నిపుణత్వాధీశ్వరుడైన అతనికి బ్రహ్మదేవుడు ప్రజాపతులలో శ్రేష్ఠ పదవిని ప్రసాదించాడు. దేవతలు కూడ అతన్ని గౌరవిస్తారు. అతని ప్రసన్నత వ్యక్తిలో దక్షతను విస్తరింప జేస్తుంది.

## శుక్రాచార్యుడు

భృగునందనుడైన శుక్రాచార్యుడు బృహస్పతితో విరోధం వల్ల దైత్యాచార్యత్వాన్ని స్వీకరించాడు. బృహస్పతి నందనుడైన కచుడు యితని నుండియే సంజీవనీ విద్యను గ్రహించాడు. బలి యాగశాలలో వామన భగవానుడు భూదానాన్ని స్వీకరిస్తూండగా శుక్రుడు ఆటంకాన్ని కలిగించాడు. దానానికి ఆటంకం కలుగజేయడమనే అపరాధం కారణంగా భగవానుడు యితని ఓ నేత్రాన్ని జ్యోతి హీనం చేసాడు, నాటి నుండి యితనికి "ఏకాక్షి" నామం ఏర్పడింది.

శుక్రాచార్యుడు వీర్యాధిష్ఠాత, దృశ్య జగత్తులో అతని లోకం శుక్ర తారకు భూ. జీవనాలపై ప్రభావం ఉంటుందని జ్యోతి శ్శాస్త్రంలో వర్ణిప బడి ఉంది.

శుక్రాచార్యుడు నీతిశాస్త్ర ప్రవర్తకుడు. ఇతని "శుక్రనీతి" నేటికి కూడ లోకంలో మహత్వ పూర్ణంగా అంగీకరింప బడుతూన్నది. ఇతని కుమారులైన చండామార్కులు హిరణ్యకశిపుని దగ్గర నీతి శాస్త్రాధ్యాపకులుగా ఉండేవారు.

## విశ్వకర్మ

ప్రభావసుడనే వసువుయొక్క పత్ని మహాసతి అయిన యోగసిద్ధ— ఈ దేవశిల్పిజనని. దేవతల సమస్త విమానాదులు శస్త్రాస్త్రాలూ యితని ద్వారానే నిర్మించబడ్డాయి. లంకలోని స్వర్ణపురి, ద్వారకాధామము, జగన్నాధ భగవానుని శ్రీ విగ్రహము - యితని ద్వారానే నిర్మించ బడ్డాయి. ఇతనికి "త్వష్ట" అని మరో పేరున్నది. సూర్య పత్ని అయిన సంజ్ఞా దేవి యితని పుత్రియే. సర్వమేధం ద్వారా యితడు జగత్తును సృజించి ఆత్మ బలిదానం ద్వారా నిర్మాణ కార్యాన్ని పూర్తి చేసాడు.

శిల్పాలన్నిటికీ యితడు అధిదేవత, శ్రీరామచంద్ర భగవానుని సేతు నిర్మాణంలో సహకరించిన వానరేశుడైన నలుడు యితని అంశ నుండియే అవతరించినవాడు. హిందూ శిల్పులు తమతమ కర్మాభివృద్ధికై భాద్రపద సంక్రాంతినాడు ఇతణ్ణి ఆరాధిస్తారు. ఆ రోజున ఏ శిల్పాన్నీ తయారు చెయ్యరు. బెంగాల్ దేశంలో ఈతని పూజ విశేషంగా జరుగుతుంది.

## మయదానవుడు

పరమశైవుడూ, పరమధార్మికుడూ, దానవ విశ్వకర్మ అయిన మయుడు శంకర భగవత్కృపవల్ల సుతలంలో నిర్ద్వంద్వంగా నివసిస్తూంటాడు. ఇతడు దైత్యకులశిల్పి. ఇతనికళ విశ్వకర్మకంటె ఏవిధంగానూ

తక్కువైనదికాదు. ఇతని నిర్మాణాలు అనేక పర్యాయాలు విశ్వకర్మనూ దేవతలనూ కూడ పరాజితం చేసాయి.

మయుని అద్భుత నిర్మాణం త్రిపురాలు. స్వర్ణ, రజత, లోహ నిర్మితమైన యీ మూడు పురాలూ అత్యంత విశాలమైనవై స్వేచ్ఛగా ఆకాశ, భూ జలాలలో సంచరించ గలవు. ఈ నగరాలను యితడు తన పుత్రులకు యిచ్చాడు. వేయి సంవత్సరాలకు ఒక్కసారి మాత్రం ఈ నగరాలు కలుసుకుంటాయి. అవి కలుసుకున్న అర్ధ క్షణంలోనే వాటిని నాశనం చెయ్యాలి. ఈ నగరాలలోని స్వర్ణ నగరంలో ఓ అమృత కూపం ఉంది. శంకర భగవానుడు త్రిపురాలనూ భస్మం చేసాడు, కానీ మయుణ్ణి మాత్రం సంరక్షించాడు.

మయ దానవ పుత్రి అయిన మండోదరి రావణపత్ని అయింది. మయ నందను లయిన మాయావి, దుందుభి అనే వార లిద్దరూ త్రేతా యుగంలో వానరేశ్వరుడైన వాలి చేతులలో హతమై పోయారు. ఓ కుమారుడు వ్యోమాసురుడు ద్వాపర యుగంలో శ్రీ కృష్ణ భగవానుని చేతిలో ముక్తు డయ్యాడు.

కృష్ణార్జును లిద్దరూ రథారూఢులై ఖాండవ వనాన్ని అగ్నికి అర్పించారు. తత్సమయంలో మయుడు అయ్యరణ్యంలోనే తపస్సు చేస్తున్నాడు. అర్జునుని బాణ వర్ష ప్రభావం వల్ల ఓ జల బిందువు కూడా వనంలో పడ లేదు. పారిపోవాలని ప్రయత్నించే ప్రతి ప్రాణీ అంతం చేయబడుతూన్నది. మయాసురుడు శ్రీ కృష్ణదేవుణ్ణి శరణు వేడాడు. అతనికి రక్షణ లభించింది. ప్రత్యుపకారంగా మయుడు ధర్మరాజుకు దివ్య సభా భవనాన్ని నిర్మించి యిచ్చాడు.

మాయావులకు మయుడు పరమాచార్యుడు. ఇంద్రజాలాది అనేక ఆసురీ సిద్ధులను యితడే ప్రచారం చేసాడు. ఇప్పటికీ మయారాధన తామస, రాజస, సిద్ధులను ప్రసాదిస్తుంది.

# దేవ జాతులు

దేవతలు, గంధర్వులు, అప్సరసలు— ఈ మూడూ సాత్విక దివ్య జాతులుగా పరిగణించ బడ్డాయి. యక్ష, కిన్నర, దైత్యులు. వీరు రాజస దివ్య జాతులు. రాక్షస, నాగ, ప్రేత గణాలు-ఇవి తామస దేవజాతి ప్రాణులు.

దేవ జాతులలో పదార్థముల అధిష్టాత లయిన నిత్య దేవతలు వారి శక్తులు, వీరిలో లోకపాలురు. గ్రామ దేవతాదులు శక్తులలో మహా విద్య. యోగిని. ఉపనాయిక గ్రామకాళీ పర్యంతం వస్తారు. యాగ రక్షకులైన ఋషిగణం కూడ దేవతలలోనే ఉన్నారు. పుణ్య ఫలంతో స్వర్గంలో కేవలం సుఖోప భోగార్థం వచ్చిన దేవత లుంటారు.

గంధర్వులు గాన విద్యాచార్యులు. చిత్రరథుడు వీరికి అధిపతి. వీరందరూ దేవతలతో సమంగా సుఖోప భోగాలను అనుభవిస్తారు. అప్సరసలు స్వర్గంలో నృత్యం చేసే నిత్య కన్యలు. దేవాంగనలు, గంధర్వ కన్యలు— వీరికి భిన్నంగా ఉంటారు. ఊర్వశి, రంభ, తిలోత్తమాదులు— వీరిలో ప్రధానులు యక్షులు, కుబేరానుచరులు. వీరో తరగతికి చెందిన అసురులే. కిన్నరులు దేవతల స్తుతులను గానం చేస్తూంటారు.

దైత్య, దానవులు— అధోలోకాలలో స్వర్గాదిక సుఖ భోగాలను అనుభవించునట్టి దివ్య జాతులు. వీరు కూడ కశ్యప నందనులే. దేవతలకు పూర్వజులు. అహంకారం, క్రూరత్వం, విషయోప భోగ ప్రధానులు కావడం వల్ల వీరు నికృష్టులుగా పరిగణింప బడ్డారు. రాక్షసులు మహా క్రూరులై దైత్య సేవకులై ఉంటారు. నాగులు దివ్యజాతికి చెందినవారే. శేష, వాసుకి, కర్కోటకాది దివ్య నాగులు అధోలోకంలో ఉంటాయి. గ్రామదేవత, గ్రామ కాళుల వలెనే గ్రామాధి దేవ నాగులు కూడ ఉంటాయి.

ప్రేత, పిశాచ, శాకినీ, డాకినీ, భేతాళ, భూత, భైరవ, వినాయక, కూష్మాండాదులు రుద్ర భగవానుని గణాలుగా పరిగణింపబడ్డాయి. క్రూరమై, ఉత్పీడకమైన అపవిత్ర స్థానాలయందు, వ్యక్తులయందు యివి రుచికలిగి ఉంటాయి. భయభీతులపై వీటి ప్రభావం అధికంగా ఉంటుంది. ప్రేతాదులు యాతనా యోనికి సంబంధించిన ప్రాణులు స్వయంగా ఘోర కష్టాలలో ఉంటాయి.

మంగళం మహత్

—0—

ఓం శ్రీ గణేశాయ నమః

# భగవంతుని సగుణ స్వరూప, అవతారాలు

హిందూ సంస్కృతి ఏ శృతి - శాస్త్రాలపై ఆధారపడి ఉన్నదో అందులో మూల తత్త్వం - సచ్చిదానంద స్వరూపం ద్వివిధరూపాలుగా అంగీకృతమయింది. ఓరూపం అతని నిర్గుణ, నిరాకార, మనోవాగ తీతమైనది. యోగులు తమ యోగ సాధన ద్వారా నిర్వికల్ప సమాధిలో దానిని సాక్షాత్కరింపజేసు కుంటారు. జ్ఞానులు, తత్త్వచింతన ద్వారా సమస్త దృష్ట - శ్రుత పదార్థాల నుండి మనస్సును వేరు చేసి ద్రష్ట రూపంతో అందులో లీనమవుతారు. కానీ సర్వసాధారణులు దేవదేవుని ఆ రూపాన్ని భావన చెయ్యలేరు. అహైతుక దయాసాగరుడైన అతడు సృష్టి స్థితి లయాలను చేస్తూంటాడు. లేదా లీలార్థం అనేక భావమయ నిత్యానంద ఘనరూపాలలో నిత్యలీలలు చేస్తూంటాడు. అతని ఈ సగుణ, సాకార, చిన్మయరూప ధ్యాన స్మరణ నామజప లీలా చింతనాదుల వలన మానవ హృదయాలు శుద్ధమవుతూంటాయి. ఈ రూపాలలో ఏ రూపాన్నయినా సరే మానవుడు

నైష్ఠిక రూపేణా హృదయంలో విరాజిల చేసుకొని సంసార సాగరాన్ని తరించ గలుగుతాడు.

సగుణ సాకార ప్రభువు యొక్క ఈ రూపాలు నిత్య సర్వేశ్వర, అవతార రూపాలు రెండు రకాలుగా ఉంటాయి. సృష్టిస్థితి సంహారార్థం—బ్రహ్మ-విష్ణు-మహేశ్వర రూపాలలో ఆరాధింప బడుతూంటాయి. వారితో వారి అభిన్న శక్తు లుంటాయి. ఆ సర్వేశ్వరుడే సూర్య గణేశ రూపాలతో కూడ భక్తులద్వారా ఆరాధించ బడుతూంటాడు. పంచదేవోపాసనలో గణేశ, శివ, శక్తి, సూర్య, విష్ణువులు వారి రూపాలే.

జగత్తులో ధర్మ సంస్థాపన, జ్ఞాన సంరక్షణ, భక్త పరిత్రాణ, ఆత తాయులయిన అసురులను అంతం చేయడం కోసం, ప్రేమీ భక్తుల ప్రేమో త్కంఠను పూర్ణం చెయ్యడం కోసం ఆ ప్రభువే మాటి మాటికీ అవతరిస్తూ ఉంటాడు. అతని ఈ అవతారాలు దివ్యమై, సచ్చిదానంద ఘనమై ఉంటాయి. ఈ అవతార లీలలు పరమ మంగళమయమై ఉంటాయి. "అవతారా హ్యసంఖ్యేయా హరేః సత్త్వ నిధేర్ద్విజాః"

సత్వమూర్తి అయిన భగవంతుని అవతారాలకు సంఖ్య అనేది లేదు. మత్స్య, కూర్మ, వరాహ, నారసింహ, వామన,పరశురామ, రామ, బల రామ, బుద్ధ, కల్కి— ఈ దశవతారాలు యుగావతార రూపాలని శాస్త్రాలు అంగీకరించాయి. వీటికి అతిరిక్తంగా శ్రీ కృష్ణావతారం పూర్ణావతారం అనబడుతూన్నది. గతించిన 18 వ ద్వాపర యుగంలో ఈ అవతారం జరి గింది. అంటే ఈ శ్వేత వరాహం కల్పానికి పూర్వకల్పంలో శ్రీకృష్ణుడు అవతార విగ్రహాన్ని ధరించి యుండలేదు. 12 నరనారాయణులు, 13 సన కాదులు, 14 కపిలుడు, 15 దత్తాత్రేయుడు, 16 యజ్ఞభగవానుడు, 17 ఋషభుడు, 18 హంస, 19 ధన్వంతరి, 20 హయగ్రీవుడు, 21 వ్యాసుడు- ఈ భగవదవతారాలు విశ్వంలో జ్ఞాన పరంపరను రక్షించి, ప్రసారం చేసి

తదాదర్శాన్ని సంస్థాపించడానికై జరిగాయి. 22. వృషరూపంలో భగవానుడు లోక వ్యవస్థను సంభావితం చేయడానికి విచ్చేసాడు. 23. ధృవుని కోసం, 24. గజేంద్రుని కోసం భగవానుడు అవతరించాడు అంతే కాకుండ అసురులను మోహింపజేయడం కోసం భగవానుడు మోహిని రూపాన్ని ధరించాడు.

హిందూ శాస్త్రాలు మాత్రమే ఈ సగుణ రూపాన్ని తత్త్వ రహస్యాన్ని గ్రహించి స్వీకరించాయి. విగ్రహారాధన విశ్వంలోని ప్రత్యేక భాగంలోనూ, ప్రతీ ప్రాచీన జాతిలోనూ ప్రచరంలో ఉంది. మానవ స్వభావం మూర్తిపూజకు ఆసక్తమవడంవల్ల ఏదో ఒక రూపంలో అది మనుష్య మాత్రునిలో ఉంటుంది. కానీ మానవ మాత్రునకు ఈ స్వభావాన్ని పరమాత్మ ఎందుకు ప్రసాదించాడో? దీనికి శృతులు, మహర్షులు మాత్రమే సమాధానం చెప్పగలరు. సర్వేశ్వరుని దివ్యరూపంలో మనకు అనురక్తి ఉంటే మనం కష్టాలన్నిటి నుండి విముక్తులము కాగలుగుతాము. ఇక్కడ భగవంతుని నిత్య దివ్యరూప, చరిత్రలపై అత్యంత సంక్షిప్తంగా స్మరణ మాత్రం చేసుకోవడం జరుగుతున్నది.

## గణపతి భగవానుడు

గణపతి నిత్యదేవత. కానీ విభిన్న సమయాలలో విభిన్న ప్రకారాలుగా అతని ప్రాదుర్భావం జరిగింది. జగదంబ లీలామయి. కైలాసపర్వతం మీద తన అంతఃపురంలో ఆమె విరాజిల్లుతూన్నది. సేవికలు నలుగు పెడుతూన్నారు. శరీర బహిర్గతమైన ఆ నలుగుపిండిని ఆదిశక్తి పోగుచేసి ఓ మూర్తిగా తయారుచేసింది. ఆ చేతనామయి వాలిచే నిర్మించబడిన ఆ శిశువు అచేతనంగా ఉంటుందా? అతడు తల్లికి ప్రణమిల్లి ఆదేశించుమని అర్థించాడు. "ఎవరినీ లోపలకు ప్రవేశించనీయకు" అని ఆదేశించింది. ఆ బాలుడు దండపాణియై ద్వారం దగ్గర నిలబడ్డాడు. శంకర భగవానుడు

అంతఃపుర-లోకి ప్రవేశించబోగా ఆ బాలుడు అతణ్ణి అడ్డగించాడు. భూత నాథ దేవుడు విశేష వినోదశీలి. ఆ బాలుని తొలగించుమని మహాదేవుడు దేవతలను శాసించాడు. ఇంద్ర, వరుణ, కుబేర, యమాదు లందరూ ఆ దండానికి హతులై పారిపోయారు, అతడు సామాన్యుడు కాదుగదా! మహా శక్తి పుత్రుడు. అంత ఔద్ధత్యం పనికిరాదు. శంకరభగవానుడు త్రిశూలాన్ని యెత్తి బాలకుని శిరస్సును మొండెం నుండి వేరు చేసాడు.

"హా! వత్సా!" జగదంబ స్నేహం రోషంగా మారింది. దేవతలు ఆమె కుమారుని వధింప జేసారు. పుత్రశవాన్ని చూసిన ఏ తల్లి శాంతించి ఉండగలదు? దేవతలు శంకర భగవాన్ణి సుతించారు.

"ఏ నవజాత శిశు మస్తకాన్నయినా వాని మొండానికి తగిలించండి" తత్సమయంలో ఓ గజరాజు యొక్క నవజాత శిశువు దొరికింది. ఆ మస్తకాన్ని పొందియే బాలకుడు గజాననుడయ్యాడు. పరశురామునితో ఏర్పడిన యుద్ధంలో అతని ఓ దంతం భగ్నం కావడం వల్ల అతడు ఏకదంతుడయ్యాడు.

అరుణ వర్ణుడు. ఏకదంతుడు, గజ ముఖుడు, లంబోదరుడు, అరుణ వస్త్ర, త్రిపుండ్ర తిలక, మూషక వాహనుడు అయిన ఈ గణపతి మాతా పితరు లిద్దరికీ ప్రేమపాత్రుడే. బుద్ధి, సిద్ధులిద్దరూ యితని పత్నులే దేవత లలో ప్రథమ పూజ్యుడెవడు? అన్న విషయాన్ని నిర్ణయి-చిన వేళలో— పృథ్వీ ప్రదక్షిణశక్తి నిదర్శనగా స్వీకరించబడింది. గణేశుని మూషికం సర్వ ప్రథమంగా ఎలా పరుగెత్తగలదు? నారద దేవర్షి ఉపదేశాను సారం గణపతి పృథ్విపై 'రామ' నామం వ్రాసి దానికి ప్రదక్షిణం చేసాడు.

పురాణాంతరంలో పార్వతీ పరమేశ్వరులకు ప్రదక్షిణ చేసినట్లుంది. రెండు విధాలుగా కూడ అతడే సంపూర్ణ భూ ప్రదక్షిణ చేసినట్లయింది.

అంపరికంటె ముందుగా వచ్చాడు. బ్రహ్మదేవుడు అతణ్ణి ప్రథమ పూజ్యు నిగా చేసాడు. ప్రతీ కార్యంలోనూ గణపతి దేవునికి ప్రథమ పూజ జరుగు తుంది. శివగణాలకు యితడు ముఖ్యాధిపతి. ఆతనికి ప్రథమ పూజ జరగక పోతే కార్యాలు నిర్విఘ్నంగా ఎట్టి స్థితిలోనూ కొనసాగవు.

పంచ దేవోపాసనలో గణపతి దేవుడు ముఖ్యుడు. ప్రతీ కార్యం గణపతి స్మరణ, వందనాదులతోనే ఆరంభ మవుతూంది. అతని నైష్ఠికో పాసన చేసే సంప్రదాయం కూడ ఉంది. దక్షిణ భారతదేశంలో గణపతి ఉపాసన మహాడంబరంగా జరుగుతుంది. "కలౌచండీ వినాయకౌ" భౌతిక సిద్ధిని కోరేవారు గణపతిని విశేషంగా ప్రార్థిస్తారు. మంగళమూర్తి, సిద్ధి సదనుడు, అయిన అతడు అల్ప శ్రమకు ప్రసన్నుడై కరుణిస్తాడు.

గణపతి దేవుడు బుద్ధికి అధిష్ఠాత, సాక్షాత్తూ అతడు ప్రణవ స్వరూపుడు. అతని శ్రీ విగ్రహ ధ్యాన, మంగళమయ నామ జపాలు అతని ఆరాధన, మేధాశక్తిని తీవ్రం చేస్తుంది. మహాభారతానికి ఆతడు లేఖకుడుగ వ్యాసర్షికి సహకరించక పోతే పంచమవేదం నుండి జగత్తు వంచింపబడియే ఉండేది.

## శంకర భగవానుడు.

అనాదియై, అనంతుడై, బుద్ధికి అతీతమైనవాని చారుచరిత్ర అంత మనేది ఏదీలేదు. అతని చరిత్రలే స్మరణీయాలై ఉన్నాయి. అల్పశక్తులు, అల్పప్రాణులు, సామాన్యులు అయిన మానవమాత్రుల చరిత్రలకు అర్థం ఏముంటుంది? దానివల్ల ఎవరికి ఏం లాభం కలుగుతుంది? మహిమా మయు డయిన చంద్రమాడుని చరిత్రలు యిక్కడ స్మరింపబడతాయి. ఆయన వర్ణనలకు అంతమనేదే లేదు. కల్పభేదం వల్ల అ సర్వాధారుని యొక్క

జన్మ ప్రసంగంలో ఆధిదైవిక జగత్సంబంధంగా అనేక వర్ణనలు శాస్త్రాల్లో ఉన్నాయి. ఓ కల్పంలో స్వయం భూ జ్యోతిర్లింగ రూపంలోను, మరో కల్పంలో మరో విధంగానూ, ఆవిర్భావ విషయాలు గోచరమవుతూన్నాయి. వాస్తవానికి ఏకమాత్రుడైన మహేశ్వరుడే సృష్టి స్థితి సంహారాల కోసం బ్రహ్మ, విష్ణు, మహేశ్వర రూపాలను ధరిస్తూంటాడు. వర్తమాన సృష్ట్యాదిలో బ్రహ్మదేవుడు ప్రథమంగా సనకాది నలుగురు కుమారులను మానసికంగా సృష్టించాడు. వారు సృష్టి కార్య విషయంలో బ్రహ్మదేవుని ఆదేశాన్ని తిరస్కరించారు. బ్రహ్మదేవునికి చాల కోపం వచ్చింది. ఆయన తన క్రోధాన్ని అదుపులో పెట్టుకోవాలని ప్రయత్నించాడు. ఫలితంగా అతని భ్రూ మధ్యం నుండి నీలలోహిత కుమారుడు ప్రభవించాడు. అవతరిస్తూనే భవ భగవానుడు రోదించడం ప్రారంభించాడు. తన నామ, స్థానాలను గురించి ప్రశ్నించాడు. రుదనం కారణంగా అతనికి 'రుద్ర'నామం ఏర్పడింది. శ్రీకృష్ణ భగవానుడు గీతలో 'రుద్రాణాం శంకరశ్చాస్మి" అన్నాడు. అతడే భాగవతంలో 'రుద్రాణాం నీలలోహితః' అన్నాడు. ఈ విధంగా రుద్రులలో నీలలోహిత భగవద్రూపమే శంకర స్వరూప మనిబడింది.

మన్యు, మను, మహినస, మహాన్, శివ, ఋతధ్వజ, ఉగ్రరేత, భవ, కాల, వామదేవ, ధృతవ్రత, — ఈ ఏకాదశ రుద్ర రూపాలూ ఆ పరమ ప్రభునివే. హృదయ, ఇంద్రియ, ప్రాణ, ఆకాశ, వాయు, అగ్ని, జల, పృథ్వి, సూర్య, చంద్ర, తపస్సులు పన్నెండూ. అతని స్థానాలు — ధీ, వృత్తి, ఉశన, ఉమ, నియుతి, సర్పి, ఇల, అంబిక, ఐరావతి, సుధ, దీక్ష — వీరు క్రమంగా అతని పత్నులు. సృష్టి కార్య సంలగ్నుడవు కావలసినదిగా బ్రహ్మదేడు అతణ్ణి ఆదేశించాడు. స్వభావాను రూపంగా అతడు ప్రేత, పిశాచ, భైరవ, వినాయక, యాతు ధాన, డాకినీ, శాకినీ, కుష్మాండ, భేతాళ యోగిన్యాదులను సృష్టించాడు. వారందరూ ఈతని గణాలయ్యారు.

ఈ వికట సృష్టిని ఆపి బ్రహ్మదేవుడు రుద్రుని తపస్సు చేయవలసినదిగా ఆదేశించాడు.

దక్షప్రజాపతి తన సుతయైన సతీదేవిని శంకరున కిచ్చి వివాహం చేసాడు. బ్రహ్మ సభలో దక్షుని ఆగమన వేళలో శంకర భగవానుడు లేచి ఆదరంగా నమస్కరించ లేదు. కుపితుడైన దక్షుడు శంకరుని శపిస్తూ భవిష్యత్తులో జరిగే యాగాలలో ఇతనికి భాగం లభించకుండును గాక! — అన్నాడు. దక్షుడు ప్రజాపతులలో శ్రేష్ఠుడుగా పరిగణింప బడిన తరువాత అతడు యాగం చేసాడు. దానికి శంకరభగవానుని ఆహ్వానించలేదు. విమానాలపై పురోగమిస్తూన్న దేవాంగనల ద్వారా సతీదేవికి తన తండ్రి చేయబోయే యాగమహోత్సవ విషయాలు తెలిసాయి. ఆమెను ఎవరూ ఆహ్వానించలేదు. శివ భగవానుడు అంగీకరించకపోయినా ఆమె పట్టుదలగా పితృగృహానికి వచ్చింది. అక్కడ యాగంలో శంకర భగవానునికి భాగం యివ్వడం లేదు. భర్తకు జరిగిన అవమానంతో క్షుబ్ధయై యోగాగ్నిని ప్రకటింప జేసుకుని అక్కడే భస్మమైపోయింది. రుద్రానుచరులు అవశ్యం ఉత్పాతాలను కలుగజేస్తారు. కానీ భృగుమహర్షి దక్షిణాగ్ని నుండి ఋభుగణాలను ప్రభవింపజేసాడు. ఆ ఋభుగణాలు ప్రజ్వలితాగ్ని నుండి మండుతూన్న కట్టెలతో రుద్ర గణాలను పారద్రోలారు.

శంకర భగవానునకు సమాచారం అందింది. ఆ ప్రళయంకరుడు క్రోధంతో అట్టహాసం చేసి ఓ జటను ఊడబెరికాడు — వీరభద్రుడు ఆవిర్భవించాడు. అతడు యాగాన్ని ధ్వంసం చేసివేసాడు. భృగువు గడ్డాన్ని ఊడబెరికివేసాడు, పూషునిదంతాలను, భగదేవత నేత్రాలనూ పీకిసాడు, దక్షుని మస్తకం ఆహుతి చేయబడింది. చివరకు దేవతలందరూ శంకర భగవానుని శరణువేడారు, శంకరుని ఆదేశానుసారం నవజాత మేష మస్తకాన్ని దక్షుని మొండానికి అతికించడంతో అతడు లేచి కూర్చున్నాడు, యాగం పూర్ణమయింది.

సతీదేవి పర్వత రాజనందినిగా పార్వతిగా హిమవంతుని సదనంలో అవతరించింది. నారద దేవర్షి ఉపదేశంతో మహాదేవుని భర్తగా పొందే సంకల్పంతో ఆమె కఠోర తపస్సు ప్రారంభించింది. ఆమె పర్ణాలను కూడ త్యజించి అపర్ణ అయింది. శంకర భగవానునికి పాణిగ్రహం జరగడం అమరులకు అత్యంతావసరమై ఉంది. తారకాసురుడు అమర లోకంపై ఆధిపత్యం వహించాడు. శంకర వీర్యోద్భవుడు వినా తనను ఎవరూ అంతం చేయకుండునట్లుగా అతడు బ్రహ్మదేవుని వల్ల వరం పొందాడు. భగవానుడు సమాధిలో సంలగ్నమై ఉన్నాడు. దేవతలు మన్మథుని పంపారు. వసంతుడు ప్రాదుర్భవించాడు. అదే సమయంలో ఆక్కడకు పార్వతి విచ్చేసింది. పుష్పధ్వని ధనుస్సు నుండి సమ్మోహనాస్త్రం వెలువడింది. యోగీశ్వరేశ్వరుని మదిలో ఈ షణ్మాత్ర వికారం కలిగింది. సమాధి భగ్నమయింది. వికార కారణాన్ని గ్రహించ దశదిశలూ పరికించగా మదనుడు దృగ్గోచరమయ్యాడు. తృతీయ నేత్రజ్వాలలో కామారి అతణ్ణి భస్మం చేసాడు. నాటి నుండీ కాముడు అనంగుడయ్యాడు.

మదనుడు భస్మమైనప్పటికీ పార్వతీదేవి తపస్సు ఫలించింది. శంకర భగవానుడు ఆమె పాణిని గ్రహించాడు. భగవానుని ఔరస పుత్రుడైన కార్తికేయ కుమారుడు తారకుని రణరంగములో అంతంచేసాడు. పార్వతీదేవియందు పరమ ప్రసన్నుడైన పరమ శివదేవుడు ఆమెకు అర్ధ శరీరమందే స్థానమిచ్చాడు. అతడు అర్ధనారీశ్వరు డయ్యాడు.

క్షీర సాగర మథనం జరుగుతూన్నది. ప్రప్రథమంగా హాలాహలం బహిర్గత మయింది. ప్రాణులన్నీ భీషణ విష జ్వాలలకు దగ్ధమై పోతున్నాయి. ప్రజాపతి గణాలు ప్రార్థించాయి. ఆశుతోషుని హృదయం

ద్రవించి పోయింది. అతడు ఆ హాలాహలాన్ని వామకర తలం మీద ఉంచు కుని పానం చేసాడు. విషాన్ని కంఠంలోనే బంధించాడు. కనుక అతనికి నీలకంఠ నామం ఏర్పడింది. సాగరం నుండి అవతరించిన చంద్రుడు నీల కంఠ దేవునికి శిరోభూషణమై భాసిల్లసాగాడు.

మయాసురుడు— స్వర్ణ, రజత, లోహాలతో మూడు నగరాలను నిర్మించాడు. ఆ త్రిపురాలూ గగనంలో విహరిస్తుంటాయి, మయాసురుని కుమారులు ముగ్గురూ వాటికి అధిపతులు. ఆ రాక్షసులు కోరుకొన్న చోట ఆ త్రిపురాలను భూతలం పైకి దింపి ఆ ప్రదేశాలను సర్వనాశనం చేస్తుం టారు. గగనంలో దేవతల విమానాలను ధ్వంసం చేస్తూంటారు. దేవలోక, లోక పాలుర దివ్య పురాలు కూడ ఆ విమానాల వల్ల ధ్వంసమై పోయేవి. అంత సర్వులూ వివశులై విశ్వనాథుణ్ణి ప్రార్థించారు. పినాకపాణి రాక్షసు లతో యుద్ధం చెయ్యసాగాడు.

మయుడు అమృతరస కూపాన్ని తయారుచేసి ఉంచాడు. యుద్ధంలో మరణించిన దానవులు ఆ కూపంలోకి పడదోయబడి పునర్జీవితు లయ్యేవారు. విష్ణు భగవానుడు గో రూపాన్ని ధరించాడు. బ్రహ్మ దేవుడు వత్సగా మారుడు. అంత సుందరమైన ధేను మోహాన్ని దానవులు విడనాడ లేకపోయారు. ఆ గోవు చూస్తుండగా ఆ కూపంలోని యావద్రసాన్నీ పానంచేసి వేసింది. దేవమయ రథంపై శంకర భగవానుడు విరాజిల్లాడు. త్రిపురాలూ అర్ధ క్షణంలో పరస్పరం కలుసుకున్నాయి, అదే సమయంలో బాణం వెలువడింది. అవి భస్మమై పోయాయి.

అంధక, బాణాసుర, మయాది దానవులందరూ శివభక్తులే. వారు మహా దేవ్యారాధన వల్లనే సఫలురయ్యారు. మయుని మించి నైష్ఠికంగా

మహాదేవుని సేవించిన వారెవరున్నారు? సర్వులూ గర్వోన్మత్తులయ్యారు. కానీ సర్వులకూ ఆ దయామయుని దయయే లభించినది. బాణాసురుని కోసం భక్త జన వత్సలుడైన శంకర కైలాసాన్నే ఎత్తకోరాడు. తన పది తలలనూ అహుతి చేసి అతడు త్రైలోక్య వైభవాన్ని పొందాడు.

శంకర భగవానునికి అనేక నామ, రూపాలున్నాయి. అనంతమైన చరిత్ర ఉంది. కుంద గౌరుడైన ఆ శివుడు నీల లోహిత రుద్రుడు. మహా జ్వాలాకార ప్రళయంకరుడూ మహా కాలుడూ కూడ అతడే. పురాణాలలో ఆ దేవ దేవునిపై గల చరిత్రలన్నీ సేకరించ గలిగితే ఓ బృహత్తర గ్రంధరత్నమవుతుంది. అనేక సమయాలలో అత డవతరించి శైవమతాన్ని స్థాపించాడు. అఘోర, వామదేవాది రూపాలతో శైవాచార్యుడై అతడు ఈ ధరపై అవతరించాడు. శైవ సంప్రదాయంతో నైష్ఠిక రూపేణా శంకర భగవానుని ఆరాధనలు కొనసాగు తూన్నాయి.

భారతావనిలో హిందూ జాతీయులూ శంకరుని లింగ మూర్తి లేని గ్రామమే ఉండదు. పంచముఖి, ఏకముఖి, ఆదిగా గల శ్రీ విగ్రహాలు కూడ ప్రాచీన కాలం నుండీ లభ్యమవుతూన్నాయి. కానీ శివదేవుని ముఖ్యో పాసనా విగ్రహం అతని లింగమూర్తియే. అనాది ఋషి పరంపరాప్రతిష్ఠిత మైన ఈ లింగోపాసన శృతి, స్మృతి, పురాణ ప్రతిపాదితమై ఉంది. స్మృతి సంబంధమైన పంచదేవో పాసనలో శంకర భగవానుడు ఈ రూపంలోనే పూజింపబడుతూ ఉంటాడు.

లింగ పూజ ఏమిటి? శక్తి—శక్తిమంతుల ప్రతీకయే పురుష ప్రకృతుల సహజ చిహ్నము. దీనిని ఎవరైనా ఐంద్రిక విషయంగా

భావించి తమ మనస్సులను వికృతం చేసుకుంటే అది వారి ఆంతరిక కాలుష్యమనియే అనాలి. ప్రతిమలు కాల్పనికాలు కావు. అవి వాస్తవికాలకు ప్రతి మూర్తులే అవుతూంటాయి. జగత్తులోని వైజ్ఞానికులు ఈ మూర్తిని ప్రత్యక్షంగా చూడగలుగుతారు. ఋణాత్మక, ఎలక్ట్రాన్ లేక విద్యుత్ ఘనాత్మక—ప్రోటాన్—విద్యుత్— ఏ ఆకృతిపై యుక్తమవుతాయి? అయస్కాంతం లోహాన్ని ఆకర్షించు వేళ ఆ రెండింటి శక్తుల రూపమేమి? ప్రకృతిలో ఆ ప్రతీకమే సర్వత్రా ఉన్నది. లింగ విగ్రహం శివదేవుని శక్తి సమన్వితమైన ప్రతీకమే. అది సాధకుని ఆ పరమ పురుషుని యందు ఏకాగ్రం చేస్తుంది.

సంపూర్ణ విద్యలకూ, సమస్త కళలకూ కూడ శంకర భగవానుడు ఆద్యాచార్యుడే. ఆతని డమరుకం నుండియే సంగీతం ప్రాదుర్భవించింది. వ్యాకరణం మాహేశ్వర సూత్రాల నుండియే అవతరించింది. తాండవ, లాస్య నృత్యాలకు అతడే విధాయకుడు. ఆయుర్వేద, ధనుర్వేదాది సమస్త జ్ఞానం మహాదేవుని ద్వారానే నర, సురాదులకు లభించింది.

శ్రుతులు, శ్రీహరి భగవానుని నిశ్శ్వాస భూతాలు. వాటి ప్రతిపాద్యుడు కూడ అతడే. అటులనే భగవంతుని యితరేతర రూపాలన్నీ శ్రుతి సమ్మతాలే. నిగమాలకు సమానాంతరంగానే ఆగమ జ్ఞానం భాసిల్లుతూన్నది. ఆగమోపదేష్ట, ఆరాధ్యుడూ కూడ శంకర భగవానుడే. శ్రుతి సదృశంగానే తంత్రాలు కూడ భగవంతుని సమస్త రూపాలనూ ఆరాధించే విషయాలు తమ అంగీకారాన్ని తెలియ జేసాయి.

శంకర భగవానుని సాకార కరుణకు ప్రతీకలుగా యిప్పటికి కూడ ఉన్న శాబర మంత్రాలను అపఠిత గ్రామీణులు విశేషంగా వినియోగిస్తూ

వుంటారు. ఆ మంత్రాక్షరాల నుండి సక్రమంగా ఏ విధమైన శబ్దాలూ వెలువడవు. వాటికి ఎట్టి అర్థాలూ ఉండవు. వాటికి విశేషమైన జప విధానాలూ ఉండవు. కానీ ఉచ్చారణ మాత్రంచే అవి విశేష ప్రభావాన్ని కలిగించడం మాత్రం గమనిస్తూంటాము.

విష్ణుభగవానుడు పరమ శైవుడే కాదు, పరమ శివాచార్యుడు కూడ. అటులనే శంకర భగవానుడు పరమ వైష్ణవుడే కాదు, పరమ వైష్ణవాచార్యుడు కూడ. వాస్తవానికి ఇరువురూ అభిన్నులే. ఒకడే ఓ రూపంలో జలనిధిలో శేషశాయిగా ఉండగా మరో రూపంలో హిమ ప్రాంతంలో శేషభూషణధారిగా భాసిల్లుతూంటాడు. ఓ రూపంలో సృష్టి పాలకుడుగా ఉంటూ మరో రూపంలో దానిని తనలో లయం చేసుకుంటూ ఉంటాడు.

హిందూ సంస్కృతి నిగమాగమాల రెంటి ప్రావీణ్యాన్నీ స్వీకరించి వర్ధిల్లుతూన్నది. శివకేశవు లిద్దరూ మనకు ఆరాధ్యులే. ఒకరు యజ్ఞమూర్తులై యజ్ఞారాధితు లవుతూంటారు. వేరొకరు తపోమూర్తులై తపస్యారాధ్యులవుతూంటారు. విష్ణు భగవానుడు, తపస్వులకు సేవకుడై, రక్షకుడై ఉంటాడు. శంకర భగవానుడు యజ్ఞముల ఉచ్ఛిష్ట భాగ భోజిగా ఉంటాడు. యజ్ఞము, తపస్సు— ఈ రెండు శబ్దాలలోనే సంపూర్ణ హిందూ సంస్కృతి ఉన్నది. రెండింటికీ శివ-కేశవులు ప్రతీకలు.

సర్వేశ్వరత్వే సతి భస్మశాయినే ఉమాపతిత్వే సతిచోర్ధ్వరేతసే
విత్తేశ భృత్యే సతి చర్మవాసనే నివృత్తరాగాయ నమస్తపస్వినే॥

కర్పూర గౌరుడు, విభూతి లిప్తాంగుడు, చతుర్భుజుడు, త్రిలోచనుడు, శశాంక శేఖరుడు, గంగాధరుడు, అహిభూషణుడు, నీలకంఠుడు, ముండమాలి, డమరు, త్రిశూల, వరద ముద్రాకరుడు, వృషభ వాహనుడు,

వృషభ ధ్వజుడు, కృత్తివాసుడు. స్మశాన విహారి, భూతనాధుడు, ఉమాపతి, ఆశుతోషుడు అయిన విశ్వనాథ భగవానునకు ప్రణామాలు.

క్రూర కర్ములైన అసురులూ, సత్వమూర్తులయిన అమరులు కూడ మహాదేవుని దృష్టిలో సమానులే. ప్రళయం ఎవనికి సహజ క్రీడయో జీవనం ఎవని స్మిత వదనమో, తన కాశీ నగరంలో మరణించు సర్వ జీవులకూ ఎవడు మోక్షాన్ని ప్రసాదిస్తుంటాడో ఆ నిత్య, నిరపేక్ష తపో విగ్రహుడైన శూలపాణికి ప్రణామాలు. అయ్యాశుతోషుడు ప్రసన్నుడగును గాక!

## మ హా శ క్తి

శృతులు శక్తి—శక్తిమంతుల స్వరూపాన్ని అద్వైత తత్త్వంగా ప్రతిపాదన చేసాయి. ఏకైక తత్త్వమే పరమ పురుష, పరాశక్తి రూపాలతో ద్వివిధంగా ఉంటుంది. ఆ పరమ పురుషుడు జగత్ సృష్టి—స్థితి—సంహారార్థం— బ్రహ్మ, విష్ణు, మహేశ్వర రూపాలను దాలుస్తుంటాడు. ఆతని శక్తి కూడ ఆ రూపాలతో బాటు సరస్వతి, లక్ష్మి, పార్వతీ రూపాలను ధరించి భాసిల్లుతూంటుంది. పర తత్త్వం విష్ణు, శివ, రామకృష్ణ రూపాలలో భిన్నంగా ఉండి కూడ అభిన్నమైనదో? అటులనే త్రిపుర సుందరి అయిన పరాశక్తి యొక్క రమ, దుర్గ, సీత, రాధా రూపాలు కూడ నిత్యమైనవే. అవి భిన్నమైయుండి కూడ అభిన్నమైనదే.

మహాశక్తి యొక్క నైష్ఠికోపాసన చేయునట్టి శాక్త సంప్రదాయంలో కూడ భగవతి యొక్క వివిధ రూపాలు భాసిల్లుతూన్నాయి. మహాలక్ష్మి, మహా సరస్వతి, మహాకాళి, గౌరి, తార, చాముండ, కూష్మాండ, లలిత, భైరవి, ధూమావతి, ఛిన్నమస్త, దుర్గ, మాతంగి, ఆదిగా గల రూపాలలో ఆ మహా శక్త్యుపాసన భిన్న భిన్న విధులతో జరుగుతూ ఉంటుంది. శైలపుత్రి, బ్రహ్మచారిణి, చంద్ర ఘంట, కూష్మాండ,

స్కందమాత, కాత్యాయని, కాళరాత్రి, మహాగౌరి, సిద్ధిధాత్రి, ఈనవ దుర్గా రూపంలోనే అయ్యాది శక్త్యారాధన జరుగు తూంటుంది. శాకంభరి, భ్రామరి, కుల కుండలిని, యోగమాయ— అందరూ ఆ శక్తి రూపాలే— ఆశ్వీయుజ, చైత్ర నవరాత్రుల యందు శక్త్యుపాసన యావద్భారతంలోను విశేషంగా జరుగుతూంటుంది. మహిషాసుర శుంభ, నిశుంభ, ఆదిగా గల ప్రబల ప్రచండ దైత్యులను వధించి ఆ జనని జగద్రక్షణ చేసింది. ఆమె ఈ పవిత్ర గాధ మార్కండేయ పురాణంలో వుంది. దానికి 'సప్తశతి' అని పేరు. దాని అనుష్ఠానం ద్వారా లౌకిక, పారలౌకిక, పారమార్థిక మనోరథాలన్నీ నెరవేరుతాయి.

త్రిలోక వ్యాప్తమైన అకాలాన్ని నిజ శరీరోత్పన్న శాకాల ద్వారా రూపుమాపి సర్వప్రాణి కోటినీ సంరక్షించిన ఆ మహాశక్తియే శాకంభరీ నామ ప్రసిద్ధురాలు. దుర్గాసురుణ్ణి అంతం చేసి ఆమెయే దుర్గా నామ ప్రఖ్యాతు రాలయింది.ఆమెయే చేష్ట, బల, ప్రతిభ శ్రీ, కాంతి ఆదిగా గల వాటికి అధిష్ఠాత్రియై భాసిల్లుతూంటుంది. ఆమెకు ద్విభుజ, చతుర్భుజ, అష్టభుజ, దశభుజ, సహస్రభుజ అనంత రూపా లున్నాయి. మహా కరుణామయురాలైన ఆ జగన్మాతయే—శ్రీవిద్యా రూపిణియై తన భక్తులపై నిత్య ప్రసన్నయై ఉంటుంది.

## సూర్య భగవానుడు

విరాట్ భగవానుని నేత్రాలనుండి ఎవని అభివ్యక్తి జరిగినదో? లోక లోచనాధిష్ఠాత ఎవడో? ఉపాసించిన మీదట సమస్త రోగ, నేత్రదోష, గ్రహపీడలను దూరంచేసి ఉపాసకుల కోరికల నన్నిటినీ నెరవేర్చునో

అనాది కాలం నుండి కర్మ నిష్ఠులైన భారతీయ ద్విజాతీయులు నిత్యం తమ అర్ఘ్యాంజలు లందజేస్తూంటారో, సమస్త చరాచర ప్రపంచానికీ జీవన దాత ఎవడో సంపూర్ణ ప్రాణులకూ ఆరాధ్యుడు, జ్యోతి ఘనుడు, జీవన ఉష్ణత్వ, జ్ఞాన స్వరూపుడూ అయిన సూర్య భగవానునకు మాటి మాటికీ ప్రణామాలు.

దృశ్య సూర్య మండలం అతని ఒక స్థూల నివాసమే. విశ్వంలో కోటి కోటి సూర్య మండలా లున్నాయి. విజ్ఞానం ఆకాశ గంగలోని ప్రత్యేక తారను సూర్యుడంటుంది. మన గగనం యొక్క ఆకాశగంగ వెనుక నీహారికా మండలాలెన్నో ఉన్నాయి. సర్వం సూర్యులతో మిలమిల లాడుతూంటుంది. ఆ సంఖ్యను ఎవరూ లెక్కచెయ్య లేరు. ఆ సూర్యు లందరికీ అధిష్ఠాత సూర్యనారాయణ భగవానుడే. ఈ రూపంలోనే శ్రీ సూర్య నారాయణారాధన జరుగుతూంటుంది.

కశ్యప మహర్షి లోక పితయే. అతని పత్నియైన దేవమాత అదితి గర్భం నుండి విరాట్ భగవానుని నేత్రముల నుండి వ్యక్తమైన సూర్య దేవుడు జగత్తులో అవతరించాడు. సూర్య మండలం యొక్క దృశ్యరూపం భౌతిక జగత్తులో ఆతని దేహము. విశ్వకర్మ పుత్రి అయిన సంజ్ఞతో ఆతని పరిణయం జరిగింది. సంజ్ఞకు ఇద్దరు కుమారులూ, ఓ కుమార్తె కలిగారు. మనువు, యముడు, యమున, సంజ్ఞాదేవి సూర్యదేవుని తేజాన్ని భరించలేక పోయేది. ఆమె తన ఛాయను అతని దగ్గర విడనాడి స్వయంగా అశ్వినీ రూపాన్ని దాల్చి తపస్సార్థం వెళ్ళిపోయింది. ఆ ఛాయ వల్ల శనైశ్చరుడు, సావర్ణి మనువు, తపతి అను కన్యలు ఉద్భవించారు. సూర్య భగవానుడు తపస్సు చేసుకుంటూన్న సంజ్ఞను జూసి ఆమెను సంతుష్టను చేసి, తన దగ్గరకు తెచ్చుకున్నాడు. సంజ్ఞ యొక్క అశ్వినీ రూపం వల్ల అశ్వినీ

కుమారు లుదయించారు. త్రేతాయుగంలో సుగ్రీవుడూ, ద్వాపరంలో కర్ణ మహారథీ సూర్యదేవాంశ వల్లనే ప్రాదుర్భవించారు.

పక్షీంద్రుడైన గరుడుని అగ్రజుడైన అరుణుడు సూర్య రథ సారథిగా ఉంటాడు. రథానికి మహోజ్జ్వలమైన సప్తాశ్వాలు జోడింపబడి ఉంటాయి. అహర్నిశలూ ఈ రథం పూర్ణ వేగంతో ప్రయాణిస్తూంటుంది. 'సూర్యుడు స్థిరుడు. పృథ్వి అతనిచుట్టూ తిరుగుతూ ఉంటుంది. సౌర సిద్ధాంతం కూడ వాస్తవానికి సూర్యుని గతి శీలునిగా అంగీకరించింది. ఈ విషయంలో వైజ్ఞానికులలో మత భేదం ఉంది. వారి అన్వేషణ కొనసాగుతూనే ఉంది. నిత్య నూతన సిద్ధాంతాలు తయారవుతూనే ఉన్నాయి.

సూర్య భగవానుడు నిజ రథారూఢుడై అవిశ్రాంత భావంతో మేరువుకు ప్రదక్షిణ చేస్తూంటాడు. అతని ద్వారానే దిన, రాత్ర, మాస, ఋతు, ఆయన, సంవత్సరాలు ఏర్పడు తుంటాయి. దిశలను విభజించు వాడు కూడ అతడే.

సూర్య దేవోపాసన ద్వాదశ మాసాలలో ద్వాదశ నామాలతో జరుగుతూ ఉంటుంది. తత్సమయంలో అతని పార్షదులు కూడ మారుతూ ఉంటారు. ఈ పార్షదులలో ఋషులు, అప్సరసలు, నాగులు, భిల్ల, గంధర్వ రాక్షసాదులు లున్నారు. ఋషులు భగవానుని రథానికి ముందుండి స్తుతులు చేస్తూంటారు. గంధర్వులు గానం చేయ అప్సరసలు నాట్యమాడు తూంటారు. రాక్షసులు వెనుకనుండి రథాన్ని తోస్తూ ఉంటారు. భిల్లులు రథయోజకులు కాగా నాగులు రథాన్ని తీసుకుపోతూ వుంటారు. సూర్య వ్యూహం ఈ విధంగా ఉంటుంది.

| నెల | భగవానుడు | ఋషి | అప్సర | గంధర్వ | రాక్షస | భల్ల నాగ |
|---|---|---|---|---|---|---|
| చైత్రం | ధాత | పులస్త్య | కృతస్థితి | తుంబురుడు | హేతి | రథకృత |
| వైశాఖం | అర్యమ | పులహ | పూజికస్థల | నారద | ప్రహేతి | వాసుకి |
| | | | | | ఓజుడు | కచ్ఛీనరుడు |
| జ్యేష్ఠ | మిత్ర | అత్రి | మేనక | హాహా | పౌరుషేయ | రథస్వన తక్షక |
| ఆషాఢం | వరుణ | వశిష్ఠ | రంభ | హూహూ | శుక్ర | చిత్రస్వన సహజన్య |
| శ్రావణం | ఇంద్ర | అంగిరస | ప్రమ్లోచ | విశ్వావసువు, వర్య | శ్రోత | ఏలాపుత్ర |
| భాద్రపదం | వివస్వాన్ | భృగు | అనుమ్లోచ | ఉగ్రసేన | వ్యాఘ్ర | ఆసారణ, శంఖపాల |
| ఆశ్వీయుజం | పూష | గౌతమ | ఘృతాచి | ధనుంజయ | వాత | సురుచి, సుషేణ |
| కార్తీకం | క్రతు | భరద్వాజ | వర్చ:పర్జన్య | సేనజిత్తు | విశ్వ | ఐరావత |
| మార్గశిరం | అంశు | కశ్యప | ఊర్వశి | ఋతసేన | విద్యుచ్ఛత్రు | తార్క్ష్య మహాశంఖ |
| పుష్యం | భగ | అయువు | పూర్వచిత్ | స్ఫూర్జ | అరిష్టనేమి | ఊర్ణ కర్కోటక |
| మాఘం | త్వష్ట | జమదగ్ని | తిలోత్తమ | శతజిత్ | బ్రహ్మపేత | ధృత కంబళ రాష్ట్రి |
| ఫాల్గుణ | విష్ణు | విశ్వామిత్ర | రంభ | సూర్యవర్చ | మఖాపేత | సత్యజిత్ అశ్వతర |

నైష్టికంగా కొనసాగించేవారు అల్పంగా లభిస్తున్నారు. సౌర సంప్రదాయం ఇప్పుడు ప్రచారంతో లేదు. కానీ సంధ్యోపాసన, ఆదిత్యోపాసనయే. అదీ ద్విజాతులకు అనివార్య కర్తవ్యమై యున్నది.

సూర్య భగవానుడు సాక్షాన్నారాయణుడే. ఆ శ్రుతి ధాముడు అశ్వ రూపాన్ని ధరించి యాజ్ఞవల్క్య మహర్షికి శుక్ల యజుర్వేదాన్ని ఉపదేశించాడు. హనుమంతునకు విద్యా గురువు కూడ సూర్య దేవుడే. భారత దేశంలో ఆదివార వ్రతం విశేష ఖ్యాతిలో ఉన్నదే. అనేకమంది ఆర్తులు తద్వారా సఫల మనోరథులు కాగలుగు తూన్నారు.

—0—

## విష్ణుభగవానుడు

శ్రుతిసార సర్వస్వుడై ఆదినారాయణుడే తన యోగ మాయతో కలిసి సృష్ట్యుత్పత్తి స్థితి, సంహారార్థం బ్రహ్మ, విష్ణు మహేశ్వర రూపాలను ధరిస్తూంటాడు. కానీ వైకుంఠంలో అతడే చిన్మయ అష్టదళ నిత్య పద్మాసనంపై ఆశీనుడై భాసిల్లుతూ ఉంటాడు. శ్వేత ద్వీపంలో అతడే చతుర్భుజ - శశివర్ణ రూపంలో తేజరిల్లుతూ ఉంటాడు. క్షీరసాగరంలో అతడే శేషశాయిగాను, రమా వైకుంఠంలో లక్ష్మీదేవితో అతని నిత్య లీలా విలాసం కొనసాగుతూ ఉంటుంది.

ఆ ప్రభువే బ్రహ్మాండ రూప విరాట్పురుషుడు, బ్రహ్మాండోదధి శాయి అయిన నారాయణుడు కూడ అతడే. జలాలన్నీ అతని నుండియే ప్రాదుర్భవించాయి. అతని నిఃశ్వాస నుండియే శ్రుతులన్నీ బహిర్గతమయ్యాయి. శ్రుతి ప్రతి పాద్యుడు కూడ అతడే. శ్రుతు లాతనినే స్తుతిస్తూంటాయి. యజ్ఞస్వరూపు డాతడే, స్వయంగా యజ్ఞ హోత, ఋత్విక్కు, యజమానుడు, అగ్ని, ఉపకరణాలూ సర్వం అతడే. యాగాల ద్వారా ఆ యజ్ఞపురుషుని ఆరాధనయే జరుగుతూంటుంది. ఆ ప్రభువే జగత్పాలనార్థం

సశంఖ చక్ర చతుర్భుజ మేఘశ్యామ రూపంతో శేషశయ్యపై విరాజిల్లుతూంటాడు. అతని నాభినుండి ప్రభవించిన పద్మం నుండియే బ్రహ్మదేవుడు ఆవిర్భవించి నిఖిల లోకాలనూ కల్పనచేస్తాడు. శంకర భగవానుని భస్మాసురునుండి రక్షించిన వాడితడే. త్రిపురుల అమృత కూపాన్ని పానం చేసి యితడే త్రిపురారికి విజయాన్ని చేకూర్చాడు. జలంధరునితో జరిగిన యుద్ధంలో యితని ద్వారానే శంకర భగవానునికి విజయం లభిస్తుంది. సమస్త ధర్మాల ద్వారా యితని ఆరాధనయే జరుగుతూంటుంది. కనుక జలంధర పత్ని అయిన బృందం యొక్క ప్రాతివ్రత్యం ఈతని అర్చనయే. ఈ నారాయణుడే బృందను తులసిగా మార్చి తన వక్షఃస్థలంపై నిత్య విలసిత వనమాలగా స్థాన మిచ్చాడు. తన చరణాధికారిణిగా చేసాడు.

ఆ సచ్చిదానంద ప్రభువు దేవత లందరకూ పరమాశ్రయుడు. అతడే సముద్ర మంథన వేళలో వాసుకి మస్తక పుచ్ఛాలను పట్టుకుని సాగర మర్ధనం చేసాడు. కౌస్తుభ రత్నం అతని కంఠాన్నే అలంకరించింది. లక్ష్మీదేవి అతని వక్షఃస్థలంలో విరాజిల్లుతూంటుంది. శ్రీవత్సలాంఛితుడైన ఆ ప్రభువే ఉన్మాదు లయిన రాక్షసులను అంతం చేస్తూ టాడు. శరణాగతులను సంరక్షిస్తూంటాడు. త్రిదేవులలో శ్రేష్ఠు లెవరు ? అన్న ప్రశ్న వచ్చినప్పుడు ఆ నిర్ణయ వేళలో భృగు మహర్షి ఈ దేవుని వక్షఃస్థలంలో తన్నగా నిత్యానంద ఘనుడైన ఈ దేవ దేవునిలో రోష మెక్కడుంది ? విప్రుని చరణాన్ని ప్రభువు తన హస్తాలతో ఒత్తుతూ - మీ కోమల పదానికి కష్టం కలిగి ఉంటుంది" అన్నాడు. ఆ శోభా సాగరుని విశాల వక్షంపై విప్రుని ఆ చరణ చిహ్నం-భృగులత నిత్య భూషణ మైపోయింది.

మయుడు, సర్వాతీతుడు, సర్వ వశుడు, సర్వేశ్వరుడు శోభాధాముడు, లక్ష్మీకాంతుడు అయిన నారాయణుని పావన చరణార విందాలలో అనేకానేక ప్రణామాలు.

అనాది కాలంనుండీ శ్రుతులు ఆ పరమ ప్రభుని గుణాలను గానం చేస్తున్నాయి. ఆతని నైష్ఠికారాధనా సంప్రదాయ పరంపరలు అనాదిగా ఉన్నాయి. వైష్ణవ సంప్రదాయాలను ఆచార్యులయిన వారెవరూ నూతనంగా ప్రతిష్ఠించలేదు. వాటిలో దేనినీ తగ్గించనూ లేదు. హెచ్చించనూ లేదు. ద్వాపరాంతంలో ఈ పరంపరలు క్షీణించసాగాయి. 'నహి వైష్ణవతా కుత్ర సంప్రదాయ పరం పరా.' ఆచార్యు లయినవారు లుప్తమవుతూన్న ఆ పరంపరలను పునః ప్రచారం మాత్రం చేసారు స్మృతులు, శృతుల అనుగామినులు మాత్రమే - స్మార్త ధర్మం పంచ దేవులలో ఏ ఒక్క దేవునైనా నైష్ఠిక రూపేణా ఆరాధ్యునిగా చేసుకోవాలని ప్రేరణ నిస్తుంది. వైష్ణవ లేదా భాగవత ధర్మం శృతి స్మృతి పురాణ ప్రతిపాదితమైన అనాది ధర్మమే. హిందూ సమాజంలో కళాక్షేత్రంలో వైష్ణవ భగవానుని వరదానాలు అపారంగా ఉన్నాయి. సాహిత్యంలో అయితే సర్వశ్రేష్ఠ మహా పురుషుల వాక్కులు భగవంతుని పావన గాధలతో పరిపూర్ణమై ఉన్నాయి. "రసో వై సః" ఆ రస రూపుని విడనాడితే రసంయొక్క వాస్తవిక పరిపాకం అన్యత్రా ఉండదు కదా!

---

## లక్ష్మీదేవి

శ్యామసుందరుడు సదా లీలామయుడే. గోలోకంలోని తన నిత్య రాసమండలంలో అతడు తన శక్తిని రెండు రూపాలలో ప్రకటించాడు. సమాన వేష, సమాన రూప, సమాన సౌందర్యం, వామాంగం నుండి

వ్యక్తమైన శక్తి చతుర్భుజ రమ కాగా దక్షిణాంగం నుండి వ్యక్తమైన శక్తి ద్విభుజాలు కల రాధా రూపంలో భాసిల్ల సాగింది. ఆ యిద్దరి తుష్టికై తాను కూడ రెండు రూపాలలో సాక్షాత్కరించాడు. చతుర్భుజ నారాయణ రూపంలో రమా వైకుంఠంలో రమతో విరాజిల్లుతూ - ద్విభుజ శ్యామసుందర రూపంతో నిత్య గోలోక విహారిగా భాసిల్ల సాగాడు. దుర్వాస మహర్షి శాపంవల్ల మహేంద్రుని త్రైలోక్య వైభవం నాశనమై పోయింది. దానితో సాక్షాత్తూ లక్ష్మీదేవి బ్రహ్మాండంలోకి విజయం చెయ్యాలి. తద్వారా లోకాలకు శోభాశక్తులు లభించాలి. శ్రీమన్నారాయణ దేవుని ఆదేశానుసారం సాగర మధనం జరుగుతూన్నది. దేవ దానవు లుభయులూ అలసిపోయారు. అద్యాది పురుషుడే ఓ హస్తంతో వాసుకి యొక్క పుచ్ఛ భాగాన్ని, మరో హస్తంతో శిరస్సునూ పట్టుకుని సముద్రాన్ని మధించసాగాడు. క్షీరసాగరం నుండి మహోత్కృష్టులు బహిర్గతం కాసాగాయి. ప్రథమంగా బయలు వెడలింది కాలకూటం. శంకర భగవానుడు దానిని పానం చేసాడు.

అనేక వస్తువుల తరువాత సింధుసుత లక్ష్మీదేవి ప్రకటింపబడింది. అందరి కందరూ ఆమెను కోరసాగారు. ఒకడు ఆసనాన్ని, మరొకడు వస్త్రాన్ని, యింకొకడు అంగ రాగాన్ని ఈయగా కొందరు ఆమెను స్నానం చేయించారు. సర్వులూ మాల్యాభరణాదులను సమర్పించారు. ఆ జగద్ధాత్రి అందరి సేవలనూ స్వీకరించింది. సర్వులూ ఆమె సేవకులే కదా!

వీరు మహా క్షుద్రులు, చంచలురు, అల్ప సత్త్వులు, పరాధీనులు. చేత కమల మాలను గ్రహించి ఆమె తనకు యోగ్యుడైన వరునికోసం బయలుదేరింది. ఇతడు క్రోధి, ఇతడు కురూపి, వీడు అల్పాయువు. ఈతడు మంగళరూపుడు. వీడు భయంకరుడు." దేవ దైత్య గంధర్వ, నాగ, యక్ష, కిన్నర, మానవ ఋషులు - లోక పాలురు, చివరకు సదా

శివ భగవానుడు కూడ ఆమెకు నచ్చలేదు. అందరిలోనూ, ఏదో ఒకటి బాధించే విషయం ఆమెకు గోచరమవుతూన్నది.

త్రిగుణాతీతుడైన ఆ ప్రభువు జగద్రక్షణార్థం సత్వాధిష్ఠాతయై తేశరిల్లుతూన్నాడు. శాస్త్రాలన్నీ అతని గుణాలనే గానం చేస్తూంటాయి. అతని నామగుణ చరిత్రల వర్ణన, కీర్తనలను శేష భగవానుడు సహస్ర ముఖాలతో చేస్తూంటాడు. అనంతకాలంలో కూడ ఆ గుణాలు సమాప్త మయ్యేవి కావు. అఖిల సద్గుణ గణైక ధాముడు సర్వ రూపుడు. సర్వ శివ భగవానుడు కూడ ఆమెకు నచ్చలేదు. అందరిలోనూ, ఏదో ఒకటి బాధించే విషయం ఆమెకు గోచర మవుతూన్నది.

ఈయన నావైపు చూచుటయే లేదు. రెండు చేతులా వరమాలను పట్టుకుని మహాలక్ష్మి చూస్తున్నది. వనమాలి, పద్మ పలాశలోచనుడు అయిన పరమపురుషునివైపు చూడసాగింది. అతడు సాగర మధన కార్యంలో సంలగ్నుడై ఉన్నాడు. అతడు రమాదేవిని చూడనైనా చూడలేదు. ఏకైక సర్వగుణా గారుడు, అనుకూల పురుషుడు యితడు మాత్రమే-కానీ యితనికి యింత నిరపేక్షయా? లక్ష్మిదేవికి అన్య పురుషు లెవరూ కానరావడం లేదు. ఆమె జయమాల వేసింది. శ్రీహరి గళసీమలో - శిరస్సు వంచి అతని సమక్షంలో నిలబడిపోయింది. ఆ దయామయునికి దయ కలిగింది. అతడు తన చిర సహచరికి తన హృదయంలో స్థాన మిచ్చాడు. భగవానుని వక్షః స్థలంలో వామ భాగంపై భాసిల్లే స్వర్ణిమ రోమావళి ఆవర్త మేదయితే ఉన్నదో - దానిని శ్రుతి శ్రీవత్స మంటుంది. అదియే మహాలక్ష్మియొక్క అమరధామము.

మహాలక్ష్మి భగవంతునియందు నిత్య స్థిరయై ఉంటూ, గరుడాసనగా, ఐరావతా రూఢగా, నిత్య కల్యాణ ధామ్నిగా ఉంటుంది.

భగవంతుని విస్మరించి కేవలం ఆమె ఆరాధనయే జరుగునాడు ఆమె "ఉలూక వాహన" అవుతుందని శాస్త్రాలు చెబుతున్నాయి. ఆమె ఆసనం ఉలూక మవుతుంది. ఆమె చంచల అయిపోయింది.

—0—

## శేష భగవానుడు

సహస్ర ఫణధారి. కమల తంతు సమశ్వేతవర్ణుడు, మణి మండిత మౌళి, ఏకమండల ధరుడు, నీల వస్త్రధారీ అయిన భగవానుని ఈ సంరక్షణ విగ్రహం జగదాధారమై ఉంది. సంపూర్ణ విశ్వం శేష భగవానుని ఏకమాత్రఫణంపై ఉంది. ప్రళయ వేళలో అతని పూత్కారాగ్నిలో విశ్వం యావత్తూ శుష్క గోమయ సదృశంగా భస్మమై పోతుంది.

ప్రళయ వేళలో విష్ణు భగవానుడు శేషుని శయ్యపై శయనిస్తాడు. లక్ష్మిదేవి మౌనంగా అతని శ్రీ చరణాలను ఒత్తుతూ ఉంటుంది. శేషుడు తన పూర్వ ఫణంచే అతని నాభి నాళం యొక్క లోక పద్మాన్ని ఉత్తర ఫణంతో ఆ ప్రభు మస్తకాన్ని, దక్షిణ ఫణంతో అతని చరణాలనూ ఆచ్ఛాదితం చేసి ఉంటాడు. అతడు తన పశ్చిమ ఫణాన్ని వివృతం చేసి సర్వేశ్వరునికి వీవెన వీస్తూ ంటాడు. అన్య ఫణాలతో భగవానుని శంఖ, గద, పద్మ, నందక ఖడ్గ, తూణీరద్వయ, ధనుస్సు గరుడాదులను ధారణ చేసి ఉంటాడు.

పాతాళంలోని నాగకన్యలు అనంత భగవానుని, మహా భోగాన్ని, వివిధ ప్రకార సుగంధిత అంగరాగాలతో ఉపలిప్తం చేస్తూంటారు. ముని జనులు ఇష్ట సిద్ధ్యర్థం అతణ్ణి ఆరాధిస్తూంటారు. సనకాదులు అతనినుండి తత్త్వ జ్ఞానాన్ని పొందుతూంటారు. ప్రభువు యొక్క ఈ రూపం ప్రాణ తత్వానికి అధిష్ఠానమై, సర్వ బలాశ్రయమై భాసిల్లుతూంటుంది. అతడే జీవ సర్వస్వానికీ పరమోపదేష్ట అయిన ఆదిగురువు.

# బ్రహ్మ దేవుడు

నేనెక్కడున్నాను? ప్రళయ పయోధి మధ్యంలో ఓ సుమహత్ప్ర కాశమయ అరుణ కమలం వికసించి ఉంది. దాని కర్ణికపై పద్మ వర్ణం కల ఓ బాలుడు కూర్చుని ఉన్నాడు. బాలుడు నలువైపులా చూడ కోరాడు. దానితో అతడు చతుర్ముఖుడయ్యారు. అక్కడ ఆ కమలమూ, సముద్రమూ తప్ప మరేమి లేమి లేవు. తేజః పుంజమైన పద్మం వినా దిశలన్నీ అంధకార మగ్నమై ఉన్నాయి. ఆ బాలుడు కమల నాళంలో ప్రవేశించాడు. కమల మూలాన్ని గ్రహించాలన్నది అతని ఉత్కంఠ.

'తప, తప, తప' సహస్రాల వర్షాలు కమల నాళంలో అధో భాగం వైపు వెళ్ళినా దాని అంతం లభించ లేదు. దానితో బ్రహ్మ దేవుడు వెను దిరిగాడు. అకస్మాత్తుగా అదృశ్యవాణి తపస్సు చేయుమని అతణ్ణి ఆదేశిం చింది. యుగాల కాల పర్యంతం తపస్సుచేసిన మీదట నిజహృదయంలోనే అతడు ఆ కమలనాభుని సందర్శించాడు. సహస్ర ఫణమౌళి - హిమ శ్వేత శేషశయ్యపై పరుండి కృపా పూర్వకంగా తనవైపే చూస్తున్నాడు.

"సృష్టి వర్ధిల్లడం లేదు." బ్రహ్మదేవుని స్వాభావిక రుచి సృష్టి కర్మలో ఉంది. అతడు నిర్విరామంగా మనసా మానసిక సృష్టి చేస్తు న్నాడు. మానసిక సృష్టి ప్రాణులు కల్పాంత పర్యంతం అమరులు కాగలిగారు. అయినా వారి ప్రవృత్తి సృష్టిలో లగ్నం కాలేదు - చిట్ట చివరకు బ్రహ్మ భగవానుడు తన దక్షిణ భాగం నుండి మనువును, వామ భాగం నుండి శతరూపనూ ప్రభవింపజేసాడు. ఆ జంట సృష్టిని వర్ధిల జేయడంలో సంలగ్నమైనది. మనుపుత్రి అయిన దేవహూతి కర్దమ ఋషిని వివాహం చేసుకుంది. ఈ రీతిగా మానసిక సృష్టికి కూడ క్రమంగా సహయోగం లభించింది.

బ్రహ్మదేవుడు అసురులకు ఉపాస్యు డయ్యాడు. సృష్టి కర్మ యందు సంలగ్నుడై యుండడంవల్ల అతడు కఠోర తపస్సు చేసిన మీద టనే సంతుష్టు డవుతాడు. ఇంద్ర, విరోచను లిద్దరూ బ్రహ్మదేవుని వల్లనే తత్త్వ జ్ఞానాన్ని పొందారు. సృష్టిలో సామంజస్య సంస్థాపనార్థం అసురు లచే పరాజితులైన దేవతలను సంరక్షించ అనేక పర్యాయాలు బ్రహ్మ దేవుడు శ్రీమన్నారాయణమూర్తిని ప్రార్థించవలసి వచ్చింది. పృథు విశ్వామిత్రులవలె సమర్థు లయిన వారెవరైనా సృష్టిలో వ్యతిక్రమణచేస్తే వారికి నచ్చచెప్పి అతడు రావలసి వస్తుంది. హంస వాహనుడైన ఆ ప్రభువు సృష్టి విషయంలో నిత్య చింతన శీలుడై ఉంటాడు. అతని చరిత్రలు పురాణాలలో అత్యధికంగా ఉన్నాయి. సర్వ కార్యోత్పాదనంకు అధిష్ఠాత అతడే.

—0—

# సరస్వతీదేవి

శ్వేత పద్మాసీనయై, శుభ్రహంస వాహనయై, తుషార ధవళ కాంతితో, శుభ్ర వస్త్ర ధారిణియై, స్ఫటిక మాలను ధరించి, వీణామండిత పాణియై, శ్రుతి హస్తయైన భారతీదేవి ప్రసన్నురాలగును గాక! ఆమె దయవల్లనే మానవమాత్రులలో కళ విద్య జ్ఞాన ప్రతిభలు ప్రకాశిస్తాయి. సర్వ విద్యాధిష్ఠాత్రి ఆమెయే. యశస్సు ఆమె యొక్క ధవళాంగ జ్యోత్స్నయే. ఆమె సత్త్వరూపిణి, శ్రుతి రూపిణి, ఆనంద రూపిణి. విశ్వంలో సుఖ సౌందర్యాలను ఆమెయే సృజిస్తుంది.

అనాది శక్తియైన ఆమె బ్రహ్మ కార్య సహయోగినియై విరాజిల్లు తూంటుంది. ఆమె కృపవల్లనే ప్రాణులు కార్యార్థం జ్ఞానాన్ని పొందు తూంటారు. ఆమె కళాత్మకమైన స్వర్శ, శురూపిణి పరమ సుందరునిగా

మార్చివేస్తుంది. ఆ దేవి హంసవాహిని. సద సద్వివేకమే ఆమె వాస్తవిక ప్రసాదము. భారతావనిలో ఆమె ఉపాసన అనాదిగా జరుగుతూన్నది. కాళిదాస మహాకవి ఆమెను ప్రసన్నను చేసుకున్నాడు. ప్రతీ కవీ ఆమె పావన చరణాలను స్మరించియే తమ కావ్య రచనను కొనసాగించడం యిక్కడి సనాతన సంప్రదాయమై ఉన్నది.

ప్రతిభా సంబంధమైన ఆమె చరిత్రలు సర్వత్రా ప్రత్యక్షమే. సమస్త వాఙ్మయమూ, సంపూర్ణ కళలూ, విజ్ఞానమూ - ఆమె వరదానమే. మానవమాత్రులు ఆ దేవియొక్క అహైతుక కృపా ప్రాప్త శక్తిని దురుపయోగం చేసుకుని తనను తామే నాశనం చేసుకుంటున్నారు. ఆమెకు కూడ దుఃఖం కలిగిస్తూన్నారు. సరస్వతీ దేవియొక్క వరదానం సదుపయోగం కావాలంటే మన జ్ఞానం, ప్రతిభ, ఆలోచనా శక్త్యాదులను భగవంతునియందు లగ్నం చెయ్యగలగాలి. నాడే ఆ వరదానం సఫలమవుతుంది. మానవుడు కృతార్థుడవుతాడు. భగవతి ప్రసన్నురాలవుతుంది.

భారతీయ ప్రాచీన కళ విశేషంగా దేవాలయాలలో అభివ్యక్తమై ఉన్నది. పాశ్చాత్య విద్వాంసుల ఈ అభిప్రాయం వాస్తవమైనదే. భారతం - నశ్వర మానవుని నశ్వర అర్థహీన కృత్యాలతో వ్యర్థంగా, స్థిరంగా ఉంచాలని మనవారు ప్రయత్నించలేదు. భారతదేశంపై సరస్వతీ మాతకు సదా సముజ్జ్వల కృప ఉంటూనే వచ్చింది. అమృత పుత్రుడైన మానవునకు ఆమె నిత్యం అమరత్వ మార్గాన్ని చూపుతూనే వచ్చింది. మానవుడు ఆ నిత్య తత్వాన్ని తన క్రియకు మార్గంగా నిర్దేశించుకున్నాడు. అక్కడ క్రియ నాశనమైనా శాశ్వతంగా ఉండిపోతుంది. కళ చింతనమైన ఆ జ్యోతిర్మయునితో కలసి ధన్యమవుతుంది. అది స్థూల జగత్తులో ఉండకపోయినా తన ఉద్గమాన్ని నిత్య జగత్తులోకి చేర్చడంలో సఫలత్వాన్ని

పొందుతుంది. సరస్వతీ దేవియొక్క దివ్య రూపాన్ని గ్రహించజాలక ఆమె మంజుల ప్రకాశ క్షుద్రాంశలో భ్రాంతులైనవారు ఆ ప్రకాశాన్ని దురుపయోగం చేసుకుంటున్నారు. అట్టివారు ఆ ప్రకాశంలో - నీచ ఘోర అతలాంధకారంలోకి దూకుతూన్నారు.

శారదాదేవి ఆలయా లున్నాయి. ఉపాసనా పద్ధతు లున్నాయి. మహాకవుల, విద్వాంసుల ఇతిహాసాలలో ఆమె చారు చరిత్రలూ ఉన్నాయి. యశస్సు ఆమె. ఆమె కృపా సంబంధమైన ఉచ్ఛిష్టమే. పరమ తత్వాన్ని పొందడమే ఫలము. ఈ ఫలం కోసమే శ్రుతులు ఆ వాగ్దేవిని స్తుతిస్తూన్నాయి.

## మత్స్య భగవానుడు

బ్రహ్మదేవుడు తన పగటి కార్యాలవల్ల శ్రాంతుడై యోగ నిద్రను ఆశ్రయించుకున్నాడు. శ్రుతులు సహజమైన అలస భావంతో అతని ముఖ కమలం నుండి బహిర్గత మయ్యాయి. శ్రుతి స్వరూపమైన అతని ముఖం నుండి నిద్రలో మరేమి బహిర్గత మవుతాయి? దితి పుత్రుడైన హయ గ్రీవ దానవుడు వాటిని స్మరించాడు. ఒక్క అసురుడూ శ్రుతుల నుద్దోచ్చారణ చేయలేదు. వాటి అర్థాలను గ్రహించనూ లేదు. అతడు తన మలినబుద్ధితో ఆ శ్రుతులను మలినం చెయ్యసాగాడు. శ్రుతులను ఉద్ధరించడానికీ, వాటి పరంపరను విశుద్ధంగా ఉంచడానికీ విష్ణు భగవానుడు మత్స్యరూపాన్ని ధరించాడు.

భువన భాస్కరుడైన వివస్వంతుని కుమారుడైన సత్యవ్రత రాజర్షి జలాలను మాత్రం పానంచేసి ఘోర తపస్సంలగ్నుడై పోయాడు.

ప్రాతః స్నానంచేసి కృత మాలానదిలో తర్పణాల నీయ అతడు అంజలిని ఎత్తాడు. స్వర్ణ వర్ణం కల ఓ చిన్న చేప అతని దోసిలి లోకి వచ్చింది. రాజర్షి అంజలిని విసర్జితం చేసాడు.

'ఇక్కడ మా చిన్న చేపలను కబళించడానికి సిద్ధంగా అనేక జంతువు లున్నాయి. వాటికి భయపడి నేను మీ శరణు వేడాను.' అంటూ ఆ చేపపిల్ల పలుకుతూండగానే ఆ రాజర్షి దానిని తీసి తన కమండలంలో వేసాడు.

'నేను మీ శరణు వేడాను. నాకు మీరు సౌకర్యం కలిగించవలసిన బాధ్యత ఉన్నది. ఇక్కడ నేను కదలకలేకపోతున్నాను.' ఆశ్రమం చేరుతూండగానే ఆ చేపపిల్ల మరల పలికింది. కమండలంలో అది కదలడం చాల కష్టమైపోయింది. క్రమంగా దానిని పెద్ద పాత్ర, కుండం, సరోవరం, సరితలలోకి చేర్చడం జరిగింది. కొన్ని ముహూర్తాల కాలంలోనే ఆ యా స్థానా లన్నిటిని అది అధిగమించి పెరిగిపోవడంతో చివరకు దానిని సముద్రం లోకి వదలడం జరిగింది.

"స్వామీ! నిశ్చయంగా నువ్వు సర్వేశ్వరుడవే. నాపై దయచూపి నీ అవతార ప్రయోజన కారణాన్ని వివరి చెదవు గాక! సాగరంలో తనకు మకరాది క్రూర జంతువులవల్ల భీతి ఉన్నదని ఆ మహా మత్స్యం అనగా రాజర్షి ఆ మత్స్యావతారునితో పలికాడు. ఎక్కడయినా ఏ జల జంతువైన అంత శీఘ్రంగా పెరిగిపోగలదా? మత్స్య భగవానుడు - నాటికి ఏడవనాడు ప్రళయం రానున్నదని చెప్పాడు. భగవదాదేశానుసారం రాజర్షి ఓ మహా విశాల నౌకను తయారు చేయించాడు. అందులో సమస్త వనస్పతి బీజాలనూ, ప్రాణుల జంటను సురక్షితంగా ఉంచాడు. సప్తమ దివసాన చతుర్ది శలనుండీ సాగరం పెరిగిపోయి - పృథ్విని ప్లావితం చేసింది. అదే సమయంలో

సప్తర్షులూ వచ్చి నౌకలో కూర్చున్నారు. ప్రబల పవనాలకు నౌక చంచలమైపోయ్యింది. అదే సమయంలో ఏక శృంగం కల అయుత యోజనమైన స్వర్ణోజ్వల మత్స్య భగవానుడు ప్రళయ సాగరంలో సాక్షాత్కరించాడు. వాసుకి నాగరాజు అదినుండీ నౌకలోనే విరాజిల్లుతూన్నాడు. నౌక ఆ మహా సర్ప రజ్జువుతో మత్స్య శృంగానికి బంధించబడింది.

భూర్భువాది లోకాలన్నీ జలమయమై పోయాయి. అంధకారంలో సాగరోత్తుంగ తరంగాల మధ్య మత్స్య భగవానుడు విహరిస్తున్నాడు. నౌకలో ఋషులు తేజః ప్రకాశం కలిగి ఉన్నారు. రాజర్షి ప్రశ్నించగా మత్స్య భగవానుడు బదులు పలికాడు మత్స్య భగవానుని ఆ దివ్యోపదేశాలను వేదవ్యాస భగవానుడు మత్స్య పురాణంలో సంకలితం చేసాడు. ప్రళయ కాలం వ్యతీతమైపోయింది. సముద్రం ఏర్పడింది. భగవదాదేశానుసారం సత్యవ్రత రాజర్షి హిమాలయాలలోని ఓ శృంగానికి నౌకను బంధించాడు. ఇప్పటికీ ఆ శృంగం నౌకా బంధన శృంగం' అన్న పేరుతో ఖ్యాతిలో ఉంది. సత్యవ్రత రాజర్షి ఈ మన్వంతరానికి వైవస్వతమనువై యున్నాడు. మత్స్య భగవానుడు హయగ్రీయ దానవుణ్ణి అంతం చేసాడు. కారణం? సృష్టి కాలంలో శృతులు అసురుల సమీపంలో ఉండడం శ్రేయస్కరం కాదు.

యహూదీయుల గ్రంథంలో, బైబిల్‌లో, ఖురాన్‌లో కూడ ఈ జలప్రళయ, నౌకారోహణ గాథ ప్రకారాంతరంలో వర్ణింపబడి ఉంది. చైనాలోను, ప్రాచీన ఆస్ట్రేలియా, అమెరికా వాసులలోను ఈ చరిత్ర ప్రసిద్ధమై ఉంది. ఆ యా స్థానాలలో ఈ గాథ స్వల్పాంతరంలో లభిస్తుంది. సర్వత్రా ఈ గాథ లభించడం జరుగుతూన్నది. ఈ జాతులన్నీ భారత దేశం నుండి వెళ్లిన మనుసంతతియే. దేశ కాల ప్రభావం వల్ల కథలో

పరివర్తనం స్వాభావికమే. మత్స్య భగవానుడు విశ్వ సంస్కృతియొక్క రక్షకుడై ఉన్నాడు.

శ్లో॥ ప్రళయ పయసి ధాతుః సుప్త శక్తేర్ముఖేభ్యః
శ్రుతిగణమపనీతం ప్రత్యుపాదత్త హత్వా
దితిజ మకథయత్ యో౽బ్రహ్మ సత్యవ్రతానాం
తమహ మఖిల హేతుం జిహ్మమీనం నతో౽స్మి॥

—0—

## కచ్ఛప భగవానుడు

అనర్థాల కారణంగానే అహంకారమూ, మహాజనులను ఉపేక్షించడమూ జరుగుతూ ఉంటుంది. దుర్వాస మహర్షి ప్రసన్నంగా ఉన్నాడు. ఆయన ఐరావతారూఢుడై పురోగమిస్తూన్న మహేంద్రునికి దివ్య పుష్పమాల ఇచ్చాడు. మహేంద్రుడు దానిని గజరాజు మస్తకంపైకి విసిరాడు. ఐరావతం తొండంతో దానిని ఎత్తి క్రింద పడవేసి కాలితో నలిపివేసింది. 'నీ ఐశ్వర్యం నాశనమైపోవును గాక!' తన ప్రసాదాన్ని అవమానించడం చూసిన మహర్షి శపించి వెళ్లిపోయాడు.

మహర్షి శాపగ్రస్తులై శ్రీహీనులైన దేవత లెక్కడ? శుక్రాచార్యునియందు శ్రద్ధాళువై, సేవకుడైన దైత్యరాజగు బలి ఎక్కడ? పరస్పర యుద్ధంలో దేవతలు ఓడిపోయారు. స్వర్గం అసురులకు క్రీడోద్యానమయింది. బలిచక్రవర్తి త్రిలోకాధిపతి అయ్యాడు. పాపం దేవతలింకేమి చేస్తారు? వారు బ్రహ్మదేవుని శరణు వేడారు. సర్వులూ కలిసి శేషశాయిని ప్రార్థించారు.

"మీ రందరూ దైత్యులతో సంధి చేసుకోండి. ఓషధుల నన్నిటినీ క్షీరసాగరంలో పడవేసి దానిని మథించండి. మందరాద్రిని కవ్వంగానూ,

వాసుకుని రజ్జువుగానూ చేసుకోండి. ఈ కార్యం దేవత లొక్కరివల్ల కాదు. ఆదిలో హాలాహలం వెలువడుతుంది. దానికి భయపడనవసరంలేదు. వస్తువులయందు లోభం కలిగి కలహించకండి. అంతమందు జరామృత్యు హారిణి అయిన అమృతం వెలువడుతుంది." సాక్షాత్కరించి శ్రీహరి భగవానుడు ఉపాయం చెప్పాడు.

మహేంద్రుడు దైత్యరాజు దగ్గరకు వెళ్లాడు. కుశల సమాచారా నంతరం బంధుత్వాన్ని స్మరింపజేసాడు. అమృత లోభాననితో సంధి కుదిరింది. సురాసురు లుభయులూ కలిసి మందరాద్రిని పెకలించారు. పర్వతం అధిక దూరం రాకుండానే పడిపోయింది. అనేకులు దానిక్రింద పడి నలిగిపోయారు. చిట్టచివరకు స్మరించగా ఆ భక్త భయహారి అయిన శ్రీహరి ప్రత్యక్ష మయ్యాడు. ఓ చేతిలో మందరాద్రిని ఎత్తి గరుడనిపై దానిని ఉంచాడు.

పర్వతం క్షీరాబ్ధి తీరానికి చేర్చబడింది. సముద్రంలో పడవేయగా అది మునిగిపోసాగింది. దానిని సంభాళించడంలో దేవ దానవులందరూ అసమర్థులైపోయారు చిట్ట చివరకు భగవానుడు మహా విశాల కచ్ఛప రూపాన్ని ధరించి మందరాద్రిని వీపుపై ధరించాడు. అతని వీపుపై స్థిరంగా నిలచిన పర్వతంతో మంథనకార్యం కొనసాగింది.

మరోగాథ యిలా ఉంది. ప్రళయ వేళలో భగవానుడు శేషశయ్యపై యోగనిద్రా పరవశుడై యున్నాడు. అతని శరీరం నుండి ఆద్యాశక్తి ప్రాదుర్భవించింది. ఆమెనుండియే ఈ బ్రహ్మాండాంతర్గతులయిన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ప్రాదుర్భవించారు. శక్తి శవరూపంలో బ్రహ్మను చేరగా బ్రహ్మ ఆమెను నాలుగువైపులనుండి చూసాడు. ఫలితంగా చతుర్ముఖుడైపోయాడు. విష్ణు వామెను దూరం నుండియే త్రిప్పి పంపివేసాడు. గత పర్యాయాలు శరీరాలు మారగా శివు డామెను స్వీకరించాడు.

శక్తి స్థిరురాలయింది. కానీ బ్రహ్మ సృష్టి చేయలేకపోయాడు. పృథ్వి లేదుకదా. విష్ణు భగవానుడు కర్ణములనుండి దైత్యు లిద్దరు ఉద్భవించారు. వారిద్దరూ క్రుద్ధులై బ్రహ్మపై దండెత్తారు. శ్రీహరి భగవానుడు వారిద్దరినీ అంతం చేసాడు. ఆ దైత్యు లిద్దరి మేదస్సుతో మేదిని - పృథ్వి ఏర్పడింది. వారి అస్థులు పర్వతా లయ్యాయి. పృథ్విని స్థిరంగా ఉంచడం కోసం భగవానుడు కచ్ఛప రూపాన్ని దాల్చాడు.

భగవంతుని అవతారాలు నిత్యాలు. ఆ ప్రభువే పృథ్విని ధారణచేసి ఉంటాడు. అతడే మందరాద్రిని ధారణచేసి అమృత మంథనహేతు వయ్యాడు అతడే మానవుల ధృతిగా ఉంటాడు. వాడే మానవులు అక్షయ ధామ పథంలో స్థిరులు కాగలుగుతారు. సర్వులకూ ఆధారు డతడే.

శ్లో॥ పృష్ఠే భ్రామ్యద మందరగిరి గ్రావాగ్ర కండూయనా
నిద్రాళోః కమఠాకృతే ర్భగవతః శ్వాసానిలాః పాంతువః.
యత్సంస్కార కళానువర్తన వశాద్ వేలానిభేనాంభసాం
మాతా యాతమతంద్రితం జలనిధేర్నాద్యాపి విశ్రామ్యతి.

—0—

## వరాహ భగవానుడు

"దేవా! మాకు స్థాన నిర్దేశం చెయ్యి! స్వాయంభువ మనువు బ్రహ్మదేవుని ప్రార్థించాడు. నల్దిశలా మహా ప్రళయ సాగర తరంగాలు మిట్టికెగిసి పడుతూన్నాయి. లోకమూలమైన కమలంపై ఆసీనుడై బ్రహ్మదేవుడు మానసిక సృష్టిని అభివ్యక్తం చేస్తున్నాడు. మనువుకు సృష్టికై ఆజ్ఞ లభించింది. మానవ సృష్ట్యర్థం స్థూల స్థానం కావాలి.

పృథ్వీ జలాల మునిగిపోయింది. 'ఆ సర్వేశ్వరుడే' దీనిని ఉద్ధరించాలి. పృథ్వి రసాతలంలో ఉందని బ్రహ్మదేవుడు గమనించాడు. వెంటనే ధ్యానమగ్నుడై పోయాడు. అకస్మాత్తుగా అతనికి తుమ్ము వచ్చింది. దాని నుండి అంగుష్ఠ మాత్ర ప్రమాణంలో ఓ మహోజ్వల వరాహ శిశువు నాసిక నుండి అవతరించి ఆకాశంలో నిలచింది.

'ఇదేమిటి' ఋషులతో సహా బ్రహ్మదేవుడు ఆశ్చర్యంగా చూస్తున్నాడు. వరాహం క్షణకాలంలో ఏనుగంత అయిపోయింది. అది వర్ధిల్లుతూనే యున్నది.' ఘనగర్జనా సదృశంగా గుర్ గుర్ శబ్దం వచ్చింది. వరాహం దవడలను విదిలిస్తూనే సముద్రంలోకి ప్రవేశించింది.

మీకు విష్ణువు జాడ ఏమైనా తెలిసిందా? ఆ రూపం కజ్జల పర్వత సమంగా ఉంది. మహా భారం కల సువర్ణ గదను గైకొని దితి కనిష్ఠ పుత్రుడైన హిరణ్యాక్షుడు నారద దేవర్షిని ప్రశ్నించాడు. వాడు వరుణ దేవుణ్ణి యుద్ధానికి పిలచాడు. దేవతలు వాని హుంకార శ్రవణ మాత్రంచే భీతిచెంది స్వర్గం నుండి పారిపోయారు. సాగరుడు వాని క్రీడలకు చీత్కరించాడు. తనతో యుద్ధం చేయగలవా రెవరైనా సరే వానికి కావాలి. యోధులను వాని బలం సర్వదా ఆహ్వానించ గోరుతూన్నది యుద్ధం చేయనిదే వానికి శాంతిలేదు. తాను వృద్ధుడనై పోయానని వరుణుడు కూడ చెప్పాడు, అతడే ఆ దానవుణ్ణి విష్ణుదేవుని దగ్గరకు పంపాడు.

'ఆ శ్రీహరియే శ్వేతవరాహ రూపధారియై ఈ సముద్రంలోకే తిన్నగా వెళ్లిపోతున్నాడు. నువ్వు త్వరపడగలిగితే అతణ్ణిపట్టుకోగలవు.' అన్నాడు దేవర్షి దైత్యునితో శ్రీహరి పార్షదు లయిన జయ విజయులు సనకాదులను వైకుంఠ ప్రవేశ సమయంలో వారించారు. 'అసురులు కండు' అని ఋషులు శపించారు. వారే యిప్పుడు దితి గర్భం నుండి ఆవిర్భ

వించారు. వారిలో యితడొకడు. దేవర్షికి దయ కలిగింది. భగవంతుని చేతులలో అంతమై వీడు ద్వితీయ జన్మనెత్తాలి. మూడు జన్మలలోనే స్వ స్వరూపాలను పొంది స్వస్థానం చేరుకుంటారు. ఈ జన్మనుండి ఎంత త్వరగా విముక్తు లయితే అంత మంచిది.

'అరే నువ్వు దీనిని ఎక్కడకు తీసుకుపోతున్నావు? సృష్టికర్త దీనిని మా రసాతల వాసులకై పంపాడు. దైత్యుడు పాతాళం చేరాడు. వరాహ భగవానుడు పృథ్విని తన కోరలపైకి ఎత్తుకున్నాడు. దైత్యుడు వివాదం చెయ్యాలి కదా! భగవానుడు వాడిని లెక్కచెయ్యలేదు. వాడి మాటలు విననేలేదు. అతడు పృధ్విని పైకి తీసుకు వచ్చేసాడు. 'నువ్వు దీనిని విడిచిపెట్టు. లేకుంటే నిన్ను అంతం చేస్తాను.

"సరే! నీ యిష్టానుసారం చేసుకో" అనగానే ఆ దైత్యుడు వరాహ మూర్తిని వెంబడి చాడు. భగవానుడు భూమినిపైన స్థాపించి దైత్యుని రెచ్చగొట్టాడు. ఇద్దరి మధ్యా ఘోర సంగ్రామం జరిగింది. చిట్ట చివరకు దైత్యుడు అంతమైపోయాడు. ఈ శ్వేత వరాహ కల్ప సృష్టి – పృథ్వి యొక్క ఆ పునః ప్రతిష్ఠానంతరమే జరిగింది.

---

## నృసింహ భగవానుడు

భూమిని ఉద్ధరించే సమయంలో భగవానుడు వరాహరూపధారియై హిరణ్యాక్షుని వధించాడు. దానితో అతని అగ్రజుడైన హిరణ్యకశిపుడు మహా క్రుద్ధుడై తాను అజేయుడవాలని సంకల్పించాడు. చిరకాల పర్యంతం జలాలు కూడ స్వీకరించకుండ స్థిరుడై మహా తపస్సు చేసాడు. బ్రహ్మదేవుడు ప్రసన్నుడవడంతో ఆ దైత్యునికి వరం లభించింది. అతడు స్వర్గాన్ని

స్వాధీనం చేసుకున్నాడు. లోకపాలురను తన్ని తరిమి వేసాడు. స్వయం సంపూర్ణ లోకాధిపతి అయ్యాడు దేవతలు నిరుపాయులై పోయారు. ఏ విధంగాను వారు అసురులను పరాజితులను చేయలేక పోతూన్నారు.

"నాయనా! నీకు సర్వాధిక ప్రియమయినదేది?" అని దైత్యరాజు ఓ నాడు తన నలుగురు కుమారులలో అందరికన్న చిన్నవాడైన ప్రహ్లాదుణ్ణి అడిగాడు. ఈ మిధ్యా భోగాలను విడనాడి వనాలలో శ్రీహరి భజన చేసుకోవాలని ఉంది' ప్రహ్లాద కుమారుడు స్పష్టంగా బదులు పలికాడు. దైత్య రాజు తపస్సు చేసుకుంటూండగా దేవతలు దైత్యులపై దండెత్తారు. తత్సమయంలో అసురులు పారిపోయారు. దేవర్షి వారించకుంటే దైత్య రాజ పత్ని అయిన కయాధూను ఇంద్రుడు బంధించి తీసుకు పోయేవాడే. దేవర్షి కయాధూకు స్వాశ్రమంలో ఆశ్రయ మిచ్చాడు. తత్సమయంలో ప్రహ్లాదుడు గర్భంలో ఉన్నాడు. నాటి నుండియే అతనిపై దేవర్షి ఉపదేశ ప్రభావం పడింది.

'వీడికి మీరు సక్రమంగా ఉపదేశించండి' అంటూ దైత్య రాజు పుత్రుని శుక్రాచార్య నందనులైన చండా మార్కులకు వప్పగించాడు. గురువులిద్దరూ ప్రయత్నించారు. ప్రతిభావంతుడైన బాలుడు సమగ్రరూపేణా ధర్మార్ధ కామశాస్త్ర విద్యలను అభ్యసించాడు. కానీ తండ్రి వచ్చి అతణ్ణి పునః ప్రశ్నించడంతో అతడు శ్రవణ, కీర్తన, స్మరణ, పాద సేవన, అర్చన, వందన, దాస్య సఖ్య, ఆత్మ నివేదనరూపమైన నవవిధ భక్తులే శ్రేష్ఠమైన వన్నాడు.

"వీణ్ణి అంతం చెయ్యండి — వీడు నా శత్రు పక్షపాతి." క్రుద్ధుడైన దైత్యరాజు అనుచరులను ఆజ్ఞాపించాడు. అసురులు ప్రహ్లాదుని ఛేదించారు. బల్లెములు వంగిపోయాయి. కానీ ఆ కోమల శిశువు మాత్రం అక్షతంగానే

ఉండి పోయాడు. దైత్యులు ఉలిక్కి పడ్డారు. ప్రహ్లాదునకు విష మీయ బడగా అది అతణ్ణి పాలిట అమృతమై పోయింది. అతని మీదకు సర్పాలు ప్రయోగించబడ్డాయి. మత్త గజరాజు అతని లేవనెత్తి మస్తకంపై ఉంచు కుంది. పర్వతం మీది నుండి క్రిందకు పడవేయగా అతడు శయ్య నుండి లేచిన వాని వలె లేచి కూర్చున్నాడు. పాషాణంపై ఉంచి బంధించి అతణ్ణి సముద్రంలో పారవేయగా అతడు రెండు క్షణాలు దాటకుండానే తీరం చేరు కునే వాడు. భయంకరాగ్ని జ్వాలలు అతనికి అత్యంత శీతలంగా కనిపించేవి. మంత్ర బలంతో గురుపుత్రులు ప్రహ్లాదుని హత మార్చ ప్రయోగించగా కృత్య గురు పుత్రులనే ప్రాణహీనులను చేసింది. భగవంతుణ్ణి ప్రార్థించి ప్రహ్లాదుడే వారిని పునర్జీవితులను చేసాడు. అంతంలో గురు పుత్రులు అతణ్ని వరుణ పాశ బంధితుని చేసి చదివించ తీసుకుపోయారు. అక్కడ ప్రహ్లాదుడు రాక్షసు లందరికీ భగవద్భక్తిని గురించి ఉపదేశించ సాగాడు. భయ భీతు లయిన గురుపుత్రులు దైత్యేంద్రుని సమీపించి "మీ కుమా రుడు విద్యార్థు లందరకూ తన పాఠాలనే చెబుతూన్నాడు." అన్నాడు.

"ప్రహ్లాదా! నువ్వు ఎవరి బలాన్ని ఆశ్రయించి నన్ను అనాదరణ చేస్తున్నావు?" హిరణ్య కశిపుడు ప్రహ్లాదుని స్వయంగా బంధించి ఖడ్గం ఎత్తాడు

"ఏ బలం మీలోనూ సర్వ చరాచర జగత్తులోనూ ఉన్నదో? అదే నాకూ ఆశ్రయమై ఉంది." ప్రహ్లాదుడు నిర్భయంగా అన్నాడు "అత డెక్కడున్నాడు?" — "నాలో, మీలో, ఖడ్గంలో ఉన్నాడు.

"సర్వత్రానా? ఈ స్తంభంలోనూ కూడా ఉన్నాడా?

"సర్వత్రా — ఈ స్తంభంలోనూ ఉన్నాడు."

"నిశ్చయంగానా?" అంటూ దైత్యుడు ఆ స్థభాన్ని ఓ తన్ను తన్నాడు. అతడూ, సర్వలోకాలూ కూడ ఉలిక్కి పడ్డాయి. స్థంభం నుండి మహా భయంకర శబ్దం వెలువడింది. క్షణకాలానంతరం దైత్యుడు చూడగా శరీర మంతా మానవునిదిగాను, ముఖం మాత్రం సింహానిదిగాను ఉన్న భయంకర రూపం కనిపించింది. నఖ, దంత, ప్రజ్వలిత నేత్రాలూ కాంచన కేసరాలు కల భీషణాకారం, ఆ స్థంభం నుండి బహిర్గతమైనది. దైత్యానుచరులు అతని మీదికి దూకి కొందరు హతమైపోగా శేషించిన వారు పారిపోయారు. హిరణ్యకశిపుని నారసింహమూర్తి పట్టుకున్నాడు.

"నాకు బ్రహ్మదేవుడు వరమిచ్చాడు." విలవిల లాడుతూ ఆ దానవుడు అరుస్తున్నాడు. 'పగలు కానీ రాత్రి కానీ చావను. దేవదానవ మానవ పశ్వాదులు నన్ను అంతం చెయ్య జాలవు. భవనం లేదా బాహ్యంలో నాకు మరణం లేదు. శస్త్రాలన్నీ నాపై వ్యర్థమై పోతాయి. పృథివ్యాకాశ జలాదులలో ఎక్కడైనా సరే — నేను అవధ్యుడనే."

ఇది సంధ్యా కాలం — నన్ను చూడు. నేనెవడినో? ఇది ద్వార గేహం, నఖాలతో, నా తొడలపై నువ్వు పడి ఉన్నావు." అంటూ అట్టహాసం చేస్తూ భగవానుడు తన వాడి గోళ్ళతో హిరణ్య కశిపుని విదీర్ణం చేసి వేసాడు.

ఆ మహోగ్రరూపాన్ని తిలకించి అమరులు హడలి పోయారు. బ్రహ్మదేవుడు నిశ్శబ్దంగా ఉన్నాడు. కానీ ప్రహ్లాదుడు—అతడు ప్రభువు—ప్రాప్త పుత్రుడు — అతడు స్తుతించాడు. నృసింహ భగవానుడు అతణ్ణి ఒడిలోకి తీసుకుని కూర్చోబెట్టుకున్నాడు. స్నేహంతో అతనిని నాకసాగాడు. ప్రహ్లాదుడు దైత్యపతి అయ్యాడు.

—0—

# వామన భగవానుడు

శ్రీహరి కృపకు పాత్రుడైనవాడే వటుడు. అతని దయవల్లనే దేవతలు అమృతాన్ని పానం చేసారు. అతని దయవల్లనే వారు అసురులపై విజయాన్ని సాధించారు. పరాజితులయిన అసురులు మృతులనూ, ఆహతులనూ గైకొని అస్తాచలానికి వెళ్ళిపోయారు. అసురేశుడైన బలి ఇంద్రుని వజ్రం వల్ల హతమైపోయాడు. శుక్రాచార్యుడు తన సంజీవనీ విద్యా బలంతో బలినీ, యితరేతరాసురులనూ పునర్జీవితులను చేసి స్వస్థచిత్తులను చేసాడు. గురు కృప వల్ల బలి పునర్జీవితుడైనాడు. అతడు త్రికరణ శుద్ధ్యా ఆచార్య సేవలో సంలగ్నమై పోయాడు శుక్రుడు ప్రసన్నుడై యజ్ఞం చేయించాడు. అగ్ని నుండి దివ్య రథ, అక్షయ త్రాణ, అభేద్య కవచాలు వెలువడ్డాయి.

అసురీ సైన్యాలు అమరావతిపై దండెత్తాయి. వాటిని చూడగానే తమ సైన్యాలు ఎదుర్కొనలేవని మహేంద్రుడు గ్రహించేసాడు. బలి బ్రహ్మతేజంతో పోషింప బడుతూన్నారు. దేవ గురువు యొక్క ఆదేశానుసారం దేవతలు స్వర్గాన్ని విడనాడి పలాయనం చిత్తగించారు. అమరథామం రాక్షస రాజధాని అయింది. శుక్రాచార్యుడు బలి స్వర్గాధిపత్యం స్థిరంగా ఉండడానికి అశ్వమేధ యాగం ప్రారంభం చేసాడు. శతాశ్వమేధాలు చేసి బలి నియమ సమ్మతంగా ఇంద్రుడయ్యాడు. ఇక అతనిని తొలగించ గలవారెవరున్నారు?

"స్వామీ! నా బిడ్డలు వ్యర్థంగా, దీనంగా తిరుగుతూన్నారు. దేవమాత అదితి అత్యంత దుఃఖితమై ఉంది. తన పతి అయిన కశ్యప మహర్షిని ఆమె ప్రార్థించింది. కశ్యప మహర్షికి తెలిసిన ఉపాయం ఒకటే

ఒకటి. భగవంతుని శరణు వేడడం. ఆ సర్వాత్ముని ఆరాధించడం. అదితి ఫాల్గుణ శుక్ల పక్షంలో ద్వాదశ దినాలు పయో వ్రతం చేసి భగవంతుని ఆరాధన చేసింది. ప్రభువు సాక్షాత్కరించాడు. అదితికి వరదానం లభించింది. ఆమె గర్భం నుండియే భగవాను డవతరించాడు. శంఖ చక్ర గదా పద్మధారి చతుర్భుజ పురుషుడు అదితి గర్భం నుండి ప్రాదుర్భవించాడు. తక్షణమే వామన బ్రహ్మచారి రూపాన్ని ధరించాడు. కశ్యప మహర్షి ఋషులతో కలిసి అతనికి ఉపనయన సంస్కారం చేసాడు. పిత్రాదేశాన్ని పొంది వామన భగవానుడు బలియాగ శాలకు బయలు దేరాడు.

నర్మదా నదికి ఉత్తర తీరంలో బలి చక్రవర్తి అశ్వమేధయాగ దీక్షితు డయ్యాడు. ఇది అతని అంతిమ అశ్వమేధయాగము. ఛత్ర, పలాశ, దండ, కమండల ధారియై, అగ్ని సమ తేజస్వియైన వామన బ్రహ్మచారి అక్కడకు వచ్చాడు. బలి, శుక్రాచార్యులు, ఋషి గణాలు అందరి కందరూ ఆ తేజస్సుచే అభిభూతులై తమ అగ్నులతో సహా లేచి నిలచారు, బలి — వామన దేవుని చరణ ప్రక్షాళన చేసి, పూజించి, ప్రార్థించి ఏమైనా సరే యిస్తాను కోరుకోమన్నాడు.

"నాకు నా పాదంతో మూడడుగుల నేల చాలును." బలి యొక్క కుల శూరత్వ, ఔదార్యాలను ప్రశంసించి వామనుడు కోరాడు. బలి — యింకా ఏమైనా కోరుకోమన్నాడు. కానీ వామనుడు కావలసినంత మాత్రమే కోరుకున్నాడు.

'ఇతడు సాక్షాత్తూ శ్రీహరి భగవానుడు' శుక్రాచార్యుడు హెచ్చరించాడు. అతని కిచ్చిన మాటను పాటిస్తే సర్వనాశనమై పోతుందన్నాడు.

"ఇతడెవడైనా కానీయండి ప్రహ్లాద పౌత్రుడు అడిన మాట తప్పడు." బలి స్థిర చిత్తంతో పలికాడు, శుక్రుడు ఐశ్వర్య నాశన శాప

మిచ్చాడు. బలిచక్రవర్తి భూదాన సంకల్పం చేసాడు. వామనుడు విరాడ్రూపాన్ని ధరించాడు. ఓ పాదంతో పృథ్వినీ, రెండవ పాదంతో స్వర్గాది లోకాలను, శరీరంతో యావదాకాశాన్నీ వ్యాపించి వేసాడు. అతని వామ పాదం బ్రహ్మలోక పర్యంతం ఊర్ధ్వంగా సాగింది. అతని అంగుష్ఠ నఖం వల్ల బ్రహ్మాండావరణ ఈషణ్మాత్రంగా భిన్నమయింది. అక్కడ నుండి బ్రహ్మద్రవం బ్రహ్మాండంలో ప్రవేశించింది. బ్రహ్మదేవుడు భగవానుని చరణ కమలాలను ప్రక్షాళనం చేసాడు. చరణోదకంతో ఆ బ్రహ్మ ద్రవాన్ని తన కమండలంలోకి తీసుకున్నాడు. ఆ బ్రహ్మ ద్రవమే గంగా రూపాన్ని ధరించింది.

'తృతీయ పాదం ఉంచడానికి స్థాన మెక్కడ ?' భగవానుడు బలికి నరకభయాన్ని చూపించాడు. సంకల్పం చేసి దానమీయకపోతే నరకం తప్పదు ?

'మూడవ పాదాన్ని స్వామీ! నా శిరస్సుపై ఉంచండి." బలి మస్తకాన్ని అవనతం చేసాడు. ప్రభువు అక్కడే చరణాన్ని ఉంచాడు. బలి గరుడుని ద్వారా బంధించబడ్డాడు.

"వచ్చే మన్వంతరంలో నువ్వు ఇంద్రుడవ వవుతావు. అంతవరకూ సుతలంలో ఉండు. నిత్యం నేను గదాపాణినై నీ ద్వారం దగ్గరపడి ఉంటాను. దయామయుడు ద్రవించాడు. ప్రహ్లాద సమేతంగా బలిచక్రవర్తి అసురుల నందరినీ వెంటబెట్టుకొని స్వర్గాధిక ఐశ్వర్య సంపన్నమైన సుతలం చేరాడు. శుక్రుడు భగవదాదేశానుసారం యాగాన్ని పూర్తిచేసాడు.

మహేంద్రుడికి స్వర్గం లభించింది. బ్రహ్మదేవుడు వామనదేవునికి ఉపేంద్ర పదవి నిచ్చాడు. ఇంద్ర రక్షకుడై అతడు అమరావతిలో విరా

జిల్లాడు. బలి ద్వారం దగ్గర గదాపాణి ద్వారపాలుడు అవనే అయ్యాడు. త్రేతాయుగంలో రావణుడు సుతలంలో ప్రవేశించాలని సాహసం చేసాడు. పాపం అనురేశ్వరుని దర్శనమయినా చేయలేక పోయాడు. బలిద్వార పాలకుడు పాదాంగుష్ఠంతో వాణ్ణి విసిరేసాడు. వాడు శతయోజన దూరంలో కల లంకలోకి వచ్చి పడ్డాడు.

—0—

## పరశురామ భగవానుడు

'ఈ గోవును మీరు నాకివ్వండి' హైహయ రాజైన సహస్ర బాహువగు కార్తవీర్యార్జునుడు సైన్య సమేతంగా జమదగ్ని మహర్షి ఆశ్రమం మీదుగా పురోగమించాడు. మహర్షి అతనికి అతిథ్య మీయ ఆహ్వానించాడు. ఆశ్రమ కామధేను కృపవల్ల అందరికీ సత్కారం లభించింది. రాజు మనస్సులో లోభం ఏర్పడింది. రాజు అడిగినా మహర్షి ధేనువు నీయకపోవడంతో అతడు దానిని బలాత్కారంగా తీసుకొని పోయాడు. అతడు నిజబల గర్వోన్మత్తుడై ఉన్నాడు.

'రామా ! నువ్వు అధర్మం చేసావు. మనం బ్రాహ్మణులము. మనం క్షమించాలి.' వనాలనుండి మరలి వచ్చిన పరశురాముడు కార్త వీర్యుని అన్యాయాన్ని సహించలేకపోయాడు. ఏకాకిగా వెళ్లి యుద్ధంలో కార్తవీర్యుని సైన్య సమేతంగా తన పరశువుకు బలిచేసి హోమ ధేనువుతో మరలి వచ్చాడు. జమదగ్ని మహర్షి సంతోషించ లేదు. సమస్త తీర్థాలలోనూ ప్రాయశ్చిత్త రూపంగా పర్యటించి రమన్నాడు జమదగ్ని మహర్షి.

"రామా! హా రామా!" పరశురామ భగవానుడు యాత్రనుండి మరలి వచ్చాడు. దూరం నుండి రేణుకామాత యొక్క కరుణ స్వరం అతడు

విన్నాడు. అగ్నిశాలలో ధ్యాన మగ్నుడైన జమదగ్ని మహర్షిని సహ స్రార్జునుని పుత్రులు అంతం చేసారు. పైగా అతని మస్తకాన్ని తీసు పోయారు. పరశురాముని నేత్రాలు అగ్ని వర్ణాన్ని ధరించాయి. అతడు 21 పర్యాయాలు భూమిని క్షత్రియ రహితం చేసి వేసాడు. శమన్త పంచక క్షేత్రంలో రాజుల రక్తంతో నవ సరోవరాలు ఏర్పడ్డాయి. పరశురాముడు యజ్ఞం చేసాడు. పితృ మస్తకాన్ని తెచ్చి మొండానికి తగిలించి మంత్ర శక్తి ద్వారా జీవింప జేసాడు. జమదగ్నికి సప్తర్షులలో పంచమ స్థానం లభించింది."

'రామా! నువ్వు యిక నా భూమినుండి వెళ్ళిపో.' ఋషిగణం మాటి మాటికీ క్షత్రియ గర్భస్థ బాలురను సంరక్షిస్తూ వారిని రాజులను చేస్తున్నది. అట్టి వారిని పరశురాముడు వధించి వేస్తున్నాడు. అంతిమ సమయంలో అతడు యావత్ పృథ్వినీ కశ్యప మహర్షికి దానం చేయ డంతో ఆయన ఆదేశించాడు.

'ఇక నువ్వు నా భూమిపై ఎన్నడూ ఒక్క రాత్రి కూడ ఉండరాదు.' నాటినుండీ పరశురాముడు మహేంద్ర పర్వతంపై నివసిస్తున్నాడు. అతడు కల్పాంత పర్యంతం అమరుడై ఉంటాడు. యోగ్యులయిన అధికారులు అనేక పర్యాయాలు ఆ మహాత్ముని దర్శనాన్ని పొందగలుగుతూంటారు.

—0—

# శ్రీరామ భగవానుడు

శ్లో॥ గుర్వర్థే త్యక్తరాజ్యో వ్యచరదను వనం పద్మపద్భ్యాం ప్రియాయాః
పాణిస్పర్శాక్షమాభ్యాం మృజితపథరుజో యోహరీంద్రానుజాభ్యాం

వైరూప్యాచ్ఛూర్పణఖ్యాః ప్రియ విరహరుషాఽఽరోపిత భ్రూ
విజృంభ
త్రస్తాబ్ధిర్బద్ధ సేతుః ఖలదవదనః కోసలేంద్రోఽవతాన్నః.

(శ్రీమద్భాగవతం)

అయోధ్యా సింహాసనం శూన్యమయ్యే స్థితి ఏర్పడనున్నది. రఘు సంతతి - పరంపర ఉచ్ఛేదమయే పరిస్థితి కానవస్తూన్నది. దశరథ మహారాజు ముగ్గురిని పెళ్ళిచేసుకున్నాడు. వయస్సు ముదిరినా సంతానం కలగలేదు. రఘువంశ పరమ రక్షకుడు వశిష్ఠ మహర్షి. మహారాజు తన కుల గురువును శరణు వేడాడు. గురుదేవుని ఆదేశానుసారం ఋష్యశృంగ మహర్షి ఆహ్వానించబడ్డాడు. పుత్ర కామేష్టి యాగానుష్ఠానం జరిగింది. సాక్షాత్తూ అగ్ని భట్టారకుడు సాక్షాత్కరించి చరువును ప్రసాదించాడు ఆ దివ్య చరువును స్వీకరించిన రాణులు ముగ్గురూ గర్భవతు లయ్యారు.

దేవతలు పులస్త్యపౌత్రుడు రాక్షసరాజు అయిన రావణాసురునిచే సంత్రస్తులై పోయారు. నిజైశ్వర్య మత్తుడై ఆ కుబేర సోదరుడు వేదజ్ఞుడై కూడ రాక్షసు డయ్యాడు. దానవేంద్రుడైన మయుడు తన పుత్రి అయిన మందోదరి నిచ్చి రావణునితో వివాహం చేసాడు. శ్వసుర కులంతో అతని ప్రకృతి ఏకమైపోయింది. ఋషులకు, దేవ బ్రాహ్మణులకు, సాధు పుంగవులకు ధర్మానికీ అతడు పరమ శత్రువై పోయాడు. యాగాలను బలాత్కారంగా ఆపివేయించాడు. పూజా స్థలాలు ధ్వంసం చేయబడ్డాయి. తపోవనాలను రాక్షసులు భస్మం చేసారు. ఋషి మున్యాదులు రాక్షసులకు భక్ష్య మయ్యారు. దేవేంద్రుడు పరాజితు డయ్యాడు. లోకపాలురు రావణాజ్ఞను వివశులై పాలిస్తున్నారు. ఎంతకని భూమి ఈ పాప భారాన్ని మోయగలదు? పృథ్వియొక్క ఆర్తనాదమూ, దేవతల ప్రార్థనలూ, బ్రహ్మ విచారమూ అన్నీ కలిసి ఆ పరాత్పర ప్రభువును ఆకర్షిం

చాయి. అయోధ్యా నరేశుడు అయిన దశరథ చక్రవర్తియొక్క పెద్ద రాణి కౌసల్యాదేవి గర్భంనుండి చైత్రశుద్ధ నవమీ మధ్యాహ్న సమయంలో ఆ సాకేతాధీశుడు శిశు రూపంలో అవతరించాడు. అతని అంశలు కూడ ప్రాదుర్భవించారు. సుమిత్రాదేవి అంకం స్వర్ణగౌర కుమారద్వయంతో అలంకృతమైనది. కైకేయీ రాణి భావమూర్తి నవజలధర వర్ణ రూప రాశి అయిన భరతుని ప్రసవించింది.

కుమారులు నలుగురూ పెరిగి పెద్ద వారయ్యారు. కుల వాడు గురువు నుండి శాస్త్ర శస్త్ర విద్యలను గ్రహించారు. అకస్మాత్తుగా ఓనాడు విశ్వామిత్ర మహర్షి విజయం చేసాడు. ఆయన ఆశ్రమంలో ప్రతి పర్వ సమయంలోనూ రాక్షసులు ఉపద్రవాలను కలగజేస్తున్నారు. మహర్షికి రామలక్ష్మణుల అవసరం వచ్చింది. కేవలం యిద్దరు కుమారులు చాలు. అయోధ్యానగరంలోని చతురంగిణీ సైన్యాలను తపోవనాలకు పంప నవసరం లేదు. దశరథ చక్రవర్తికి యిష్టం ఎంత మాత్రం లేకపోయినా సృష్టి సమర్థుడైన విశ్వామిత్రుని ఆగ్రహం ముందు అతడు నిలువగలడా? శ్రీరాముడు లక్ష్మణ సమేతంగా మహర్షిని అనుసరించాడు. తాటక రాక్షసి మార్గమధ్యంలోనే శ్రీరాముని ఏకమాత్ర బాణానికి బలి అయిపోయింది. మునివరుని యాగం రక్షితమయింది. సైన్య సమేతంగా సుబాహు రాక్షసుడు అంతం చెయ్యబడ్డాడు. వాని సోదరుడైన మారీచుడు శ్రీరాముని 'ఫల' హీన బాణం ద్వారా కొట్టబడి శతయోజనాల దూరంలో సాగర తీరాన పడ్డాడు.

మహర్షికి తపోవనంలోనే విదేహ రాజైన జనకుని నుండి ఆహ్వానం వచ్చింది. అతని అయోనిజ కన్య అయిన సీతా స్వయంవరం కానున్నది. మహర్షితో అయోధ్యాధి నాథుని నందను లిద్దరూ మిథిలను ధన్యం చేయ బయలుదేరారు. గౌతమాశ్రమంలో పాషాణ భూత అయిన అహల్య

శ్రీ రాముని చరణకణ స్పర్శను పొంది పతిశాప విముక్తురాలై నది. ఆమె పతి ధామానికి వెళ్ళిపోయింది. "శివ ధనుర్భంగం చేయగలవానిని జానకి వరిస్తుంది." మిథిలా నరేశుని ప్రతిజ్ఞను శ్రీరాముడు నెరవేర్చాడు. తన ఆరాధ్య దేవుని ధనుర్భంగంతో కుపితుడైన పరశురాముడు శ్రీరాముని శీల, శక్తి తేజాలతో గర్వ రహితుడై మరలి పోయాడు. అయోధ్యా నరేశునికి ఆహ్వానం వచ్చింది. అతని కుమారులు నలుగురూ జనక పురంలో వివాహితు లయ్యారు.

శ్రీరామునకు రాజ్యాభిషేకం కావాలి. మహారాజూ, ప్రజలూ, గురుదేవుడూ కోరారు, కానీ తాము దు రాజ్యం చేస్తూ కూర్చుంటే భూభారాన్ని దూరం చేసే దెవరు? దేవతలు ప్రేరణ చేసారు. కైకేయీ మాతకు మోహం కలిగింది. 'భరత శత్రుఘ్నులు మేనమామ యింట ఉన్నారు. తన్సమయంలో శ్రీరామునకు రాజ్యమీయడమా? సందేహం స్వయంగా పాపానికి మూలమైనది. భరతునకు రాజ్యమూ, రామచంద్రునికి 14 సంవత్సరాలు వనవాసము" చిన్నరాణి మహారాజును వచన బద్ధుణ్ణిచేసి వరాలను కోరింది. పితృవచన పాలనార్థం రఘువంశ భూషణుడు ప్రాతఃకాలంలో వల్కల ధారియై వనాలకు వెళ్ళిపోయాడు. జానకీ లక్ష్మణులు అతనికి వేరై ఎలా ఉండ గలరు?

రామచంద్రుడు సోదర పత్నీ సమేతంగా వనాలకు వెళ్ళాడు. దశరథ మహారాజు పుత్ర వియోగంలో శరీరాన్ని త్యజించాడు భరతుడు-అతని దశ, దుఃఖ, వేదనలు ఎవరు ఏలా చెప్పగలరు? గుర్వాదేశాన్ని మేనమామల ఇంట్లో చారులు వినిపించారు. అయోధ్యకు మరలి వచ్చి భరత శత్రుఘ్నులు పితృదేవత యొక్క అంత్యేష్టి చేయ వలసి వచ్చింది. పరివార సమేతంగా వెళ్ళి చిత్ర కూటం నుండి శ్రీరాముని తిరిగి తీసుకు రావాలని వెళ్ళాడు భరతుడు, కానీ పాదుకలతో అతడు తిరిగి వచ్చాడు. అయోధ్యా

సింహాసనం ఆ పాదుకలతో అలంకరించబడింది. రాముడు లేని అయో ధ్యలో భరతుడు ఉండ గలడా? అతడు నంది గ్రామంలో పర్ణ కుటీరంలో 14 సంవత్సరాలు వనవాస జీవితం గడిపాడు.

రామచంద్రుడు చిత్రకూటం నుండి పురోగమించాడు. అయోధ్యలో ఉన్న కాలంలోనే మహర్షులను సందర్శించాలన్న లాలస అతనికి ఉండేది. ప్రయాగలో భరద్వాజ మహర్షినీ, తరువాత వాల్మీకి మహర్షినీ దర్శించాడు. చిత్రకూటంలో అత్రి మహర్షియే కులపతిగా భాసిల్లాడు. తరువాత శరభంగ, సుతీక్షణ, అగస్త్యాదులను దర్శించి దండకారణ్యాన్ని పవిత్రం చేసాడు. చిత్రకూటం నుండి బయలుదేరు తూండగానే విరాధ దైత్యుడు కలిసి అంతమై పోయాడు. పంచవటిలో పర్ణ కుటీరం తయా రయింది. అక్కడ కొన్ని సంవత్సరాలు శాంతిగా గడిచాయి. గృధ్ర రాజైన జటాయువు పరిచయం అక్కడే జరిగింది.

ఆ రోజున రావణ సోదరి కులట అయిన శూర్పణఖ ఎక్కడ నుండియో తిరుగుతూ తిరుగుతూ అక్కడకు వచ్చింది. మర్యాదా పురుషో త్తముడు వాసనలను, దుష్టులనూ నిగ్రహిస్తూనే ఉంటాడు. ముక్కు చెవులు ఖండించ బడడంతో ఆమె ఖరదూషణులను పిలచించి. ఆ రాక్షసులు పదునాలుగు వేలమంది సైన్యంతో వచ్చి ఏకాకియైన రామచంద్రుని శరా లకు బలి అయిపోయారు. శూర్పణఖ రావణుని సమీపించింది. రావణుడు మారీచుని వెంటబెట్టుకున్నాడు. స్వర్ణ మృగంపై గల ఆసక్తి గల జానకి వచనానుసారం శ్రీరాముడు పరుగెత్తాడు. మారీచుని కపటం సఫలమయింది. అతడు శరాఘాతంతో పతనమైపోయాడు, రావణుడు ఏకాకినిగా ఉన్న జానకిని అపహరించడంలో సఫలమయ్యాడు. లంకలోని అశోక వనంలో ఆ భూసుత బందీ అయింది.

మాయా మృగాన్ని దండించి శ్రీరాముడు తిరిగి వచ్చాడు ఆశ్రమం శూన్యంగా ఉంది. అన్వేషణ ఆరంభమయింది. దెబ్బతిన్న జటాయువు కనిపించాడు. దశాననుణ్ణి వారించడం కోసం అతడు చేసిన ప్రయత్నంలో ఖండిత పక్షుడయ్యాడు. శ్రీరాముని చరణాలలో అతడు ప్రాణాలను విడనాడాడు. రాఘవుడు స్వహస్తాలా అతని అంత్యేష్టిని పూర్తి చేసాడు. కబంధాసురుణ్ణి అంతం చేసి వృద్ధ భక్తురాలైన శబరి ప్రసాదించిన బదరీ ఫలాలను స్వీకరించి వారు పంపాతీరం చేరారు. వాలి ద్వారా నిర్వాసితుడైన సుగ్రీవునికి శరణు లభించింది. మరునాడు రామబాణానికి వాలి నేలకూలగా సుగ్రీవుడు కిష్కింధాధీశుడయ్యాడు. ఋష్యమూకాద్రిపై రామచంద్రుడు వర్ష ఋతువును గడిపేసాడు. శరదాగమనంలో వానర భల్లూక సైన్యాలు సీతాన్వేషణకు బయలు దేరాయి.

పవన నందనుడు శత యోజనాలు గల సాగరాన్ని లంఘించి లంకలో విదేహ నందినిని సందర్శించ గలిగాడు స్వర్ణ లంక అతని అగ్ని జ్వాలల్లో భస్మమై పోయింది. శ్రీరాముడు సైన్య సమేతంగా బయలు దేరాడు. మదాంధుడైన రావణుని పాద తాడితుడైన విభీషణుడు విశ్వశరణుడైన శ్రీరామ ప్రభు శరణు వేడాడు. సాగరంపై సేతు నిర్మాణం జరిగింది. సురాసురా గమ్యమైన లంకానగరం వానర భల్లూకాలచే చూర్ణం చేయబడింది. రాక్షస సేనానులు అంతం కాసాగారు. రణ భూమి రావణ నందనుడైన ఇంద్రజిత్తును, కుంభకర్ణుని ఆహుతి చేసింది. అంతంలో శ్రీ రామచంద్రుడు దశాననుణ్ణి సంహరించి దేవ కార్యాన్ని పూర్తి చేసాడు.

భరతుడు పధ్నాలుగు సంవత్సరాలకు మించి ఒక్క రోజు కూడ నిరీక్షించడు, అతని ప్రాణాలు అంత మాత్ర కాల పర్యంతమే నిలచి

ఉంటాయి. పుష్పకం అలంకరించబడింది. రామచంద్రుడు జానకీ లక్ష్మణ, సుగ్రీవ, విభీషణ, హనుమంత, అంగదాది ప్రధాన నాయకులతో, ఆ దివ్య విమానంపై అయోధ్యకు మరలి వచ్చాడు. పురవాసుల, తల్లుల, భరతుని చిరకాల ప్రతీక్ష సఫలమయింది. కోసలరాజ్య సింహాసనంపై శ్రీరాముడు వైదేహీ సహితంగా విరాజిల్లాడు.

సుశాసన, సువ్యవస్థ, ధర్మ, శాంతి, సదాచారాదుల పూర్ణత్వ ద్యోతకంగా నేడు కూడ 'రామరాజ్య' మన సుందర శబ్దం వినా అన్య మైనది లేదు. పదకొండువేల సంవత్సరాలు ఆ దివ్య శాసనం ధరాతలాన్ని కృతార్థం చేసింది. వాల్మీకి, అధ్యాత్మ, తులసీ, ఆనందాది రామాయణాలు శ్రీరాముని మంగళమయ చరిత్రను లోకంతో శుభ మంగళాలను ప్రసారం చేస్తున్నాయి. వ్యాస భగవదతి రిక్తంగా సంస్కృత, హిందీ, తెలుగు, ఆదిగాగల అనేక భాషలలో కవులు విద్వాంసులు తమ వాణిని రామ గుణగానంతో పవిత్రం చేసుకున్నారు.

శ్రీరాముడు మర్యాదా పురుషోత్తముడు. హిందూ సంస్కృతి యొక్క పూర్ణ ప్రతిష్ఠ అతని చరిత్రలో జరిగింది. జీవనంలోని ప్రత్యేక క్షేత్రంలోనూ, అతని ఆదర్శం దిగ్దర్శిత మవుతూంటుంది. హిందూ సంస్కృతి స్వరూపం మనకు శ్రీరామ చరిత్ర రూప దర్పణంలోనే పూర్ణంగా ప్రతిబింబిత మయింది. భారతాదర్శం విశ్వ మానవుని గేయ - ధ్యేయం కాగలిగిననాడే మానవులు సుసంస్కృతులు కాగలుగుతారు.

—0—

# బలరామ భగవానుడు

శ్రీకృష్ణావతారం గత ద్వాపరంలో 27 వ కలియుగానంతరం జరిగింది. ద్వాపరంలో పృథ్వీ భార హరణార్థమే బలరామ భగవానుని అవతార ప్రయోజనము. శ్రుతు లాతనినే ద్వాపరయుగావతారు డన్నాయి. దేవకీమాత సప్తమ గర్భంలో అతడు ప్రవేశించాడు. అతని యోగమాయ గోకులంలో నంద బాబా మందిరంలో ఉన్న రోహిణీదేవి దగ్గరకు చేర్చింది. ఈ రీతిగా అతడు సంకర్షణు డని పిలవబడ్డాడు. గోకుల. మధుర ద్వారకా నగరాలలో జరిగిన ఈతని లీలలు అత్యంతాద్భుతాలై, ఆనందదాయకాలైనాయి.

బలరామ కృష్ణు లిద్దరూ నిత్యాభిన్నులు. వారి లీలా చరిత్రలు భిన్నంగా ఎలా ఉంటాయి. గోకులంలో వారు యిరువురూ కలసి మెలసి కొనసాగించిన లీలాక్రీడలూ. అక్కడనుండి బృందావన ప్రస్థానం - అత్యధిక చరిత్ర లున్నాయి. కృష్ణునికి వేరై బలరాముడున్న సమయం అత్యల్పమనియే చెప్పాలి.

కంస ప్రేరితుడై ప్రలంబాసురుడు వచ్చాడు. శ్రీకృష్ణునికి ఆడుకోవడానికి ఎవరో ఒకరు కావాలి. ఓ నవీన గోపబాలుణ్ణి చూసి తన దళంలో చేర్చుకున్నాడు. ఆ రాక్షసుడు శ్యామసుందరుని దైత్య దళన గాథలను అప్పటికే వినియున్నాడు. వాడికి శ్రీకృష్ణు డంటే భయం వేసింది. తన కపట వేషంతో వాడు బలరాముణ్ణి తన వీపుమీద కూర్చొబెట్టుకుని పారిపోయేడు. యావద్బ్రహ్మాండ ధారకు దైవవాని ని తీసుకు వెళ్ళగల వాడెవడు? దైత్యునికి తన స్వరూపాన్ని ప్రకటించుకోక తప్ప లేదు. అంతే వాడి వీపుమీద బలంగా ఓ గుద్దు పడింది. వెంటనే వాని శిరస్సుపై మరో గుద్దు పడడంతో వాడి ప్రాణా లుంటాయా? నాడు

సఖులందరూ తాళఫల భక్షణేచ్ఛను వ్యక్తం చేసారు. మిత్రులు కోరిన దేమైనా లభించకుండా ఉంటాయా ? అసురులయిన గార్దభ, ధేనుకాసురు లందరూ పరివార సమేతంగా క్రీడలోనే అంతమైపోయారు. ప్రకృతి యొక్క ఉన్మత్త ధామమైన కాననాన్ని దుష్ట గార్దభాలు పశువులకు సయితం అగమ్యం చేసాయి. బలరామదేవుడు మిత్రులకు తాళ ఫలాలను ప్రసాదించే సంకల్పంతో ఆ కాననాన్ని సర్వులకూ సుగమ్యం చేసాడు.

కన్నయ్య అత్యంత చంచలుడు. కానీ బలరామ సోదరుడు అత్యంత గంభీర పరమోదార శాంత స్వభావం కలవాడు. శ్యామసుందరుడు అగ్రజుని గురించి అప్పుడప్పుడు సంకోచిస్తుంటాడు. బలరాముడు కూడ తన అనుజుని యిచ్ఛను చూస్తూ ఉంటాడు. వ్రజ లీలలో శ్యామసుందరుడు శంఖచూడుని అంతం చేసి గోపనారు లందరి సమక్షంలో ఆ యక్షుని శిరో రత్నాన్ని అగ్రజునికి కానుకగా సమర్పించాడు. కువలయా పీడం-కంసుని ఉన్మత్త గజరాజు సోదరు లిర్వురి దెబ్బలకూ, వజ్ర సమ ముష్టి ప్రహారాలకూ బలి అయిపోయింది. మల్ల శాలలో చాణూరుని శ్యాముడూ ముష్టికుని బలరామదేవుడూ మట్టి కరిపించారు.

గురు గృహంలో సోదరు లిద్దరూ కలసి మెలసియే నివసించారు. జరాసంధునికి బలరాముడే యోగ్య ప్రతి ద్వంద్విగా గోచరించాడు. శ్రీకృష్ణ చంద్రుడు జరాసంధుని విడచిపెట్టుమని చెప్పకుంటే వాడేమై పోయేవాడో తెలియదు. బలరాముడు వాణ్ణి అంతం చెయ్య ముందుకు దూకాడు. 17 యుద్ధాలలో ఎవనినైతే బంధించి విడిచి పెట్టడం జరిగిందో వాని సమ్ముఖంలో 18వ సారి పారిపోవడం మంచిపని కాదు కానీ చేసే దేముంది ? శ్రీకృష్ణుడు ప్రాతఃకాలం నుండీ పలాయనం చిత్తగించాలని నిశ్చయించుకున్నాడు. కాల యవనుని సమ్ముఖంలో అతడు ఒంటరిగానే పరుగెత్తాడు. జరాసంధుని సమక్షంలో కూడ అన్నగారు పరుగెత్తవలసిన

స్థితి కల్పించి పరుగెత్తాడు. "కేవలం పరిహసించడం కూడ ఓ విషయమేనా? ప్రయోజన రహితమైన పరిహాస పశ్చాత్తాపాలవల్ల కలిగేదేముంది?" బలరామదేవుని వివాహమయింది. రేవతీదేవి సత్య యుగానికి చెందిన కన్యలా ఉంది. సహజంగా పొడవరి. శ్యామసుందరుడు సదా పరిహాస ప్రియుడు కదా! బలరాముడు తన భార్యను తన కనురూపమైన ఎత్తుకు చేర్చుకున్నాడు.

కృష్ణుడు ఒంటరిగా వెళ్ళాడా? కుండిన పురాధీశ్వరుడైన భీష్మకుని కన్య రుక్మిణీ స్వయంవరానికి శిశుపాలునితో జరాసంధాదులు ససైన్యంగా వస్తున్నారు. ఈ సమాచారం తెలిసింది. ఏకాకిగా శ్రీకృష్ణుడు అక్కడకు కన్యాపహరణార్థం వెళ్ళాడు. అదేమీ బాగులేదు. బలరాముడు యాదవ సైన్యాలను సంసిద్ధం చేసాడు. మార్గంలోనే శ్రీకృష్ణుని కలిసేటంతటి వేగంగా బలరాముడు శీఘ్రంగా బయలుదేరాడు. శ్యామసుందరుడు కేవలం రుక్మిణిని వెంటబెట్టుకుని తీసుకు రావాలి. అనుచర సమేతంగా శిశుపాలుడు బలరాముని సైన్య సమూహంచే పరాజితు డయ్యాడు.

"కృష్ణా బంధువులతో నువ్విలా వ్యవహరించరాదు. రాజ సైన్యాలను ఓడించి బలరాముడు పురోగమించగా - రుక్మి సైన్యాలు వచ్చాయి. వానితో తలపడడంతో విలంబమయింది. ముందుకు వచ్చి చూసేసరికి సోదరుడైన శ్రీకృష్ణుడు రుక్మిని పరాజితునిచేసి రథానికి బంధించి వేసాడు. వాని కేశ, శ్మశ్రువులను ముండనం చేసాడు. గొప్ప దయ కలిగింది. అతడు విడువబడ్డాడు. అయినా రుక్మి నిజస్వభావ వశుడై బలరాముని అవమానించి చివరకు అతని చేతిలోనే అంతమైపోయాడు.

దుర్యోధనుడు కూడ మదమత్తుడైపోయాడు. శ్రీకృష్ణ పుత్రుడయిన సాంబుడు అతని పుత్రి అయిన లక్ష్మణను అపహరించాడు. క్షత్రి

యుద్ధైనవానికి స్వయంవరంలో కన్యాపహరణం అపరాధం కానే కాదు. ఏకాకి అయిన కుమారుని మహారథు లార్గురు బంధించడం అన్యాయమే. సమాచారం విన్న కృష్ణ చంద్రుడు తీవ్ర కుపితు డయ్యాడు. నారాయణ సైన్యాలతో అతను దండెత్తితే బలరాముడు సోదరుణ్ణి శాంతపరచాడు. దుర్యోధనుడు అతని శిష్యుడు. సత్రాజిత్తును హతమార్చి శతధన్వుడు శ్యమంతకమణిని గైకొని పారిపోగా - శ్యామసుందరునితో బలరాముడు వాణ్ణి వెంబడించాడు. వాడు మిథిలా సమీపంలో మరణించి ఉన్నాడు. వాని వస్త్రాలలో మణి లభించ లేదు. అంత దూరం వచ్చిన బలరాముడు మిథిలా నరేశుని కలియకుండ మరల లేకపోయాడు. అక్కడే దుర్యోధనుడు రెండు నెలల పాటు అతని దగ్గర గదాయుద్ధం నేర్చుకున్నాడు. అక్కడే దుర్యోధనుడు యదువంశీయులు తన కృపతో బ్రతుకుతున్నారనీ, క్షుద్రులని పలికి వెళ్ళిపోయాడు. అతడు బలరామదేవుని సమక్షంలోనే ఉగ్రసేనునితో అలా పలికాడు. క్రుద్ధుడైన బలరాముడు హలాన్నెత్తాడు. హస్తినాపుర నగరమంతా కంపించ సాగింది. ఆ ధరాధరుడు నగరాన్ని యమునలో విసిరేయ బయలుదేరాడు. పశువులు దండానికి లొంగుతాయి. దండభీతితో కౌరవులు శరణాపన్ను లయారు. ఆ క్షమామయుడు దండ విషయంలో కేవలం నటన మాత్రమే చేసాడు. అతనికి రోషం వస్తుందా?

భారత యుద్ధంలో అతడు ఎవరి పక్షాన ఉంటాడు? దుర్యోధనుడు మాద ప్రియ శిష్యుడాయె. ప్రతిపక్షంలో అనుజుడైన శ్రీకృష్ణుడున్నాడు. అతడు తీర్థయాత్రలకు వెళ్లిపోయాడు. నైమిష క్షేత్రంలో ఇల్వల రాక్షస నందనుడైన బల్వలుడు తన ఉత్పాతంతో ఋషులను వ్యాకుల పరుస్తున్నాడు. ఆ విపత్తులనుండి తపస్వులు అల్లకల్లోలమై పోతున్నారు. బలరామదేవుని కరుణవల్ల శాంతి లభించింది. అతడు తీర్థయాత్రలనుండి మరలివచ్చేసరికి మహాభారత యుద్ధం అయిపోయింది. భీమ, దుర్యోధనుల

అంతిమ సంగ్రామం కొనసాగుతూన్నది. ఎంత నచ్చచెప్పినా ఇద్దరిలో ఏ ఒక్కరూ తగ్గేటట్లు లేదు.

యదువంశం అంతం కావలసి ఉంది, భగవదేచ్ఛవల్ల అభిశప్త యాదవులు పరస్పరం కలహించుకో సాగారు. బలరామదేవుడు వారికి నచ్చచెప్పి శాంతింప జెయ్యాలని వెళ్లాడు. కానీ మృత్యువశు లయిన వారాతని పలుకులను పెడచెవిని పెట్టారు. అంతే నాశనమై పోయారు. ఇక లీలలను పరిసమాప్తం చేయవలసిన సమయం వచ్చింది. సాగరతీరంలో అతడు ఆసనం వేసుకుని తన 'సహస్ర శీర్ష' స్వరూపంతో జలాల్లో ప్రవేశించాడు.

—0—

## శ్రీకృష్ణ భగవానుడు

"నువ్వు ఇంతటి మహోత్సాహంతో ఎవతెను సాగనంపుతూన్నావో ఆమె అష్టమ గర్భ సంజాతుడే నిన్ను అంతం చేస్తాడు. ఆకాశవాణి పలుకులకు కంసుడు ఉలిక్కి పడ్డాడు. వాస్తవానికి అతడు తన పినతండ్రి కూతురైన దేవకిని వివాహానంతరం మహోత్సాహంతో అత్తవారింటికి సాగనంప బయలుదేరాడు. దిగ్విజయుడైన కంసుడు - మృత్యు భీతి శరీరానకుంపి పిరికివాణ్ణి చేసివేస్తుంది. వాడు తన సోదరినే వధించ సంసిద్ధు డయ్యాడు. సద్యోజాత శిశువును వానికీయ వసుదేవుడు సిద్ధపడ్డాడు. అయినా కంసుడు ఆ దంపతులను కారాగారంలో ఉంచాడు. ఎదురైన తండ్రి ఉగ్రసేనుణ్ణి కూడ బంధితుణ్ణి చేసివేసాడు. స్వయంగా మధురకు ప్రభుడయ్యాడు.

పిల్లలు పుట్టగానే సత్య భీరువైన వసుదేవుడు కంసుని సమక్షంలో ఉంచేవాడు. వాడు వాళ్ళను ఎత్తి రాతి మీద విసరి వేసే వాడు. హత్యలతో

శిలాతలం కలుషిత మవుతూ వచ్చింది. ఆరుగురు శిశువులు అంతమయ్యారు. సప్తమ గర్భంలో ఆదిశేషుభగవానుడు ప్రవేశించాడు. యోగమాయ అతనిని ఆకర్షించి గోకులంలోని రోహిణీ గర్భంలో ప్రవేశ పెట్టింది. అష్టమ గర్భంలోకి అఖిలేశుడే వచ్చాడు. అసురాధిపతుల అశుభ కర్మలకు అవనీతలమంతా ఆకులమై పోయింది. తన భక్తులు తనకై నిర్విరామ ప్రతీక్షలో ఉండగా భగవానుడు వచ్చి తీరుతాడు కదా!

కంసుని కారాగారం. భాద్రపద కృష్ణాష్టమి మేఘాచ్ఛన్నమైన అర్ధరాత్రి—ప్రకృతి సంపూర్ణ కలుషానికీ మూర్తినిస్తూన్నదా' అన్నట్లుంది చంద్రోదయంతోపాటు శ్రీ కృష్ణ చంద్రు డవతరించాడు. బందీల నేత్రాలు ధన్య మయ్యాయి. ఆ చతుర్భుజుడు చూస్తూ డగానే శిశువుగా మారి పోయాడు. సంకెళ్ళు ఊడిపోయాయి. ద్వారాలు తెరుచుకున్నాయి. వసు దేవుడు ఆ హృదయ ధనాన్ని గోకులం చేర్చి నందభవనంలో ఉంచి వచ్చాడు. కంసునికి దొరికినది యశోద కన్య—యోగ మాయ. ఆ శిశువును శిలాతలంపై కొట్టాలని పైకి ఎగురవేసే సరికి — అతనికి గగన భాగంలో సాయుధ ధారిణి అయిన అష్ట భుజాదేవి దర్శన మిచ్చింది.

గోకుల మంతా ఆనందం తాండవించింది. ఆనంద ఘనుడు నంద రాజు ఒడిలో మందస్మితం చేస్తూన్నాడు. కంసుని క్రూర ప్రయాసలన్నీ ఆ ప్రవాహంలో ప్రవహించుకు పోయాయి. పూతన, శకటా సుర హత్యా చక్ర—అందరికందరూ విఫలురైనా కన్నయ్య పాణి తీర్థంలో సద్గతులను పొందారు. మోహనుడు నడువ సాగాడు. పెద్దవాడయ్యాడు. ఇంటింటా కోలాహలం చెలరేగింది. సందడి పెరిగింది. ఆ హృదయ చోరుడు నవ నీత చోరుడయ్యాడు. గోపికల ఉల్లసిత భావాలను అతడు సార్థకం చెయ్యాలి. స్వగృహంలోని నవనీత చోరత్వంతో ఈ లీల సమాప్త

మయింది. యశోదమ్మ రోటికి బంధించి ఆతణ్ణి దామోదరుణ్ణి చేసింది. యమలార్జునులు ఉద్ధరింపబడ్డారు. కానీ ఆ మహా వృక్షాలు నేల కూల డంతో గోపికలందరూ శంకించ సాగారు. వారు గోకులం వదిలి బృందా వనం చేరారు.

బృందావనం - గోవర్ధనం యమునా పులినతలం వ్రజ యువరాజు యొక్క మధురిమ క్రీడ కొనసాగడంలో సర్వులూ సహకరించారు. శ్రీకృష్ణుడు గోవులను మేపే వాడయ్యాడు. కంసుని కుతంత్రాలు ఆగలేదు. బకాసుర, వత్సాసుర, ప్రలంబ, ధేనుక, అఘాసుర, మయపుత్ర, వ్యోమకా సురాదులు వస్తూనే ఉన్నారు. శ్యామసుందరుడు సర్వుల కోసమూ అనా వృత మోక్షద్వారంపై తేజరిల్లుతూన్నాడు. కాళియ ఫణాలపై ఆ వ్రజ విహారుడు రాసలీలాభ్యాసం చేసాడు. గోవత్సలను అపహరించి బ్రహ్మ దేవుడు కూడ అంతంలో ఆ మహా నటశేఖరుని స్తుతించి వెళ్లాడు. ఇంద్రు నికి బదులుగా గోవులూ, గోపాలురూ గోవర్ధనపూజ చేసారు. మహేం ద్రుని కోపవర్షం నుండి గోవులనూ గోపసముదాయాన్నీ సంరక్షించే తన వ్రేలిపై గోవర్ధన గిరిని మోయవలసి వచ్చింది. మహేంద్రుడా గిరిధారిని గోవిందుడని అంగీకరించాడు. కంస ప్రేరితుడైన వృషభా సుర, కేశిదానవాదులు, గోపాలుని హస్తాలలో కర్మ బంధన ముక్తు లయ్యారు. అంత కంసుడు అక్రూరుని పంపి బలరామ కృష్ణులను మధురా నగరానికి పంపించాడు. నంద బలరామ - శ్యాములతో గోపకులతో మధురాపురం చేరాడు.

రజకుని మరణంతో కంసునికి బలరామ కృష్ణులు నగరంలో ప్రవే శించిన వార్త అందింది. నాడు అతనికి అందవలసిన అంగ రాగాలను చిత చంచలుడు స్వీకరించి కుబ్జను మనోహర సుందరాంగిగా మార్చి వేసాడు. కంసునిచే ఆరాధింపబడుతూన్న ధనుస్సు అతని గర్వంతో బాటు భగ్నం

చెయ్యబడింది. మరునాడు కంసుని కూట నీతికి సంబంధించిన మహోత్సవం. రంగ మండప ద్వారంలో శ్రీకృష్ణ చంద్రుడు కంసుని కువలయా పీడాన్ని అంతంచేసి దానికి ప్రారంభోత్సవం చేసాడు. రంగస్థలంలో సుకుమారు లయిన బలరామ కృష్ణుల దెబ్బలకు చాణూర ముష్టికుల గర్వం అణగిపోయింది. కంసుని జీవన పూర్ణాహుతితో ఉత్సవం పూర్ణమయింది. ఉగ్రసేన మహా రాజు బందీ గృహం నుండి రాజసింహాసనాన్ని అలంకరించాడు.

శ్రీకృష్ణుడు వ్రజంలో 12 సంవత్సరాల 3 మాసాలు మాత్రం ఉన్నాడు. ఆ సమయంలో అతడు ప్రదర్శించిన లీలలు భావుకుల జీవన పథాలను ప్రశస్తం చేయగా విమర్శకుల కలుషిత బుద్ధి వాటిని స్పృశించ నైనా లేదు. వారు ఆ వయస్సులోని బాలకుని కానీ కాదా అతని లీలలను కానీ అర్థం చేసుకోలేక తమలోని కలుషం లోనే మునిగిపోతారు. అస్తు! ఆ పై శ్యామసుందరుడు వ్రజంలో ప్రవేశించనే లేదు. వారిని ఓదార్చ ఓనాడు ఉద్ధవుని పంపాడు. ద్వారక నుండి బలరాముడు ఓ నెల వచ్చి ఉన్నాడు.

అవంతికి వచ్చి శ్యామసుందరుడు అగ్రజునితో విద్యాభ్యాసం చేసాడు. గురుదక్షిణలో గురువుగారి మృత పుత్రుని పునర్జీవితునిచేసి పునః ప్రదానం చేసాడు. మధురకు మరలివస్తూనే కంసుని మామ అయిన జరాసంధునితో తలపడవలసి వచ్చింది. వాడు 17 సార్లు సైన్యాలతో దండెత్తి వచ్చాడు. అన్నిసార్లూ పరాజితుడై మరలిపోయాడు. ఎన్నాళ్ళని యుద్ధమయ జీవితాన్ని సహించ గలిగేది! సాగర మధ్య భాగంలో దుర్గమ దుర్గమైన ద్వారకా నగర నిర్మాణం జరిగింది. యాదవ కులాన్ని అక్కడకు చేర్చి పాదచారియై యవనుని సమ్ముఖం నుండి పరుగెత్తాడు. వెంబడిస్తూ కాలయవనుడు గుహలో ప్రవేశించి చిరసుప్తుడైన ముచుకుందుని

నేత్రాగ్నికి భస్మమైపోయాడు. అటనుండి మరలివస్తూనే జరాసంధుడు సైన్యాలతో వచ్చి ఉన్నాడు. శ్రీకృష్ణుడు రణవిముఖుడు కాబోతూన్నాడు. బలరామునికి కూడ అతనితో పరుగెత్తవలసి వచ్చింది. సోదరు లిద్దరూ ప్రవర్షణగిరిపైకి ఎక్కి పారిపోయారు.

శ్రీకృష్ణచంద్రుని కళ్యాణం లోకప్రసిద్ధమైనదే. రుక్మిణిని ఆ డు హరించాడు. శమంతక మణిని అన్వేషించడంలో జాంబవంతునితో యుద్ధంచేసి బహుమాన స్వరూపంలో జాంబవతిని తీసుకు చ్చాడు. 'మణి' కారణంగా కళంకాన్ని దూరం చేసుకోవడం కోసం లజ్జితుడైన సత్రాజిత్తు తన పుత్రి అయిన సత్యభామను స్వయంగా శ్రీకృష్ణునికి సమ ర్పించాడు. కాళిందీదేవి స్వయంగా శ్యామసుందరునికై తపస్సు చేస్తూ న్నది. లక్ష్మణాదేవి స్వయంవరంలోని మత్స్యాన్ని ఛేదించడ లో అన్యు లెవరూ సమర్థులు కాలేకపోయారు. నగ్నజిన్నరేశుని సప్త వృషభాలనూ స్వాధీనం చేసుకుని అతని పుత్రి అయిన సత్యను అన్యులెవరు పరిణయ మాడగలరు? మిత్రవిందను బృందావనచంద్రుడు స్వయంగా హరిం చాడు. భద్రాదేవిని ఆమె తండ్రి సాదరంగా శ్యామసుందరునకు సమర్పిం చాడు. ఇది అష్టమహిషుల విషయం పృథ్వీ పుత్రుడైన భౌమాసురుడు వరుణఛత్రాన్ని, అదితి కుండలాలను హరించి వేసాడు. వాని వధ అత్యంతావశ్యకమై ఉంది. వాడు పదహారువేలమంది నరేంద్ర కన్యలను బంధించి ఉన్నాడు. వారిని ఉద్ధరించడం కూడ అత్యంతావశ్యకమైనదే. వారిని తనవారినిగా చేసుకున్నప్పుడే ఉద్ధారకార్యం పూర్ణమవుతుంది. ఆయాత్రలో అమరావతినుండి బలాత్కారంగా కల్పతరువు ద్వారకా నగ రానికి తీసుకురాబడింది. ఇంద్రుడు ధృష్టత్వాన్ని చూపి పరాజితుడై పోయాడు.

వివశుడై బాణాసురునితో యుద్ధం చేసాడు. నిజ సహస్ర భుజ మదంతో వాడు నిజారాధ్యుడైన శంకర భగవానుణ్ణి అవమానించ సాగాడు. అంతేకాదు వాడు అనిరుద్ధుణ్ణి బంధించి ఉంచాడు. భక్తవత్సలుడైన భోలాశంకరుడు యుద్ధంలో వాని పక్షమే వహించాడు. శ్రీకృష్ణహస్త వినిర్ముక్త చక్రం రాక్షససైన్యాన్ని ఖండించివేసింది. అతడు చతుర్భుజుడయ్యాడు. పౌండ్రక, దంతవక్త్ర శాల్వాదులు అంతమైపోయారు. నిజాపరాధాలవల్ల పౌండ్రకవాసుదేవుడు యుద్ధానికి ఆహ్వానించాడు. దంతవక్త్రుడు దండెత్తాడు. మయనిర్మిత విమానారూఢుడై ద్వారకా నగరాన్ని సర్వనాశనం చెయ్యవచ్చాడు. శిశుపాలుడు నిండుసభలో నిందించడం ప్రారంభించాడు. నూరు నిందలు పూర్తికావడంతో శ్రీకృష్ణ చక్రానికి బలి అయిపోయాడు.

పాండవులకు సర్వారాధ్యుడూ, సర్వాధారుడూ, సంరక్షకుడూ శ్రీకృష్ణుడే. జరాసంధుడు అంతం కాకుంటే పాండవాగ్రజుని రాజసూయ యాగ సభాస్థలం శ్రీకృష్ణాదేశానుసారం మయుడు అద్భుతంగా నిర్మించి యిచ్చాడు. ద్యూతంలో ఓడబడిన పాండవపత్ని, రాజసూయ సామ్రాజ్ఞి - నిండు సభలో దుశ్శాసనుని ద్వారా నగ్న కావించబడుతూన్న వేళలో వాసుదేవుడే అక్షయ వస్త్రాలిచ్చి ఆమెను కాపాడాడు. దుర్యోధనుడు దుర్వాస మహర్షిని అడవుల పాలై ఉన్న పాండవుల దగ్గరకు - వారిని నాశనం చెయ్యాలని పంపాడు. కానీ ఏకమాత్ర శాక పత్రాన్ని ఆరగించి లోకత్రయాన్ని సంతుష్ట పరచగలిగిన శ్రీకృష్ణ చంద్రుడు అక్కడ ప్రత్యక్ష మయ్యాడు.

ఆ మయూర మకుటధారి సంధి దూతగా కౌరవ సభకు వెళ్ళాడు విదుర పత్ని అందించిన అరటి తొక్కల రుచిని చవిచూసాడు. సుదాము (కుచేలు)ని అటుకులు ప్రేమాస్వాదనను నేర్పాయి. యుద్ధ మారంభ

మయింది. రాజసూయాగ్ర పూజ్యునిగా పార్థసారథి సన్మానించ బడ్డాడు. సంగ్రామ భూమిలో ఆ గీతా గాయకుడు అర్జునునకు తన దివ్య అమర వాణితో ప్రబుద్ధుని చేసాడు. భీష్మ, ద్రోణ, కర్ణ అశ్వత్థామాదుల అస్త్రాల నుండి పాండవులను సంరక్షించాడు. యుద్ధం సమాప్త మయింది. ధర్మ రాజుకు సింహాసనం లభించింది. పాండవుల ఏకమాత్ర వంశధరుడు ఉత్తరా పుత్రుడైన పరీక్షిత్తు మృతుడై ప్రభవించాడు. అశ్వత్థామ బ్రహ్మాస్త్రం - వానిని ప్రాణహీనుని చేసివేసింది. శ్రీకృష్ణుడు అతనికి పునర్జీవనాన్ని ప్రసాదించాడు.

యాదవకులం పృథ్విపై ఉంటే అదే బలోన్మత్తమై అధర్మ మాచరిస్తుంది. అలా జరగడం శ్రీకృష్ణునకు ఇష్టమైనది కాదు. ఋషి శాపం నిమిత్తంగా నిలచింది. యాదవు లందరూ పరస్పరం కలహించు కొని కొట్టుకుని అంతమైపోతూంటే శ్యామసుందరుడు సర్వాకారంగా చూస్తూండి పోయాడు. వ్యాధుడు తన పాదతలంలో బాణం వేసి కొట్టగా ఆ దయా మయుడు వానిని సశరీరంతో స్వర్గం చేర్చాడు.

శ్రీకృష్ణ చంద్రుడు పూర్ణ పురుషుడైన లీలావతారుడు. వ్యాస వాణి భాగవతంలో అతని దివ్య లీలలను వర్ణించింది శుకదేవుని వంటి విరక్తులు కూడ ఆ రసాంబుధిలో ఓలలాడుతూంటారు. శ్రీమద్భాగవతం శ్రీకృష్ణ లీలామృత పయోనిధియై భాసిల్లుతూన్నది. శ్రీకృష్ణ చరిత్ర పూర్ణత్వానికి జ్వలంత ప్రతీక. భగవత్సంబంధమైన షడ్గుణాలు-ఐశ్వర్య, ధర్మ, యశ, శోభ, జ్ఞాన వైరాగ్యా లన్నిటి కన్నీ ఆ పూర్ణపురుష నిలో పూర్ణంగా ఉన్నాయి. హిందూ, సంస్కృతి నిష్ఠయొక్క పూర్ణ త్వాన్ని ఆదర్శంగా అంగీకరిస్తుంది. శ్రీకృష్ణ చంద్రునిలో నిష్ఠా సర్వస్వం భాసిల్లుతూంటుంది.

—0—

# బుద్ధ భగవానుడు

పురాణ వర్ణితమైన బుద్ధావతారమూ, శుద్ధోదన నందనుడైన గౌతమ బుద్ధుడూ ఒకరేనా అన్న విషయం అనుమానాస్పదమైన విషయం గానే ఉంటుంది. పురాణాలలోని బుద్ధావతారం కీకటదేశంలో (గయ దగ్గర) జరిగింది. అది సరే. అక్కడ అతని తండ్రి అజిన నామ విఖ్యాతుడయ్యాడు ఏది ఏమైనా పురాణాలలో వర్ణింపబడిన బుద్ధావతారంగురించియే యిక్కడ వర్ణన జరుగుతూన్నది.

దైత్యులు ప్రబలు రయ్యారు. స్వర్గంపై వారి అధికారం ఏర్పడింది. దైత్యేంద్రుడు ఇంద్రుని జాడ తెలిసికొని - "మా రాజ్యం స్థిరంగా ఎలా ఉంటుంది?" అని ప్రశ్నించాడు. ఇంద్రుడు విశుద్ధాంతరంగంతో అతని యాగ, వైదికాచరణలను గురించి ఉపదేశించాడు. దైత్యులు యాగ పరాయణు లయ్యారు. ప్రపంచంలో వారి ఉపద్రవం చెలరేగింది. యజ్ఞ ప్రభావం వల్ల వారు అజేయులయ్యారు. విశ్వంలో అసుర భావాలు వర్ధిల్ల సాగాయి.

"పరమేశ్వరా! మీ రెంత పాపం చేస్తున్నారు. యజ్ఞంలో ఎంతటి హింస జరుగుతూన్నది? అగ్నిలోనే ఎన్ని కీటకాలు భస్మమై పోతున్నాయో తెలియదు కదా! విష్ణు భగవానుడు బుద్ధ రూపాన్ని ధరించాడు. చేత ఓ చీపురు పట్టుకుని మార్గాన్ని శుభ్రం చేసుకుంటూ అతడు అసురుల దగ్గరకు చేరాడు. అతని వస్త్రాలు మలినంగా ఉన్నాయి. అతడు స్నానం చెయ్యడం లేదు. దంత ధావనం లేక పోవడంవల్ల దంతాలు శుభ్రంగా లేవు. సర్వులలోనూ హింస తాండవిస్తూన్నది. దైత్యులకు అతని తత్త్వబోధ సక్రమంగా అర్థమయింది. యాగాలు ఆగిపోయాయి యజ్ఞ రహితులు, మలినలు, అల్ప ప్రాణులు, ప్రతి రోధ హీనులా

అయిన అసురులను పరాజితులను చేసి దేవతలు స్వర్గం నుండి వారిని పార ద్రోలారు.

—0—

## కల్కి భగవానుడు

కలియుగాంతంలో సంభల గ్రామంలో విష్ణు యశ బ్రాహ్మణ గృహంలో కల్కి భగవాను దవతరిస్తాడు. ఇంకా కలియుగంలో 5 వేల సంవత్సరాలకు మించి కొన్ని సంవత్సరాలే గడిచాయి. ఈ అవతారం రావడానికి ఇంకా లక్షల సంవత్సరాలు పడతాయి. ఆ సమయానికి శ్రుతులు లోపిస్తాయి. మానవులు సదాచార హీనులై, అల్పకాయులై, అల్పసత్త్వులై అత్యంత అల్పాయుర్దాయులై ఉంటారు.

పరశురామ భగవానుడు కల్కిమూర్తికి స్వయంగా వేదోపదేశం చేస్తాడు. శివ భగవానుడు స్వయంగా అతనికి శస్త్రాస్త్రాలను ఉపదేశిస్తాడు. మహాదేవుని ద్వారా, అశ్వ ఖడ్గాలను పొంది అతడు పృథ్వి లోని సమస్త అసురీ వృత్తికి చెందిన ప్రాణులనూ వధించి వేస్తాడు. భగవంతుడు పృథ్విపై ఉండడంవల్ల నూతన సంతతి శుద్ధభావాపన్నమై సబల మవుతుంది. ఈ రీతిగా సత్యయుగం ప్రతిష్ఠిత మవుతుంది.

—0—

## నర నారాయణులు

తపస్సువల్లనే లోకాలు సృష్టించబడతాయి. లోకాలను ధారణచేసి, రక్షించగలిగినది - తపస్సు మాత్రమే. లయకారకుడైన మహాదేవుడు తపోమూర్తియే. నేటి యుగం శారీరిక తామస తపస్సుకు సంబంధించినది. తపోరహితుడుగా ఏకార్యమూ జరుగదు. తపస్సు భగవత్స్వరూపము.

ఋషులు తపోమహిమను గ్రహించి ప్రచారం చేసారు. నేడుకూడ సృష్టి తపస్సంబంధమైన అజ్ఞాత శక్తిమీదనే ఆధారపడి ఉంది. శుద్ధాంతర్ముఖ రహితంగా ఆ శక్త్యానుభవం కలుగదు. శ్రీహరి భగవానుడు సృష్ట్యాదిలో ధర్ముని పత్నియైన మూర్తిదేవి వల్ల రెండు రూపాలలో అవతరించాడు. శుక్లవర్ణ తాపసవేషం రెండు రూపాలయినా ఆ నరనారాయణులు రూప. వర్ణ స్వభావాలలో ఒక్కలాగానే ఉన్నారు. ప్రభవిస్తూనే వారు తపస్సార్థం ఉత్తరాఖండంలోకి వెళ్ళిపోయారు. తపస్వులకు వరదాతలు, పరమారాధ్య ప్రభువులూ అయినవారు తపస్సు చేస్తూంటారు. ఇప్పుడు కూడ తపోలీనులై ఉన్నారు. వారి తపశ్శక్తియే ప్రపంచాన్ని ధారణ చేస్తూంటుంది.

బదరీనాథ్‌లో నరనారాయణ భగవానులు అవిచలంగా తపస్సు చేస్తూన్నారు. ద్వాపరయుగంలో కూడ అధికారులయినవారు వారి దర్శనాన్ని పొందగలిగేవారు. అధికారులయినవారు ప్రస్తుతం కూడ వారిని సందర్శించ గలుగుతారు. భగవంతుని ఈ అవతారం కల్ప పర్యంతం తపస్సు చెయ్యడానికే ఏర్పడింది. తపో త్యాగాలకు మూలమైనది మన సంస్కృతి. భగవంతుడు స్వయంగా ఏ తదా దర్శాన్ని ప్రతిష్ఠిస్తూంటాడు. భూమండలంలో దేశ భేదం వల్ల ఆరాధ్యరూప భేదవిధానాన్ని శాస్త్రాలు నిర్దేశించిన తపో భూమి అయిన భారతదేశంలో ఆరాధ్య భగవంతులుగా నర నారాయణులే వరింపబడ్డారు.

—0-

## కపిల భగవానుడు

"కుమారా! సృష్టిని వర్ధిల జెయ్యి. ఇదియే నాకూ, శ్రీహరికీ చేయగలిగిన సేవ" "బ్రహ్మ భగవానుని ఏకమాత్రమైన ఈ వాక్యం

ప్రతిధ్వనిస్తూన్నది. అతడు స్రష్ట. తన కుమారు లందరికీ అతని ఆదేశం ఒక్కటే. ఇతర కుమారుల వలె కర్దమ మహర్షి పిత్రాజ్ఞానుసారం ప్రవర్తించకుండ ఉండలేక పోయాడు. పిత్రాదేశానుసారం అతడు బిందు సర తీర్థ సమీపంలో తపస్సు చేయసాగాడు. తత్సమయంలో తపస్సే సమస్తోద్దేశ్యధాత అయి ఉంది. నేటివలె కీబ ప్రాయులను ప్రభవింప జేయడం ఎవరికీ అభీష్టంగా ఉండేది కాదు. భగవంతుడు ప్రసన్నుడయ్యాడు. అతడు వరాన్నిచ్చాడు. ఆదిరాజైన మనువు స్వయంగా ఆశ్రమానికి వచ్చి తన పుత్రి అయిన దేవహూతి కర్దముని కిచ్చి వివాహం చేసి వెళ్ళాడు.

"కళ్యాణీ! నా సేవలో నువ్వు నన్ను తుష్టింప జేసుకున్నావు. నీకు అభీష్టమైన దానిని కోరుకో." కర్దమ మహర్షి భోగ బుద్ధ్యా వివాహం చేసుకోనే లేదు. వివాహానంతరం అతడు తన తపస్సులో సంలగ్నమై పోయాడు. రాకుమారి అయిన దేవహూతి అతని పరిచర్యలో లగ్నమై పోయింది. సమిధలూ, కుశలూ. ఫల, జలాదులు వనం నుండి సంగ్రహించుకు రావడమూ, ఆశ్రమాన్ని స్వచ్ఛంగా ఉంచడమూ, ఆమె కార్యాలై పోయాయి. ఓనాడు మహర్షి ధ్యానం పత్ని సేవలపై పడింది. శ్రమవల్ల, కష్టం వల్ల ఆమె దుర్బల అయిపోయింది. సుగంధ వంచితమైన ఆమె కేశపాశం యిప్పుడు జటారూపాన్ని ధరించింది. కేవలం వల్కల ధారిణి అయిన తాపసిగా ఉందామె. మహర్షి ప్రసన్నుడయ్యాడు.

దేవహూతికి సంతానేచ్ఛ ఉంది. కర్దముని యోగ ప్రభావం ప్రకటింపబడింది. దివ్య విమానం, వేలాదిమంది దాస దాసీలు, రత్నోపకరణాలు - సర్వం ఆ లోకోత్తరైశ్వర్యమే సాక్షాత్కరించింది. మహర్షి దేవహూతితో ఆ విమానంలో కూర్చున్నాడు. గార్హస్థ్యంలో సంవత్సరాలు గడచిపోయాయి. తొమ్మండుగురు పుత్రికలు కలిగారు. అందులో

కళ మరీచినీ, అనసూయ అత్రినీ శ్రద్ధ అంగిరసునీ, హవిర్భూ, పుల స్త్యునీ, గతి పులహునీ, యుక్తి క్రతువునూ, ఖ్యాతి భృగువునూ అరుంధతి వశిష్ఠునీ, శాంతి అథర్వ మహర్షినీ వివాహ మాడారు,

"దేవా! ఇంద్రియ విషయాలలో మూఢురాల నయిన నేను మీ పరమ ప్రభావాన్ని గ్రహించలేక పోయాను. అయినా మీవంటి మహా పురుషుల సాంగత్యం కళ్యాణ కారకమే అవుతుంది. దేవహూతి అత్యంత వ్యాకులురాలై పోతుంది. ఆ భర్త విరక్తుడై పునః వనాలకు వెళ్ళిపోతూ న్నాడు. ఈసారి అతడు ఒంటరిగానే వెడుతూన్నాడు. విషయాలలో మునిగి జీవనం వృధా అయిపోయింది. అతనిలో పూర్ణ వైరాగ్యం ఉదయించింది. దేవ దుర్లభమైన విమానమందు కానీ, తదైశ్వర్యాదుల యందు కానీ అతని కెట్టి ఆకర్షణా లేదు.

"భద్రే! వ్యాకుల పడకు. నీ గర్భం నుండి పరమ పురుషుడు అవతరించ నున్నాడు. అతడు నీకు తత్త్వజ్ఞానోపదేశం చేస్తాడు. అతణ్ణి దర్శించియే నేనిక్కడనుండి వెడతాను." మహర్షికి ఆ పరమేశ్వరుని దర్శన మయింది. అత డాదేశాన్ని పొంది తపస్సార్థం వెళ్లిపోయాడు. కపిల భగవానుడు తల్లికి తత్త్వ జ్ఞానోపదేశం చేసాడు. తల్లిని సమాధాన పరచి అతడు సాగర తీరానికి వెళ్ళిపోయాడు. సాగరుడు అతనికి తన లోపల స్థాన మిచ్చాడు. దేవహూతి పరాత్పరుని పుత్ర రూపంలో పొంది ధన్యు రాలయింది. ఆమె కపిల భగవాను డుపదేశించిన జ్ఞానంలో చిత్తాన్ని ఏకాగ్రం చేసింది. అన్యుల ద్వారా ఆమె దేహం సేవింపబడి రక్షింప బడింది. వేణీ కుసుమ సదృశంగా దేహం ఎన్నడు పతనమైనదో దేవ హూతికి తెలియ లేదు.

60 వేల మంది సగర పుత్రులు అశ్వాన్వేషణార్థం పృథ్విని త్రవ్వుకుంటూ కపిలాశ్రమం చేరగా - ఆ మహర్షి నేత్రాగ్ని జ్వాలలో

భస్మీపటలమైపోయారు. గంగా సాగర సంగమంలో కపిలాశ్రమ దర్శనం పర్వదినాలలో జరుగుతుంది. కానీ ఆ కపిల దేవుని సందర్శన భాగ్యం ఆ దయా సాగరుని కృపవల్లనే లభిస్తుంది. సాంఖ్య దర్శన ప్రవర్తకుడూ, జ్ఞానమార్గ పరమాచార్య ప్రభువూ అయిన కపిల భగవానుడు జగత్కల్యాణార్థం తపస్సంగ్నుడై ఉన్నాడు.

—0—

## దత్తాత్రేయ భగవానుడు.

జగదధిష్ఠాత, అయిన ప్రభువు ప్రసన్నుడగును గాక ! వారు నాకు తమతో సమానుడైన సంతానాన్ని ప్రసాదించెదరు గాక !" అత్రి మహర్షి తపస్సు చేస్తున్నాడు, అతని మనస్సులో పితామహుని సృష్టి వర్ధిల్లజేసే ఆదేశం ఉంది

"నేను ఏకమాత్ర జగదాధారుని ఆరాధించాను. మహర్షికి ఆశ్చర్యం కలిగింది. అతని సమ్ముఖంలో వృషభారూఢుడూ, కర్పూర గౌరవర్ణుడూ అయిన శశాంక శేఖర భగవానుడు, హంసాధి రూఢుడై, సిందూ రారుణ వర్ణుడైన చతుర్ముఖ భగవానుడు, గరుడా రూఢుడై శంఖ చక్ర గదా పద్మ ధారి అయిన మేఘ సుందరుడు శ్రీ రమా నాధుడూ, ఒక్కసారిగా ప్రత్యక్షమయ్యాడు. విశ్వానికి ముగ్గురూ ప్రభువులే. త్రిమూర్తుల ద్వారానే జగత్ సృష్టి స్థితి లయాలు కొనసాగుతూంటాయి. మహర్షి ముగ్గురినీ పూజించాడు. ముగ్గురినీ స్తుతించాడు. ముగ్గురి అంశల నుండీ సంతాన ప్రాప్తి వరదానం అతనికి లభించింది.

ముగ్గురు కుమారులతోటీ అనసూయాదేవి ఒడి నిండి ఉంది. శంకరాంశగా తపోమూర్తి అయిన దుర్వాస మహర్షి, బ్రహ్మాంశ నుండి సచరాచర పోషకుడైన చంద్రుడు, విష్ణ్వంశ నుండి త్రిముఖుడు, గౌర వర్ణుడు, జ్ఞానమూర్తి అయిన దత్తాత్రేయ ప్రభువూ అవతరించారు.

దత్తాత్రేయ భగవానుడు ఆదియుగంలో ప్రహ్లాదునకు ఉపదేష్టగా విరాజిల్లినాడు. అజగరముని వేషంలో అతడు ప్రహ్లాద స్వామికి అవధూత స్థితికి గురించి ఉపదేశించాడు. అలర్క మహారాజుకు ఆయన తత్త్వోపదేశం చేసాడు. కాలభైరవ చతుష్టయ పరివేష్టిడై. ఉన్మత్తుని వంటి వేషధారియైన ఆ సిద్ధుణ్ణి గుర్తించడం ఉచ్చ కోటికి చెందిన అధికారులకు మాత్రమే సాధ్యము. గిరినార్ ప్రభువుకు సిద్ధి పీఠ ముంది. దక్షిణాదిని దత్తాత్రేయోపాసనకు విశేష ప్రచారం ఉంది.

—0—

## యజ్ఞ భగవానుడు.

స్వాయంభువ మన్వంతరం – ఈ కల్ప ప్రథమ మన్వంతరంలో దేవతలు అనాహారం వల్ల క్షీణించి పోతూన్నారు. దేవతలు దుర్బలురు కావడం వల్ల వ్యక్తజగత్తు నాశనం కాసాగింది. వర్షం వాయు రగ్నులు, అన్న, పృథ్వి వ్యాధులు నిస్సత్వప్రాయం కాసాగాయి. వాటియందు ప్రమాద మేర్పడ సాగింది. యమరాజు మాత్రం ఏం చేస్తాడు ? అశక్తులు కావడమే ప్రాణులు చేసిన అపరాధం అని ఆయన గ్రహించాడు. వారిలో ప్రమాదం ఉంది. వారి సమ్మతిలో వ్యవస్థిత కృత్య మన్నది ఏదీ లేదు కూడ. ముల్లోకాలూ ఈ అవస్థలో త్రస్తమై పోతూన్నాయి.

భగవానుడు సదా ఆర్తుల పిలుపును వింటూనే వస్తున్నాడు. రుచి మహర్షి పత్ని అయిన ఆకూతి గర్భం నుండి ఆయన ప్రాదుర్భవించాడు. అతడు అగ్నిహోత్రాన్ని స్థాపించాడు. అతని నామం మీదనే అగ్నిహోత్రుడు యజ్ఞనామ వ్యవహృతు డయ్యాడు. హవనాల ద్వారా దేవతలు పుష్టు లయ్యారు. దేవతా శక్తివల్ల జగత్తు శక్తి సంపన్న మయింది. దేవతారాధనలు విడనాడీ తమూ్మ, పదార్థ శక్తినీ నాశనం చేసుకొనునట్టి

వర్తమాన యుగంలోని వారు ఈ విషయాలను ఎలా గ్రహించ గలుగుతారు? నేటి ప్రపంచానికి పదార్థమే కావాలి. దైవజగత్తు పరిత్యజించబడింది. ఈ అసురీ ప్రవృత్తిలో సంఘర్షణ ఉత్పాదనం. క్లేశాలే లభిస్తాయి. ఆ యజ్ఞ పురుష ప్రభువు దయ చూపును గాక!

—0—

## ఋషభదేవ భగవానుడు.

నాభి మహారాజు సంతానార్థం యజ్ఞం చేసాడు. తపః పూతులయిన ఋత్విజులు వేద మంత్రాలతో యజ్ఞ పురుషుని స్తుతించారు. శ్రీమన్నారాయణుడు సాక్షాత్కరించాడు. విప్రులు ఆ సౌందర్య, ఐశ్వర్య శక్తి ఘనసమ పుత్రుడు మహారాజుకు కలగాలని ప్రార్థించారు. అట్టివాడు అద్వితీయుని కన్న అన్యుడు మరెక్కడనుండి లభిస్తాడు. నాభిరాజు పత్ని అంకంలో పరమ తత్త్వమే ప్రకటించబడింది.

నాభి మహారాజు ఋషభదేవ కుమారునకు రాజ్యమిచ్చి వనాలకు వెళ్లిపోయాడు. పృథ్వీ సౌభాగ్యానికి దేవేంద్రుడు కూడ ఈర్ష్య పడ్డాడు. అఖిలేశుని ఆగమనంతో పృథ్వి నిజ సంపదతో స్వర్గాన్ని కూడ సిగ్గు పడేటట్లు చేసింది. వర్షాధిష్ఠాత అయిన మహేంద్రుడు తన పని కాపిచ్చాడు. వర్షాలు కురియకపోతే పృథ్వీ సౌందర్యం ఎక్కడుంటుంది? సస్యాలే కదా యిక్కడి సంపదలు. దేవేంద్రుడు సిగ్గుపడవలసి వచ్చింది. వర్షాలు పడడం ఆగలేకపోయాయి. ఋషభదేవుడు స్వశక్తితో వర్షాలు కురిపించ సాగాడు. చిట్ట చివరకు ఆ ధరానాధునికి తన కుమార్తె అయిన జయింతి నిచ్చి వివాహం చేసాడు. భూలోక స్వర్గలోకాల మధ్య సంబంధం స్థాపితమయ్యింది.

ఋషభ దేవునికి నూరుగురు కుమారులు కలిగారు. ఇందులో సర్వజ్యేష్ఠుడూ అయిన భరతుడు చక్రవర్తి అయ్యాడు. అగ్రజుడైన ఈ భరతుని

పేరుమీదనే మన దేశానికి భారతదేశ మన్న పేరు వచ్చింది. మిగిలిన కుమారులలో తొమ్మండుగురు బ్రహ్మర్షు లయ్యారు. 81 మంది మహా తపస్వు లయ్యారు. భరతునికి రాజ్యాభిషేకం చేసి భగవంతుడు వాన ప్రస్థాన్ని స్వీకరించాడు.

కాక, గో, మృగ, కపి ఆదిగా గల వాటి ఆచరణ వివసాదులు జడయోగాలు. ఇవి సిద్ధిదాయకాలు. సంయమనాన్ని సాధించడానికి ఆధా రాలు కూడ. ఋషభ భగవానుడు క్రమంగా వీటిని స్వాధీనం చేసుకు న్నాడు. కానీ వాటికి సంబంధించిన సిద్ధులను మాత్రం స్వీకరించ లేదు. ఆయన తపశ్చర్యను - సిద్ధులకోసం అనుకరించేవారు ఆ పరమ ప్రభువు ఆదర్శానికి దూరు లవుతారు.

ఆత్మానందమై ఉన్మాదమైన అయ్యవధూతావస్థ చెదరిన కేశపాశం మలావచ్ఛన్న శరీరం, భోజనాపేక్ష లేకపోవడం, దాహచింత లేకపోవడం ఎవరైనా పట్టుకువచ్చి నోటిలో అన్నం పెడితే స్వీకరించడం - శరీరానికి అవసరమైనప్పుడు ఎప్పుడుపడితే అపుడు, ఎక్కడపడితే అక్కడ మల విసర్జనం చేయడం - అయిపోతుంది. ఆ దివ్యదేహ విసర్జితమలం నిజ సౌరభంతో యోజన పర్యంతం దేశాన్ని సురభితం చేస్తూ ఉంటుంది. శరీర ధ్యానం లేనిచోట దేహభార పాలన ఎవరు చేస్తారు. ఇది ఆచరణీయం కాదు. ఇది అవస్థయే. శరీర స్మృతియే లేనివారిని ఎవరు సచేతనులను చేస్తారు? ఈ దశ శాస్త్రాతీతమైనది.

నోట రాళ్ళు పెట్టుకుని, నిరాహారంగా, మౌనంగా ఉన్మత్తునివలె భారతదేశ పశ్చిమ ప్రాంతంలోని అడవులలో ఋషభదేవ భగవానుడు భ్రమణం చేస్తూండేవాడు. ఆయన శరీరం తేజోమయమై పోయింది. కానీ ఆహారం లేకపోవడంచే కృశించిపోయింది. అడవిలో చెలరేగిన దావాగ్నికి దేహం ఆహుతి అయిపోయింది. జైనమతం ఋషభ భగవానుని ప్రథమ

తీర్థంకరునిగా స్వీకరిస్తుంది. ఆ దేవుని ఆచారాన్నే తరువాతి ఆచార్యులు వివరిస్తూ ప్రచారం చేసారు.

—0—

## ధన్వంతరి భగవానుడు

విషయం అర్థమయినా కాకపోయినా సంపూర్ణ జడచేతన జగత్తూ దైవజగత్తు నుండియే ప్రకటింపబడినదన్న విషయం పరమ సత్యం. అది పరస్పర వికసితమైనది కాదు. దేవదానవుల సమ్మిశ్రిత ప్రయాసానంతరం శాంతులయినమీదట క్షీరోదధిని స్వయంగా క్షీరసాగర శయనుడు మథిస్తూన్నాడు. హాలాహలం, కామధేనువు, కల్పవృక్షం, ఐరావతం ఉచ్చైశ్రవం కౌస్తుభ మణి, వారుణి, మహాశంఖం, చంద్రుడు, లక్ష్మి కదళీ వృక్షం క్రమంగా ప్రకటింపబడ్డాయి. అంతమందు అమృత పూర్ణ స్వర్ణ కలశాన్ని గైకొని శ్యామ వర్ణుడు, చతుర్భుజుడు అయిన ధన్వంతరి భగవానుడు ప్రకటింప బడ్డాడు.

అమృత వితరణానంతరం దేవేంద్రుని ప్రార్థనానుసారం ధన్వంతరి దేవ వైద్యునిగా పదవిని స్వీకరించాడు. అమరావతి అతనికి నివాస మయింది. కాలక్రమేణా పృథ్విపై మానవులు రోగాలవల్ల అత్యంత పీడితులు కాసాగారు. ఇంద్రుడు ధన్వంతరిని ప్రార్థించాడు. భగవానుడు పృథ్విపై కాశీ రాజుగు దివోదాస రూపంలో అవతరించాడు. ఈతని 'ధన్వంతరి సంహిత' ఆయుర్వేదానికి మూలగ్రంథ మయింది. ఆయుర్వేదానికి ఆద్యాచారుడైన సుశ్రుతుడు ధన్వంతరి భగవానుని నుండియే ఈ శాస్త్రోపదేశాన్ని పొందాడు.

—0—

# హంస భగవానుడు

'చిత్తం స్వయంగా త్రిగుణాత్మక మయింది. గుణాలు మూడూ చిత్తంలోనే ఉంటాయి. వీటి సంబంధం స్థిరమైనది. అట్టి దశలో నిస్త్రైగణ్యుని ప్రతిష్ఠ ఎలా సంభవం? సనకాది కుమారులు జగత్స్రష్టను పై విధంగా ప్రశ్నించారు. చిత్తం గుణహీనం కాకుంటే మోక్షం సంభవించే దెట్లు? హి.దూ ధర్మంయొక్క పరమలక్ష్యం మోక్షమే. అదియే సిద్ధించకపోతే ధర్మాలన్నీ వ్యర్థమే అయిపోతాయి. బ్రహ్మగారు విశేషంగా యోచించారు. ప్రశ్నలో సందేహబీజ మెక్కడున్నదీ తెలియడం లేదు. ఆయన ఆదిపురుషుని ధ్యానించ సాగడు.

"మీ రెవరు?" అక్కడ సహస్ర సహస్ర సంఖ్యలు చంద్రజ్యోత్స్నలు రాశీభూతమై ఉన్నాయా? అన్నట్లుగా ఉన్న ఓ మహా హంస సాక్షాత్కరించింది. పుత్ర సమేతంగా బ్రహ్మదేవుడు దానికి అర్ఘ్యాన్ని అర్పించి పరిచయాన్ని తెలుసుకోగోరాడు.

'నే నేమిటి?' అన్న విషయాన్ని స్వయంగా మీరే నిర్ణయించాలి. హంస వాణిలో విచిత్ర భంగిమ గోచరిస్తూన్నది. 'ఆత్మలో భేదమేమీ లేదు. పరిచయమేదీలేదు. శరీర దృష్ట్యా కూడా సర్వులలో పంచతత్త్వాలే ఉన్నాయి. వాటియందు కూడ ఎట్టి విలక్షణాలూ లేవు. మీరందరూ బ్రహ్మజ్ఞానులు. గుణాలలో చిత్తమున్నదా? లేక చిత్తంలో గుణా లున్నాయా? అన్న విషయమై మీరందరూ యోచించండి. నాలో చిత్త, గుణాలూ రెండూ ఉన్నాయి. రెండూ లేవు. స్వప్నంలో చూసేవాడూ, చూసే క్రియ, దృశ్యమూ - ఇవన్నీ భిన్నభిన్నంగా ఉన్నాయా?" భగవద్వాణి సందేహాన్ని నిరాకరణ చేసింది. బ్రహ్మ సమేతంగా కుమారు లందరూ హంస భగవానుణ్ణి విధ్యనుసారం పూజించారు.

—0—

# మోహినీ రూపంలో భగవానుడు

క్షీరసాగర మథనం జరిగింది. ప్రతి వస్తువుకోసం పోరాడుతున్నట్టి దైత్యులు ధన్వంతరి ప్రకటింపబడగానే అతని హస్తాలనుండి అమృత కలశాన్ని గైకొని పారిపోయారు. అందులో ప్రతి ఒక్కడూ ప్రప్రథమంగా అమృతపానం చెయ్యాలనుకుంటున్నాడు. ఎవరికీ ఎవరిమీదా నమ్మకం లేదు. "ఒక్కడే అంతా తాగివేస్తే" కలశానికై ఒకళ్ళమీద ఒకళ్ళు విరుచుకు పడసాగారు. దేవతలు నిరాశగా నిలబడిపోయారు. ఈ ద్వంద్వం తొలగకపోతే అమృతం వ్యర్థంగా నేలపాలై పోతుందని అసురులు కూడ గ్రహించసాగారు. సమాధానమేదీ కానరావడం లేదు.

"సుందరీ! మే మందరం కశ్యప మహర్షి పుత్రులం - ఈ కలశలో ఉన్న ద్రవం కోసం మాలో వివాదం జరుగుతూన్నది. మాకు దీనిని నువ్వు సమంగా విభజించి యిస్తే దయ చూపినదాన వవుతావు. మేము దీనికోసం సమంగా శ్రమించినాము". ఓ అపురూప లావణ్యవతి అయిన స్త్రీ అక్కడ ప్రత్యక్ష మవుతుంది. సర్వులూ ఆమె రూపానికి ముగ్ధులై పోయారు. సర్వులూ ఆమెను ఆకర్షించ గోరుతూన్నారు. అసురులు ఆమెనే మధ్యస్థగా చేయగోరారు. అందరూ ఏకాభిప్రాయానికి వచ్చారు.

"మీకు నా కుల, శీలాదుల విషయం తెలియదు కదా! మీరు నన్నెలా విశ్వసిస్తూన్నారు?" ఆ స్త్రీ తన కోకిల కంఠం మధురిమ భ్రూవిలాస, మందహాసాదులతో అక్కడి వాతావరణాన్ని నింపివేసింది. ఆ ప్రత్యాఖ్యానంతో వారు అధిక విశ్వస్తు లయ్యారు.

"నేను ఉచితంగాకానీ అనుచితంగాకానీ ఎలా పంపకం చేసినా మీరు మధ్యలో ఆటంకం కలిగించరాదు. అందుకు మీ రంగీకరిస్తేనే నే నీ పని

పూర్తిచేస్తాను. విషయం బాగానే ఉంది. మధ్యస్థురాలి నిర్ణయంలో తాము ఆటంకాన్ని కలుగజేస్తే నిర్ణయం ఎలా అవుతుంది?

దేవ దానవు లందరూ స్నానం చేసారు. నూతన వస్త్రాలను ధరించారు. అగ్నికి ఆహుతు లిచ్చారు. విప్రులు స్వస్తి వాక్యాలు పలికారు. తరువాత పూర్వాగ్ర కుశలు గల ఆసనాలపై పంక్తులలో కూర్చున్నారు. ఆ స్త్రీ ఆదేశానుసారం దేవదానవులు వేర్వేరు పంక్తులలో కూర్చున్నారు.

"వీరు దానవుడు" సూర్య చంద్రులు నేత్ర సంకేతం చేసారు. ఆ మోహిని రాక్షసుల దగ్గర నుండి పురోగమిస్తూ దేవతలచే అమృతపానం చేయిస్తూన్నది. అసురులు ఆమె ప్రేమను పొందాలనుకుంటూన్నారు. ఆమె భావ భంగిమలకు ఆమె ముగ్ధురాలై పోయింది. కలహించమని ఓ స్త్రీకి మాట యిచ్చి వాగ్దాన భంగం చేయడం ఉచితం కాదు కదా! వారు మౌనంగా కూర్చున్నారు. ఛాయా పుత్రుడైన స్వర్భాను (రాహువు) కన్న వాడు ధైర్యాన్ని వహించ లేక పోయాడు. వాడు దేవతల రూపాన్ని ధరించి చంద్ర సూర్యుల సమీపంలో కూర్చున్నాడు. వానికి అమృతం లభించగానే గుక్క దిగకుండా దేవత లిద్దరూ సంకేతం చేసారు.

"ఈమె మోహిని కాదు—శ్రీహరియే" అసురులు ఉలిక్కి పడ్డారు. మోహిని-చతుర్భుజుడు, ఘన శ్యాముడు, పీతాంబరధారి యైన పురుషునిగా మారిపోయింది. ఆ పరమ ప్రభువు చక్రం ద్వారా రాహు యొక్క మస్తకం తెగి పడింది. దానవులు శస్త్రాలు తీసారు. దేవాసుర యుద్ధం ఆరంభమయింది.

భగవంతునిది ఇది నిత్య లీల. జగత్తులో కూడ ఆతని రూపం ఏకైకమైనదే. 'కామినాం బహు మన్తవ్యం సంకల్ప ప్రభవోదయమ్"

కామనా వశుడైన పురుషుని అభీష్టసిద్ధికి సర్వమూ జరుగుతుంటాయి ఈ దృశ్య జగత్తూ—ఇందలి పదార్థాలూ ఈ ఆకర్షణ—ఇదంతా ఆ మాయాపతి యొక్క మోహినియే. సర్వులూ కామవశులై అతనిని విస్మరించి ఈ మాయా రూప ముగ్ధులయి పోయాయి. ఈ అసుర భావంతో అమృతం నుండి వంచితులై పోయారు. ఆ ప్రభువు దయ చూపించగలిగిన నాడే ఆయన వాస్తవిక రూపం బుద్ధిలో ప్రతిష్ఠిత మవుతుంది.

శ్లో. అసద విషయ మంఘ్రిం భావగమ్యం ప్రపన్నా
నమృత మమరవర్యా నాశయత్ సింధు మధ్యమ్
కపట యువతి వేషో మోహయన్ యః సురారీ—
స్తమహముపసృతీనాం కామపూరం నతోఽస్మి.

—0—

## హరి భగవానుడు

అధి దేవ జగద్విషయం :—

క్షీరసాగర మధ్యభాగంలో విశాల ద్వీపం ఉంది. దానిపై భగవానుని ఋతుమన్నామక క్రీడా కాననం ఉంది. కాననంలో యూథపతి అయిన గజేంద్రుడు తన కరిణులతో, కలభాది అన్యగజాదులతో స్వేచ్ఛగా విహరిస్తున్నాడు. అగస్త్యమహర్షికి అభ్యుత్థానం యివ్వకపోవడంవల్ల సుద్యుమ్న మహారాజు శప్తుడై ఈ కుంజర యోనిలోకి వచ్చాడు. దాని అమిత పరాక్రమం ముందు సింహాదులు కూడ తుచ్ఛమైనవిగానే ఉన్నాయి. అవి ఆ గజేంద్రుని గండమండలమదధారాగంధ మాత్రానికి దూరంనుండియే పారిపోతూన్నాయి.

గ్రీష్మ ఋతువు, మధ్యాహ్నకాలం గజేంద్రునికి దాహం వేసింది. తొండం ఎత్తి వాసన చూసాడు. జలగంధం లభించింది. మార్గంలోని కదళీ కాననాన్ని తొక్కివేసుకుంటూ తన యూథంతో సరోవరం వరకూ వచ్చారు. కమలపుష్ప సంభరితమైన ఆ స్వచ్ఛ సరోవరం గజముల క్రీడచే క్షుబ్ధమై పోయింది. కలభాలు తొండాలతో జలాలను వెదజల్లుతూన్నాయి. గజేంద్రుడు వాటిచే స్నానం చేయిస్తూ తన తొండంతో వాటిచే జలాలను పానం చేయిస్తూ స్వయంగా వాటిచే తాను స్నాతు డవుతూన్నాడు. పరివారమంతా ప్రేమతో అక్కణ్ణి సత్కరిస్తూన్నాది.

ఎక్కడనుండి వచ్చినదో తెలియదు- ఓ మొసలి వచ్చి గజేంద్రుని చరణాన్ని పట్టుకుంది. అతడు తొండమెత్తి ఛీత్కారం చేసాడు. బలాన్ని ప్రదర్శించాడు. కరిణులన్నీ తమ తొండాలతో ఆతనికి సహకరించాయి. అవి జలాలలోకీ, బయటకూ పరుగులు తీయ సాగాయి. ఏదీ సఫలం కాలేదు. గంధర్వ శ్రేష్ఠుడయిన హూహూ - దేవల మహర్షి శాపంవల్ల గ్రాహమైపోయాడు. వాని పరాక్రమం కూడ సామాన్యమైనది కాదు. గజేంద్రుడు బయటకు లాగాలనుకుంటూంటే గ్రాహం లోపలికి లాగాలనుకుంటూంది. జలాలు బురద అయిపోయాయి. కమలదళాలు మలినమైపోయాయి. జల జంతువులు వ్యాకులమై పోయాయి. సహస్ర వర్ష పర్యంతం ఈ సంఘర్షణ కొనసాగుతూనే ఉంది.

గజేంద్రుని బలం సన్నగిల్ల సాగింది. జలాల్లో జలజంతువుతో అతడు ఎంతకాలం యుద్ధం చెయ్యగలడు? ఇక మునిగిపోతాడు. నిలవలేక పోతూన్నాడు. శిథిల శరీరం లాగబడిపోతూన్నది. తొండంతో ఓ కమల పుష్పాన్ని వుంచి పైకెత్తి - విశ్వేశ్వరా! జనార్దనా! నారాయణా! అని ఆర్తనాదం చెయ్యసాగాడు.

హరిమేధసఋషి పత్ని అయిన హరిణీ దేవియందు అవతరించిన భగవానుడు గరుడారూఢుడై పరుగెత్తాడు. గజేంద్రుడు ఆర్తనాదం చేస్తూనే ఉన్నాడు. బ్రహ్మాదులు గజేంద్రునితో కలిసి ఆ దేవదేవుణ్ణి స్తుతిస్తూనే ఉన్నారు. చక్రం మెరిసింది. గ్రాహం తన శరీరం నుండి విడివడి పునః గంధర్వ రూపాన్ని దాల్చింది. గజేంద్రుని ప్రభువు తన చేతులతో లేవనెత్తాడు. అతడు ప్రభు స్పర్శను పొంది ఆతని దివ్య నిత్య పార్షదుడయ్యాడు.

—0—

## హయగ్రీవ భగవానుడు

క్షీర సాగరంలో అనంతశయనుడైన ప్రభువు యొక్క నాభికమలం నుండి పద్మం ఆవిర్భవించింది. పద్మకర్ణిక నుండి సిందూరారుణ చతుర్ముఖుడైన లోకస్రష్ట ప్రాదుర్భవించాడు. క్షీరసాగరం నుండి రెండు బిందువులు కమలంపై పడ్డాయి. అది చేతనాత్మకమైన నాభీ పద్మం - బిందువులు రెండూ సజీవమయ్యాయి. వారే ఆది దైత్యులయిన మధుకైటభులు. దైత్యులు కమల కర్ణికపై ఆసీనుడైయున్న బ్రహ్మను చూసారు. అతడు ఏకాగ్ర మనస్వియై భగవంతుని నిఃశ్వాస నుండి అవతరిస్తున్న శ్రుతులను గ్రహిస్తున్నాడు. దైత్యులు శ్రుతిని అపహరించి అక్కడనుండి క్రిందకు పారిపోయారు. ఆదిలోనే అనధికారులకు శ్రుతి ప్రాప్తియా? బ్రహ్మ చంచలుడై పోయాడు. అతడు భగవంతుణ్ణి స్తుతించ సాగాడు. పరమ ప్రభువు ప్రసన్నుడయ్యాడు. హయగ్రీవధరుడై దైత్యులను అంతం చేసి శ్రుతులను ఉద్ధరించాడు.

మరో కల్పంలోని విషయం

దితి పుత్రుడైన హయగ్రీవ దానవుడు సరస్వతీ నదీతీరంలో మహోగ్ర తపస్సు చేస్తున్నాడు. మహామాయ ప్రసన్నురాలయింది.

వరాన్ని కోరుకోమంది. దైత్యునికి అమరత్వమా? అసురభావాపన్ను దేవ డైనా సరే! అమరుడెలా అవుతాడు? 'హయగ్రీవుడు వినా నన్ను ఎవరూ అంతం చేయజాలకుందురుగాక! నన్ను స్వయంగా నే నెందుకు అంతం చేసుకుంటాను? - అనుకున్నాడా దానవుడు. 'తథాస్తు'! అంది మహామాయాశక్తి. తన కపటం సాగింపనుకున్నాడు దైత్యుడు. వా డమరు డయ్యాడు.

సాత్త్వికత్వం లేకపోతే విశ్వానికి అమరత్వం అభిశాప మవుతుంది. హయగ్రీవ దానవుడు తన అసురత్వాన్ని చరితార్థం చేసు కుంటూన్నాడు దేవతలు వాణ్ణి జయించలేక పోతూన్నారు. ధర్మ మర్యాదలు నాశనమై పోతూన్నాయి. ఈ అధర్మాన్ని సర్వేశ్వరుడు ఎంత కాలమని సాగనిస్తాడు? అంగారక తప్తమైన జడలతో నోటి నుండి అగ్నిజ్వాలలు వెడలు గ్రక్కుతూన్న హయశీర్షుకు ప్రకటితుడు కావడం చూసాడు. హయగ్రీవ దానవుడు ఆ జ్వాలల్లో పతంగం వలె భస్మమై పోయాడు.

—0—

## ధ్రువునికై భగవదవతారం.

సర్వ మార్గ నిర్దేశకులకూ మార్గ దర్శకుడు. చల నక్షత్రాలలో స్థిరుడు, శుభ కార్యాలలో స్మరింప దగిన వాడు. సమస్త నక్షత్రమండలం చే పరిక్రమింపబడు వాడు, భగవంతుని అచ్యుత అవిచలధామాధిష్ఠాత అయిన ధృవుని విషయం —

మను పుత్రుడైన ఉత్తానపాదుడు తన చిన్న రాణి అయిన సురుచి యందు విశేషాకర్షణ కలిగి చరిస్తూన్నాడు. పెద్ద రాణి అయిన సునీతి కొడుకు ధ్రువుడు. తండ్రి ఒడిలో కూర్చున్నాడు. పతి ప్రేమ గర్వితురా

లయిన సురుచి బాలుని బలాత్కారంగా బయటకు లాగి వేసింది. "నీకు తండ్రి ఒడీ, సింహాసనమూ కావాలంటే భగవదారాధన చేసి నా గర్భం నుండి ఆవిర్భవించు. వీటిపై నా కుమారుడైన ఉత్తమునికే సర్వాధికారా లున్నాయి" అంది.

"నాయనా! నీ సవతి తల్లి వాస్తవమే చెప్పింది. భగవంతుడే నీకు నీ పితృ సింహాసనాన్నే కాదు సర్వోత్కృష్ట స్థానాన్ని ప్రసాదించ గలడు" సునీతి నేత్రాలు శోభ భరితా లయ్యాయి. ప్రాణ ప్రియుడైన ఆమె కుమారుడు తిరస్కారం వల్ల వెక్కి వెక్కి ఏడుస్తున్నాడు. ఆమె అతణ్ణి ఎలా ఓదార్చ గలుగు తుంది?

"నా తండ్రీ, నా తాతా. మరెవరూ కూడ పొందజాలనట్టి పదాన్ని నేను కోరుతున్నాను." పంచవర్ష ప్రాయుడైన ధ్రువ బాలకుడు ఇంటి నుండి తల్లి మాటలపై గాఢ విశ్వాసంతో బయలు దేరాడు. మార్గంలో నారద దేవర్షి అతనికి నచ్చ జెప్పాడు. త్రిప్పాలని ప్రయత్నించాడు. సంతోషోపదేశం చేసాడు. ఏ విషయాలూ ధ్రువుని సంకల్పాన్ని మార్చ లేక పోయాయి. ధానితో దేవర్షి ద్రవించి ద్వాదశాక్షరీ మంత్రోపదేశం చేసి యమునా తీరంలోని మధు వనానికి వెళ్ళమన్నాడు.

ధ్రువుడు బాలకుడే అగు గాక! కానీ అది ఆయుయుగానికి సంబంధించిన నిష్ఠ. విశ్వాసాలతో కూడినది. ప్రథమ మాసంలో కపిత్థ, బదరి, ఫలాలనూ, రెండవ మాసంలో ఎండు టాకులను, తృతీయ మాసంలో జలాలను నాల్గవ మాసంలో కేవలం వాయువునూ ఇవి కూడ నిత్యం కాదు. వీటిని గ్రహించే అవధి కూడ విశేషంగా ఉండేది. పంచమ మాసంలో బాలకుడు ఒంటి కాలి మీద నిలబడి పోయాడు. శ్వాసించడాన్ని బంధించి వేసాడు. మంత్రాధిష్ఠాత అయిన వాసుదేవుని యందు చిత్తం ఏకాగ్రమై పోయింది.

బాహ్యాన్ని దర్శించే వానికి దేవతలు విఘ్నం కలగజేస్తారు. శీత, వాత, ఆతప, సర్ప, వ్యాఘ్రి వసంతాదు లతణ్ణి ఏమి చేస్తాయి? శ్వాసించని వాణ్ణి, శరీర స్మృతి లేని వాణ్ణి ఎవరేమి చేస్తారు? దేవతలకు కష్టాలు వర్ధిల్ల సాగాయి. ధ్రువుడు జగదాధారుని యందు ఏకాగ్రుడై శ్వాసను బంధించి వేసాడు. దేవతలకు శ్వాసరోధ, స్వతః జరుగ సాగింది. వారు మహా పీడ పొందుతూన్నారు. వారు — ఆ బాలకుని తపస్సు నుండి నివృత్తుని చేయ భగవంతుని ప్రార్థించ సాగారు.

హృదయ గతమైన ఆ జ్యోతి అంతర్నిహితమై పోతుంది. వ్యాకులుడైన ధ్రువుడు కనులు తెరిచాడు, చకితంగా చూస్తున్నాడు. అతడే సునీల, సుమధుర. చతుర్భుజ, వనమాలి, కమలలోచనుడు రత్న కిరీటి బాహ్యంలో ప్రత్యక్షమై నిలిచాడు. ధ్రువుడు అజ్ఞాన బాలకుడు — అతడు చేతులు జోడించాడు. భగవంతుణ్ణి స్తుతించాలని విని ఉన్నాడు. ఏం చెయ్యాలి? ఎలా స్తుతించాలి. అతని కేమీ తెలియదు. ఆ సర్వజ్ఞుడు మందస్మితం చేసి తన హస్తాన్ని ముందుకు జాపాడు కరస్థ శ్రుతి రూప శంఖం తీసుకొని కపోల భాగాన్ని స్పృశించాడు. బాలకుని మానసంలో హంసవాహిని జాగ్రిత మయింది.

ధ్రువునికి అవిచలపదం వరంగా లభించింది. కానీ అతడు ప్రసన్నంగా లేడు. సర్వేశ్వరుని పొందిన తరువాత కూడా మరి యాచన ఏమిటి? అతణ్ణే శాశ్వతంగా పొందాలి. ఉత్తాన పాద చక్రవర్తి ధ్రువుడు వనాలకు పోయినప్పటి నుండీ అతణ్ణి గురించే చింతించ సాగాడు. అతని పొరబాటు అతని హృదయానికి శూలమై పోయింది. ధ్రువునికి తండ్రి స్వాగతం పలికాడు. సవతి తల్లి ధ్రువుణ్ణి కన్న తల్లిలా కలిసింది. విశ్వేశ్వరుడు ప్రసన్నుడయిన వానిపై ప్రసన్నులు కాని వారెవరుంటారు?

తండ్రి ధ్రువుని సింహాసనాభిషిక్తుని చేసి స్వయంగా వానప్రస్థాన్ని స్వీకరించి తపస్యార్థం వెళ్ళిపోయాడు.

ధ్రువుడు ప్రభువయ్యాడు. మృగయా వినోదియై అతని తమ్ముడైన ఉత్తముడు అడవులకు వెళ్ళాడు. కుబేరానుచరు డెవడో ఒకడు ఉత్తముని అంతం చేసాడు. చేసాడు. ఉత్తముని తల్లి వనాలకు వెళ్లి పుత్రశోకంతో దావాగ్నిలో భస్మమైపోయింది. ధ్రువుడు భ్రాతృవధచే కుపితుడై కుబేరునిపై దండెత్తాడు యక్షు లెందరో మరణించారు. మను మహారాజు ధ్రువుని శాంతింపజేసాడు క్రోధం శాంతించిన తరువాత కుబేరుడు దర్శనమిచ్చి అతన్ని ఓదార్చి వరమిచ్చాడు.

ప్రపంచంలో ప్రారబ్ధం యింకా శేషించి ఉంది. ధ్రువున్ని తీసుకుని వెళ్ళాలని దివ్య విమానం వచ్చింది విపుల స్వస్తి వచనాల మధ్య ధ్రువుడు విమానారోహణ చేస్తున్నాడు. 'మర్త్యలోకంలోని ప్రాణులన్నింటినీ నేను స్పృశిస్తాను. మృత్యువు ప్రార్థించింది. ప్రార్థనను మించిన అధిక శక్తిలేదు. ధ్రువుడు నవ్వాడు నీకు నా స్పర్శ లభించును గాక!" మృత్యు మస్తకంపై పాదముంచి అతడు విమానం ఎక్కాడు. మార్గంలో అతనికి తన తల్లి స్మరణకు వచ్చింది. మెల్మేలు - ఎక్కడైనా అట్టి బిడ్డ తల్లి మర్త్య లోకంలో ఉంటుందా? ఆమె ధ్రువుని కన్న ముందు వెళ్లుతూన్నది.

అవిచలధామం ధ్రువునికి లభించింది. ధ్రువు డక్కడ యిప్పుడు కూడ భగవదుపాసన చేస్తున్నాడు. ఉత్తర దిశలో ఏకైక స్థానంలో జ్యోతిర్మయధ్రువ ధామంలో రాత్రివేళ నిర్మల గగనంలో ధ్రువతార కనిపిస్తూంటుంది.

—0—

# పృథు మహారాజు రూపంలో భగవానుడు.

'కుపుత్రుడుండడం కంటె పుత్రహీనుడుగా ఉండడమే శ్రేయస్కరము.' అంగుడనే మహారాజు దేవయాగం చేసి పొందిన పుత్రుడు ఘోర కర్ముడయ్యాడు. అతడు చేసిన ఉపద్రవాలకు ప్రజలు అల్లల్లాడిపోసాగారు. దండించడంద్వారా కూడ అతణ్ణి అదుపులోకి తీసుకురాలేకపోయారు. మహారాజుకు వైరాగ్య మేర్పడిపోయింది. రాత్రికి రాత్రియే అతడు మౌనంగా అజ్ఞాతారణ్యంలోకి వెళ్ళిపోయాడు.

'ఎవరూ యాగాలు చెయ్యరాదు. ఎవరూ ఏ దేవతనూ పూజించరాదు. ఏకమాత్రుడైన ప్రభువే ప్రజలకు ఆరాధ్యుడు. ఆజ్ఞాభంగం చేసేవారు కఠోర దండానికి పాత్రులవుతారు.' భేరీ నాదంతో బాటు ప్రతి గ్రామంలోనూ ఘోషణ జరుగుతూన్నది. అంగమహారాజు జాడ ఎవరికీ తెలియడం లేదు. ఋషులు అతని కుమారుడైన వేనుణ్ణి సింహాసనం మీద కూర్చో బెట్టారు. రాజ్యాన్ని పొందుతూనే అతడీ విధంగా ప్రకటనలు చేయించాడు.

రాజా ! యాగాలకు యజ్ఞపతి అయిన విష్ణు భగవానుడు సంతుష్టుడవుతాడు. అతడు ప్రసన్నుడయితే మీకూ, మీ ప్రజలకూ శుభాలు చేకూడుతాయి. "ఋషిగణం వేనునికి నచ్చచెప్పాలని సమావేశులై వచ్చి ప్రయత్నించారు. ఆ మదోన్మత్తుడు వారిని హేళన చేసాడు. ఋషుల రోషం హుంకార సమేతంగా క్షణంలోనే బ్రహ్మాస్త్ర శక్తిగా మారింది. వేనుడు అంతమైపోయాడు. వేనుని తల్లి అయిన సునీథ పుత్రప్రేమ వశురాలై అతని శరీరాన్ని సురక్షితంగా ఉంచింది.

ఇతడు సాక్షాత్తూ జగదీశ్వరాంశమే. దూర్వాదళ శ్యాముడు, ప్రలంబ బాహువు, కమలాక్షుడు అయిన పురుషుని తిలకించి ఋషిగణాలు

ప్రసన్నమయ్యాయి. అరాజకత్వం వర్ధిల్లడంతో దస్యులు పెరిగిపోయారు. చౌర్యం, బలప్రయోగం, మర్యాదానాశనం పరస్వహరణాదులు అధికం కాసాగాయి. శాసకుడు అత్యవసరమైపోయాడు. ఋషులు సమావేశమై వేనుని శరీరాన్ని మథించసాగారు. అతని ఊరువులనుండి హ్రస్వకాయులు, కృష్ణవర్ణులూ అయిన పురుషులు ప్రభవించారు. వారి సంతానం నిషాదులుగా వ్యవహరింపబడింది. మంథనకార్యం కొనసాగుతూన్నది. దక్షిణ హస్తం నుండి పృధువూ, వామబాహువు నుండి అతని నిత్య సహచరి, లక్ష్మీ స్వరూపురాలు అయిన ఆది సతి అయిన అర్చి ప్రకటింపబడింది.

ప్రభూ! మేమందరం ఆకలితో మృతప్రాయులమై పోయాము. మమ్మల్ని రక్షించండి. "విశ్వంలోకి ప్రథమప్రభు సన్నిధానంలో ప్రజలు ఆర్తనాదాలు చేసారు. భూమండలంలో ప్రథమంగా క్షామ మేర్పడింది. ఫలాలూ అన్నమూ ఏవీ లేవు. వనాలు శుష్కించి పోతున్నాయి. వేనుని అత్యాచారంవల్ల దేవశక్తి క్షుభితమై పోయింది. దేవతల రోషం మానవాభ్యుదయ ఘాతుకమే అవుతుంది. ఆచారహీనమైన సమాజం కర్మ రహితమై పోయింది. త్రేతాయుగారంభంలో పదార్థాలు అనుభవార్థం కాదు-ఉత్పన్నమయ్యేది. ధాత్రి వాటి ఉత్పాదనను కేవలం యజ్ఞార్థం చేసేది. మానవులు కేవలం యజ్ఞావశేష భోగులు మాత్రమే. మానవులు ఏ పదార్థాలను తమవిగా భావించసాగారో? ధాత్రి వాటిని ఉత్పన్నం చేయడం మానివేసింది.

"ఈ మేదిని - నన్ను అవహేళన చేసింది." పృధువు ప్రజల ఆర్తనాదాలను ఆలకించాడు. ధాత్రి ఎందుకు ఆహారాన్నీయదు! నేత్రాలు ఎర్రవారాయి. ఆజగవ ధనుస్సుపై బాణాన్ని అతడు ఎక్కు పెట్టారు. 'నేను దీని మేధస్సుతో సర్వులకూ తృప్తిని కలిగిస్తాను, లోకాన్ని నా

యోగశక్తి ధారణ చేస్తుంది.' అతని యోగమాయయే కదా లోకధారణ చేసేది.

'దేవా ! నన్ను క్షమించు" కంపిస్తూ భయ భీతయై గోరూప ధారిణియై శరణాపన్నురాలయి పృథ్వి నిలబడింది. వర్ష జలాలు నిలబడగలుగునట్లు నన్ను సమంగా చెయ్యి. ప్రభూ ! యోగ్యమైన వత్స ఉంటే నేను కామధేనువును. (అభీష్ట ఫలాలను ప్రసాదించునది)

పృథువు గోరూపధారిణి అయిన పృథ్విని పితికాడు భూమి సమానం చేయబడింది. కృషి ఆరంభమయింది. మానవులు - తరు గుహా వాసాలను విడనాడారు. సమాజాలు ఏర్పడ్డాయి. నగర, గ్రామ, ఖేట, ఖర్వటాలు తయారుచేయబడినాయి. ఈ రీతిగా పృథువు ప్రజా వ్యవస్థ చేసాడు.

పృథువు ధాత్రిని పుత్రిగా స్వీకరించాడు. నాటినుండీ పృథ్వి అని పిలువబడసాగింది. అతడే ప్రథమ నరేశు డయ్యాడు. నగర గ్రామాల నేర్పాటుచేసి వర్తమాన, సంస్కృతి, సభ్యత్వాలకు అతడే శ్రీకారం చుట్టాడు. జీవితం భోగార్థం కాదు, ఆరాధనార్థమే - అది శాసకుడైన పృథు మహారాజు మానవ మాత్రులకు ఇచ్చిన ఆదేశ మిదియే. అతని ఆదేశానుసారం మానవ మాత్రులు నడచునంతకాలం సుఖశాంతులు సదా లభిస్తాయి ఆ మహిమాన్వితుని ఆదేశాన్ని భగ్నం చేసినవారు పీడ, సంఘర్షణ, చింతలలో వేదన చెందక తప్పదు.

—0—

## వ్యాస భగవానుడు

పరాశర నందనుడైన కృష్ణద్వైపాయనుడు వ్యాసుడుగా జగత్త్రయ ఖ్యాతి చెందాడు. ప్రభవిస్తూనే అతడు తల్లి దగ్గర సెలవు తీసుకుని తప

స్వార్థం వెళ్ళిపోయాడు. ద్వీపంలో జన్మించడం వల్ల వ్యాసుఁవారికి ద్వైపాయన నామం ఏర్పడింది. ఘన నీలవర్ణుడు కావడం వల్ల ఆతఁడు కృష్ణద్వైపాయను డని వ్యవహరింపబడ్డాడు.

ఆది యుగంలో వేదం ఒక్కటిగా ఉండేది. అంగిరస మహర్షి అందునుండి సరళమై భౌతికోపయోగ కారకమైన ఛందస్సులను కాలాంతరంలో సంగృహీతం చేసాడు. ఈ సంగ్రహానికి ఛాందసమనీ ఆంగీరసమనీ అథర్వ వేదమనీ పేరు. శేషభాగం ఏకరూపంలోనే ఉంది. వ్యాస భగవానుడు అందలి ఋక్కులను గానయోగ్యమైన మంత్రాలనూ, గద్య భాగాన్ని వేర్వేరుగా సంకలితం చేసాడు. ఈ విధంగా ఋక్సామ యజుర్వేదాల వర్తమాన స్వరూపం నిశ్చిత మయింది. ఈ కార్యం ద్వారా ఆతఁడు వేదవ్యాసు డయ్యాడు.

స్త్రీ, శూద్ర, పతిత ద్విజులు వేదాధ్యయనాధికారులు కారు. ఉత్తరోత్తరా ద్విజ బంధువుల సంఖ్య వర్ధిలసాగింది. అవి ఉద్ధరించబడాలికదా! వేదార్థ దర్శన శక్తితో బాటు అనాది పురాణాలుకూడ లుప్తమైపోయాయి. వ్యాస భగవానుడు పురాణ సంకలనం చేసాడు నిష్ఠానుకూలంగా వాటిలో ఆరాధ్య దేవతయొక్క రూప ప్రతిష్ఠ జరిగింది. వేదార్థం సర్వులకూ సహజ సులభ మయింది. అష్టాదశపురాణాతిరిక్తంగా అనేక ఉప పురాణాలూ, అన్య గ్రంథాలూ కూడ ఉన్నాయి.

పురాణాలు మహా విస్తృతంగా ఉన్నాయి, వాటిలో కల్ప భేదంవల్ల చరిత్రలో భేదాలు వచ్చాయి. చరిత్రలన్నీ ఈ కల్పానురూపంగానూ, సర్వ ధర్మార్థ కామ మోక్ష సంబంధమైన సిద్ధాంతాలను సమావేశపరచే భావంతో మహాభారతాన్ని రచించాడు. మహాభారతం పంచమవేద మన బడింది. శ్రుతులయందు గల సర్వస్వాన్నీ వ్యాసర్షి మహాభారతంలో పొందు పరచాడు. వ్యాసభగవానుడు చెప్పుకుపోతుంటే ప్రతిజ్ఞాబద్ధుడైన

గణేశ భగవానుడు వ్రాసుకుంటూ పోయాడు. ఈ విధంగా పంచమవేదం లిపి బద్ధ మయింది.

ఉపాసన, సాధనల ప్రతిష్ఠ దర్శన శాస్త్రం ద్వారా జరుగుతుంది. శ్రుతులయందు భగవంతుని ఏ సర్వశేష రూపమయితే ప్రతిపాదింపబడినదో - దానిని ఏ దర్శనమూ వ్యక్తం చేయలేదు. వ్యాసదేవుడు ఆ సిద్ధాంతాలను సూత్ర రూపంలో గ్రథితం చేసాడు.

ఆ సూత్రగ్రంథమే వేదాంత దర్శనమనీ, ఉత్తర పూర్వ మీమాంస అనీ వ్యవహరింపబడుతున్నది. మనదేశ సంప్రదాయంలో దానిని అంగీకరించియే పురోగమించునట్టి ప్రాచీన ప్రణాళిక ఏర్పడింది. వేద వ్యాస భగవానుడు కల్పాంత పర్యంతం ఉంటాడు. ఆదిశంకరాచార్యులవారు అతణ్ణి దర్శించ గలిగారు. ఇంకా మహాపురుషులైన వారెందరికో ఆయన దర్శనం లభించినట్లు వర్ణనలు లభిస్తున్నాయి. ఆయన స్థానీయాశ్రమం బదరీనాథ ధామము. కానీ ఆయన లోకంలో పర్యటిస్తూంటాడు. ఉచ్చ కోటికి చెందిన అధికారులు ఆయన సందర్శన భాగ్యాన్ని పొందుతూంటారు.

వర్తమాన హిందూ సంస్కృతి స్వరూపం వ్యాసభగవానుని ద్వారానే ఏర్పడి అలంకృతమై ఉంది. అనాదియైన ఈ సనాతన సంస్కృతి వ్యాసర్షి విరచిత పురాణ, మహాభారతాది గ్రంథాలపై ఆధారపడి ఉంది. 'సాక్షా ద్వ్యాసో నారాయణో హరిః' సాక్షాత్తూ శ్రీహరి భగవానుడే వ్యాస రూపాన అవతరించి కలియుగ మానవులకోసం వేద తాత్పర్యాన్ని సరళం చేసాడు.

—0—

## ఆగస్టు మాసంలోని - ముహూర్తంలు.

సృష్ట్యాదికాలంలో బ్రహ్మదేవుడు నిజతపస్సు ద్వారా శ్రీమన్నారాయణ దేవుని సాక్షాత్కరింప జేసుకున్నాడు. అతడు సృష్టిలో సంలగ్న

డయి యున్నాడు. సర్వప్రథమంగా అతనికి నలుగురు మానస పుత్రులు ఉదయించారు. సనక, సనందన, సనాతన, సనత్కుమారులు - నలుగురూ నిత్యసిద్ధ జ్ఞానమయ, నిత్యవిరక్తులు. తండ్రి ఆదేశించినా కూడ వారు సృష్టి కార్యాన్ని స్వీకరించలేదు. వారు సదా తమ యోగబలంవల్ల లేదా నిరంతరం 'హరిః శరణమ్' అన్న మంత్రజప ప్రభావం వల్ల పంచవర్ష ప్రాయంగానే ఉంటారు. జన లోకంలో వారికి నిరంతరం భగవచ్చర్చ వినా అన్య కార్యమేదీ కాదు. లోకోద్ధారం కోసం లోక పర్యటన కూడ వారికి ఉంది.

సనత్కుమార సంహిత ధర్మశాస్త్ర ముఖ్య గ్రంథంగా ఖ్యాతి గాంచినది. వైష్ణవ ధర్మ ప్రధానాచార్యులలో ఈ కుమార చతుష్టయం ఉంది. నారద దేవర్షికి వీరు భాగవతోపదేశం చేసారు. జ్ఞాన మార్గానికి వీరు ఆది ప్రవర్తకులు. భగవంతుని ఈ స్వరూపం భక్తి జ్ఞాన వైరాగ్య ప్రతిష్ఠల కోసం జరిగింది. శైశవం నిరపేక్షవస్థ కదా! శైశవ భావంతో బాటు అయ్యవస్థ కూడ చిరస్థాయిగా ఉండి పోయింది. వీరి శాప కారణంగానే జయ విజయులు మూడు జన్మల వరకు క్రమంగా హిరణ్య కశిపు—హిరణ్యాక్ష, రావణ, కుంభకర్ణ, శిశుపాల దంత వక్త్రులుగా జన్మించారు. జ్యోతిష, ఆయుర్వేదాలకు కూడ వీరే ఆచార్యులుగా ఖ్యాతి చెందారు.

## సప్తర్షులు.

ఆకాశంలోని సుప్రసిద్ధ జ్యోతిర్మండలంలో సప్తర్షి మండలం ప్రఖ్యాతి చెందింది. ఈ మండలాధిష్ఠాతలైన ఋషి గణం లోకంలో జ్ఞాన పరంపరను సురక్షితంగా ఉంచుతుంది. అధికారులయిన జిజ్ఞాసువులకు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో వారి అధికారాన్ని అనుసరించి వారిని ఈ సప్తర్షులూ తత్త్వ జ్ఞానోన్ముఖులను చేసి ముక్తి పథంలోకి చేరుస్తారు.

విష్ణు పురాణానుసారం వీరి నామావళి ఈ ప్రకారంగా ఉంది — ప్రథమ స్వాయంభువ మన్వంతరంలో—మరీచి, అత్రి, అంగిరస, పులస్త్య, పులహ, క్రతు, వశిష్ఠులు.

ద్వితీయ స్వారోచిష మన్వంతరంలో — ఊర్జ, స్తంభ, వాత, ప్రాణ, వృషభ, నిరయ, పరీవంతులు.

తృతీయ ఉత్తమ మన్వంతరంలో—వశిష్ఠ మహర్షి సప్త పుత్రులు, చతుర్థ తామస మన్వంతరంలో జ్యోతిర్ధామ, పృథు, కావ్య, చైత్ర, అగ్ని వనక, పీవరులు.

పంచమ రైవత మన్వంతరంలో—హిరణ్య రోమ, వేదశ్రీ, ఊర్ధ్వ బాహు, వేద బాహు, సుధామ, పర్జన్య, మహా మునులు.

షష్ఠ చాక్షుష మన్వంతరంలో — సుమేధ, విరజ, హవిష్మంత, ఉత్తమ, మధు, అతినామ సహిష్ణులు. వర్తమాన సప్తమ మైన స్వత మన్వంతరంలో—కాశ్యప—అత్రి, వశిష్ఠ, విశ్వామిత్ర, గౌతమ, జమదగ్ని, భరద్వాజులు.

అష్టమ సావర్ణిక మన్వంతరంలో—గాలవ, దీప్త మంత, పరశు రామ, అశ్వత్థామ, కృప, ఋష్య శృంగ, వ్యాసులు

నవమ దక్ష సావర్ణి మన్వంతరంలో — మేధాతిథి, వసు, సత్య, జ్యోతిష్మంత, ద్యుతిమంత, సవన, భవ్యులు.

దశమ బ్రహ్మ సావర్ణి మన్వంతరంలో—తపోమూర్తి, హవిష్మంత సుకృత, పత్య, నాభాగ, అప్రతిమౌజ, సత్య కేతువులు.

ఏకాదశ ధర్మ సావర్ణి మన్వంతరంలో — పపుష్మంత, ఘృణి, అరుణి, నిస్స్వర, హవిష్మంత, అనఘ, అగ్ని తేజులు.

ద్వాదశ రుద్ర సావర్ణి మన్వంతరంలో — తపోద్యుతి — తపస్వి సుతప, తపో మూర్తి, తపో నిధి, తపోరతి, తపో ధృతులు.

త్రయోదశ దేవ సావర్ణి మన్వంతరంలో — ధృతిమంత, అవ్యయ, తత్త్వదర్శి, నిరుత్సుక, నిర్మోహ, సుతప, నిష్ప్రకంపులు.

చతుర్దశ ఇంద్ర సావర్ణి మన్వంతరంలో—అగ్నిధ్రి, అగ్ని బాహు, శుచి, యుక్త, మాగధ, శుక్ర, అజితులు.

ఈ ఋషులలో అందరి కందరూ కల్పాంత చిరంజీవులు, ముక్తాత్ములు — దివ్య దేహధారులు.

—0—

## నా ర ద దే వ ర్షి

ఇది దేవర్షి యొక్క మూడవ జన్మకు సంబంధించిన విషయం :—

బ్రహ్మ దేవుని సేవలో అప్సరసలూ, గంధర్వులూ హాజరై ఉన్నారు. వారు నృత్య గీతాలతో ఆ జగత్ స్రష్టను ఆరాధిస్తున్నారు. గంధర్వ శ్రేష్ఠుడైన ఉప బర్హణుడు తన స్త్రీలతో అక్కడకు వచ్చాడు. స్వర సౌందర్య కళా గర్వాలు అతణ్ణి గర్వోన్మత్తుణ్ణి చేశాయి. ఆరాధనకు సంబంధించిన భావమయ సంగీతం కేవలం కళయే కాదు. పితామహుడు చూసి—"నువ్వు శూద్రుడవై పో"—అని శపించాడు. శరీర సేవ ఇంద్రియక తృప్తియే శూద్రత్వ కారణము.

దేవర్షి ద్వితీయ జన్మ —

ఓ తాపస బ్రాహ్మణుని ఆశ్రమం. ఆశ్రమ సేవిక అయిన శూద్ర వనిత ఒడిలో ఓ చిన్న బాలుడు. దాసీ బాలకుడు - అంతే ఆ కుటుంబం. ఆశ్రమానికి సంతులైన పరివ్రాజకులు వచ్చి పోతూండేవారు. బాలకుని

చిత్తం వారి సేవ యందు సంలగ్న మయ్యేది. జన్మించిన దాదిగా వాని చిత్తం ఏదో అజ్ఞాత విషయమై ఆకర్షింప బడుతూండేది. ఆటపాటల యందు కానీ, ఉప భోగ పదార్థాల యందు కానీ వానికి అభిరుచి ఉండేది కాదు. సంత మహాత్ముల ఉచ్ఛిష్టం లభించేది. వారి వాక్యాలు కర్ణాలను పవిత్రం చేసేవి. వారి సేవా భాగ్యం లభించేది. సంత మహాత్ములు కొందరు అయ్యాశ్రమంలో చాతుర్మాస్య వ్రతం చేసారు. బాలకుడు నిరంతరం వారి దగ్గర ఉండాలని ప్రయత్నించాడు. సుశీలుడు, సరళుడు అయిన బాలకునిపై మహాత్ములకు స్వాభావికంగా స్నేహ ముండనే ఉంటుంది. నాలుగు మాసాలు గడచిపోయాయి. భ్రమణ శీలురైన ఆ సాధువులు ప్రస్థానించాలి. బాలకుని శ్రద్ధ, వ్యాకులత్వాలు వారిని ద్రవింపజేసాయి. మహాత్ములు భగవన్మంత్ర, ధ్యానాదులను అతనికి ఉపదేశించారు.

నేను వీరిలాగే తయారవుతాను. జన్మ ప్రభృతి బాలకుని మహత్తర ఉచ్చాభిలాష విరక్తులను చూసి ఉప్పొంగేది. ఇపు డతడు ఏకాంతాన్ని కోరుతాడు. వనం కావాలి. మాతృస్నేహం - అది కూడ నాలుగైదు సంవత్సరాలే ఉంది. భగవంతుడు దయ చూపదలిస్తే వయస్సును చూడడు. ఆ శూద్ర స్త్రీ సాయంకాలం చీకటిలో ఆవుపాలు పితుకుతూన్నది. ఓ సర్పం ఆమె పాదంలో కాటు వేసింది.

సర్వేశ్వరుడు నాపై విశేషకృప చూపించాడు. తల్లి ప్రాణహీన అయి పడి ఉండడం బాలుడు చూసాడు. ఆ మృత్తికలో అతని కెట్టి మోహమూ లేదు. మాటిమాటికీ అతణ్ణి గురించి వెతుక్కునేవాళ్లు లేరు. అక్కడనుండి రాత్రికి రాత్రియే అతడు వెళ్ళిపోయాడు.

సుందర సరోవర తీరం, అరుణ పత్ర సంభరితమైన అశ్వత్థ వృక్షం ఆ బాలుణ్ణి ఆకర్షించింది. నడచి నడచి అతడు అలసిపోయాడు. రావిచెట్టు

మొదట్లో కూర్చుని అతడు ధ్యానం చేసుకోసాగాడు. ఓ లౌకిక జ్యోతి విద్యుత్ వలె అతని హృదయంలో మెరిసింది.

ఈ జన్మలో నువ్వు నా సాక్షాత్కారాన్ని పొందజాలవు. ఇది నేను అనుగ్రహించి నీకు దర్శన మిచ్చాను. బాలకుడు అత్యంత వ్యాకులుడై మాటిమాటికీ ప్రయత్నించ సాగాడు. ఆకాశవాణి విని అతడావైపు ముఖం పెట్టి భూమిపై నతమస్తకుడై శబ్దం వచ్చినవైపు ఉన్నాడు. ఇక అతడు భగవద్గుణ గానం చేసుకుంటూ అసంగంగా లోకాలలో విహరించాలి.

—0—

## దేవర్షి వర్తమాన స్వరూపం

సృష్టివేళలో బ్రహ్మదేవుని మనస్సునుండి దేవర్షి అవతరించాడు. అతడు నివృత్తి మార్గాన్ని స్వీకరించాడు. బ్రహ్మ ప్రసాద లబ్ధమైన వీణను గైకొని మాటి మాటికీ భగవన్నామ గుణగానం చేసుకుంటూండడం అతని స్వభావం ఆదిలో అతడు ఆశ్రమాన్ని నిర్మించుకుని నివసించేవాడు. ప్రహ్లాదుడు గర్భంలో ఉండగా అతని తల్లి నారద దేవర్షి ఆశ్రమంలో చాలా రోజులు ఉంది. దక్షప్రజాపతియొక్క వేలాదిమంది పుత్రులను అతడు నివృత్తి మార్గంలో లగ్నం చేసాడు. దానితో కుపితుడైన దక్షుడు అతణ్ణి శపిస్తూ - నువ్వు ఎక్కడా రెండు ఘడియల కాలం కంటె ఎక్కువ కాలం నిలవ జాలకుందువుగాక! నాటినుండీ అతడు నిత్య పరివ్రాజకుడై పోయాడు.

జీవమాత్రులకు శుభాలను చేకూర్చడమే దేవర్షి వ్రతము. అధికారానుకూలమైన మార్గంలో వారిని సంలగ్నం చేస్తాడు అతడు. ధ్రువ బాలునకు ఓ వైపు ఉపదేష్టగా ఉంటే మరోవైపు కంసుని ప్రేరేపించిన వాడయ్యాడు. వాస్తవార్థంలో అతడే అజాత శత్రువు. సురాసురు లిద్దరూ

ఆతణ్ణి గౌరవిస్తారు. వర్వులకూ అతనిపై విశ్వాస ముంది. సర్వులూ ఆతని సమ్మతిని పొందాలని ఉత్సుకులై ఉంటారు.

భాగవత ధర్మాధారమైన పాంచరాత్ర గ్రంథం దేవర్షి ప్రవర్తిత మైనదే. భక్తిమార్గ సంబంధమైన ద్వాదశాచార్యులలో ముఖ్యుడైన యితడు సంగీత, జ్యోతిష, ఆయుర్వేద, నీతి శాస్త్రాదులకు కూడ ముఖ్యాచార్యుడే. ఆతని సంహితలు ఈ విషయాలకు మహత్వ పూర్ణాధారాలు. ఆ లోక పర్యాటకుడు సదా ఆర్హత కలవారికి దర్శన మిస్తూంటాడు. హిందూ సంస్కృతికి వ్యవస్థాపకుడైన వ్యాస భగవానునకు నారదుదే ప్రేరకుడు.

—0—

## వశిష్ఠ మహర్షి

మిత్రా వరుణుల యాగంలో అగస్త్య మహర్షితో బాటు వశిష్ఠ మహర్షి కూడ ప్రభవించాడు. బ్రహ్మదేవుని ఆజ్ఞానుసారం అతడు సూర్య వంశీయుల పౌరోహిత్యాన్ని స్వీకరించాడు. మర్యాదా పురుషోత్తముడైన శ్రీరామచంద్ర భగవానునికి కులగురువయ్యే సౌభాగ్యం ఇతనికే లభించింది. వశిష్ఠ మహర్షి ఈ మన్వంతరాదిలో బ్రహ్మ మానస పుత్రు డయ్యాడు.

పరశురాముని క్రోధం నుండి వశిష్ఠుడే రఘు వంశాన్ని సంరక్షిం చాడు. క్రోధవశుడైన విశ్వామిత్రు వశిష్ఠ నందనుల నందరినీ నాశనం చేసాడు. అయినా అతడు కోపించలేదు. వశిష్ఠ మహర్షి నందనుడు శక్తి శక్తి పుత్రుడు పరాశరుడు. పరాశరాత్మజుడు వ్యాసభగవానుడు. వశిష్ఠుల వారు సప్తర్షి మండలంలో తన ధర్మపత్ని అయిన అరుంధతితో విరాజిల్లు తూంటాడు. వశిష్ఠ సంహితయే కాకుండ శ్రౌత సూత్రం, గృహ్య సూత్రం కల్ప సూత్రం, వశిష్ఠ స్మృతి - మొదలైన గ్రంథాలు కూడ ఈ మహర్షి ప్రణీతాలుగ లభిస్తున్నాయి. శ్రీరామచంద్రుని వరకూ వశిష్ఠ మహర్షి

భూతలంపై ప్రత్యక్ష రూపంలో ఉన్నాడు. ఆ మహనీయుడు తన తపో బలంతో రఘువంశ చక్రవర్తుల ఐశ్వర్యాన్ని వర్ధిలజేసాడు. శ్రీరామ భగవానుడు దివ్య సాకేత ధామం చేరిన తరువాత ఆ మహర్షి సప్తర్షి మండలంలో స్థిరంగా ఉండిపోయాడు.

—0—

## మను మహారాజు

బ్రహ్మ భగవానుడు సృష్టి కార్యంలో సఫలం కాలేకపోతూన్నాడు. అతని మానసిక సృష్టి యథాతథంగా ఉండిపోయింది. చిట్టచివరకు బ్రహ్మ దేవుడు తన దక్షిణ భాగం నుండి మనువునూ, వామ భాగం నుండి శత రూపనూ సృజించాడు. ఈ స్వాయంభువ మనువు ద్వారానే మానవ జాతి సృష్టించబడింది. మానవులకోసం - వారి అచార జ్ఞాన నిమిత్తం మనువు శ్రుతి తాత్పర్యాన్ని స్పష్టం చేసాడు అది మనువు యొక్క ఆ మానవ ధర్మ సూత్రాలు ప్రస్తుతం లేవు. అతనికి ప్రియవ్రత, ఉత్తానపాదాది పుత్రులూ, దేవహూతి ఆదిగా గల కన్యలూ ప్రభవించారు.

మాత్స్య కల్పంలో భగవానుడు మత్స్య రూపాన్ని ధరించి శ్రాద్ధ దేవ రాజర్షిని రక్షించిన వివస్వ నందనుడైన వైవస్వతుడే. ఈ మన్వంత రానికి మనువై ఉన్నాడు. అతనికి ఇక్ష్వాకు మొదలుగా గల పదిమంది పుత్రులు కలిగారు. వర్తమాన మనుస్మృతి ఈ మనుకృతియే. దీనికి మూలాధారం ప్రాచీన మానవ ధర్మసూత్రాలే. భృగుమహర్షి ద్వారా మనువు వాటి ఉపదేశాన్ని పొందాడు - ఈ విషయం మనుస్మృతి ద్వారా స్పష్టమవుతూన్నది. మనుస్మృతి ధర్మశాస్త్ర, సమాజ శాస్త్రాలకు ప్రధాన ఆధారమై తేజరిల్లుతూన్నది.

—0—

# యాజ్ఞవల్క్య మహర్షి

పితృ శ్రాద్ధం కావడంవల్ల వైశంపాయన మహర్షి ఋషుల గోష్ఠి లోకి రాలేకపోయాడు. నియమానుసారం అతడు రాకపోవడం వల్ల వాచిక బ్రహ్మహత్యాపరాధం ఏర్పడింది. ఆయన శిష్యులందరినీ పిలచి – "మీరు దీనికి ప్రాయశ్చిత్తం చెయ్యండి" అన్నాడు. "ఈ కుర్రాళ్ళు ప్రాయశ్చిత్తం ఏమి చేస్తారు? నేను ఒక్కణ్ణే ప్రాయశ్చిత్తం చేస్తాను" అంటూ యాజ్ఞవల్క్యుడు తన గురువుతో పలికాడు. అతడు వైశంపాయనునకు మేనల్లుడు కావడం వల్ల అహంకారి అయ్యాడు.

నువ్వు అహంకారవశుడవై బ్రాహ్మణ బాలురను అవమానించావు. నేను నేర్పిన విద్యల నన్నింటినీ త్యాగం చెయ్యి.' వైశంపాయనుడు కుపితుడై పలికాడు. యాజ్ఞవల్క్యుడు శ్రుతులను త్యాగం చేసాడు. ఋషులు తిత్తిరి పక్షి రూపాలను ధరించి వాటిని స్వీకరించారు. అదియే కృష్ణ యజుర్వేదీయ తైత్తిరీయ శాఖ అయింది.

'నేనిక మానవులకు గురువును కాను.' యాజ్ఞవల్క్యుడు తపస్సు ద్వారా సూర్యనారాయణుని ప్రసన్నుని చేసుకున్నాడు. అశ్వరూపధారియైన సూర్య భగవానుడు అతనికి శుక్ల యజుర్వేదోపదేశం చేసాడు. ఈ శాఖను వాజసనేయీ శాఖ అంటారు.

యాజ్ఞవల్క్య మహర్షి ఆశ్రమం మిథిలా నగరంలో ఉంది. విదేహ చక్రవర్తికి అతడు యోగోపదేష్ట అయిన గురువు. కర్మకాండలో ప్రకాండ పండితుడు. విదేహ మహారాజు సభలో వాచక్నవీగార్గితో అతనికి శాస్త్రార్థం జరిగింది. తత్సమయంలో బ్రహ్మవేత్త కీయబడిన గో సహస్రాన్ని యాజ్ఞవల్క్యుడు తరలించుకు పోతూన్నాడు.

మహర్షికి ఇద్దరు భార్యలు – మైత్రేయి, కాత్యాయని. మైత్రేయి పతిదేవునివల్ల బ్రహ్మవిద్యను గ్రహించింది. భరద్వాజమహర్షికి యితడు

రామచరిత మానసాన్ని ఉపదేశించాడు. ఈతని 'యాజ్ఞవల్క్య స్మృతి' స్మృతులలో ప్రధానమయినది. హిందూ సంపదయొక్క ఉత్తరాధికారం దాని నుండియే నిర్ణయింపబడుతూన్నది. ఇదీ కాకుండ 'యాజ్ఞవల్క్య శిక్ష' ప్రతిజ్ఞా సూత్రం 'యోగం యాజ్ఞవల్క్య' ఈతని అత్యంత శ్రేష్ఠశాస్త్రాలు. యాజ్ఞవల్క్య మహర్షి విరచిత వ్యాకరణ, ఆయుర్వేద, ధనుర్వేద సంబంధమైన గ్రంథాలు కూడ లభిస్తున్నాయి.

—0—

## బ్రహ్మర్షి విశ్వామిత్రుడు

'మీకు నేను రెండువేల కపిలగోవుల నిస్తాను. ఈ గోవును మీరు నా కీయండి.' పరశురాముని మామ గాధి నందనుడు అయిన విశ్వామిత్ర మహారాజు వశిష్ఠ మహర్షిని - కామధేను సుత అయిన నందినీ ధేనువు నిమ్మని కోరాడు. వశిష్ఠ మహర్షి ఆ కామధేనుసుత అయిన నందినీ ధేను ప్రభావం వల్లనే సైన్య సమేతుడైన విశ్వామిత్రునకు రాజోచిత మర్యాదలు చేసాడు. అంతటి ఐశ్వర్య మయమైన గోవు రాజ సదనం లోనే విశేషంగా శోభిల్లుతుంది.

'నందినీ ధేనువు నాకు పూజనీయురాలు. అది ఒకరి కీయదగిన సంపత్తి మాత్రం కాదు. ఎట్టి మూల్యానికీ కూడ ప్రతిఫలంగా నందినీ ధేనువును విశ్వామిత్రుని కీయడానికి వశిష్ఠ మహర్షి అంగీకరించ లేదు.

'గోమాతా ! స్వయంగా నిన్ను నీవు రక్షించుకో గలిగితే రక్షించుకో. బ్రాహ్మణుడు ప్రతీకార విషయంలో అసమర్థుడై ఉన్నాడు. విశ్వామిత్రుడు బలాత్కారంగా గోవును తీసుకు పోతున్నాడు. అది ఆక్రందనలు చేస్తూన్నది. వశిష్ఠ మహర్షి అశ్రుపూరిత నేత్రాలతో దాని వైపు చూసాడు. నందిని క్రుద్ధురాలయింది. దాని అంగాల నుండి సహస్ర సంఖ్య

లలో శస్త్ర పాణులయిన యోధులు ఉద్భవించారు. విశ్వామిత్రుడు పరాజితుడైయాడు.

'సామాన్య బలం కన్న తపోబలం మిన్న అయినదే' విశ్వామిత్రుడు రాజ్యాన్ని త్యజించి తపస్సార్థం అరణ్యాలకు పోయి శంకర భగవదారాధనలో సంలగ్నుడై పోయాడు. శంకర భగవాను డతనికి ధనుర్వేద దివ్యాస్త్రాదులను ప్రదానం చేసాడు. వాటిని తీసుకొని అతడు వశిష్ఠుని అంతం చెయ్యాలని బయలుదేరాడు. కానీ వశిష్ఠుని తేజోమయ బ్రహ్మ దండం ముందు అవన్నీ వ్యర్థమైపోయాయి.

"బ్రహ్మబలం ముందు అస్త్రబలం వ్యర్థమయింది. 'నేను బ్రాహ్మణత్వాన్ని పొందుతాను." దక్షిణ దిశగా పోయి అతడు మరల తపస్సు చెయ్య సాగాడు.

'గురుదేవా! నేను మీ శరణు వేడుతూన్నాను. మీరు నన్ను సశరీరంగా స్వర్గానికి పంపాలి." తన కులగురువైన వశిష్ఠుని యాచించి నిరాశుడై పోయాడు. గురు పుత్రులు అతణ్ణి చండాలుడవు కమ్మని శపించేసారు. అంత అతడు విశ్వామిత్రుణ్ణి శరణు వేడాడు తపోబలంతో విశ్వామిత్రుడు అతణ్ణి సశరీరంగా స్వర్గానికి పంపాడు. స్వర్గం నుండి దేవతలు త్రిశంకుని క్రిందకు త్రోసివేసారు. విశ్వామిత్రుడు అతణ్ణి గగనంలోనే నిలిపివేసాడు. అతడిప్పుడు కూడ అధోముఖుడై గగనంలో ఉండిపోయాడు.

'నేను బ్రహ్మర్షిని కాకుంటే నవీన సృష్టికి బ్రహ్మ నవుతాను. పూర్వ దిశలోకి వెళ్ళి తపస్సు చేసి వచ్చిన తర్వాత విశ్వామిత్రుడు నవీన సృష్టి ప్రారంభించాడు. అన్న, తృణ, పశు, తరువాదులలో కొన్ని జాతులను అతడు సృష్టించాడు. అంత బ్రహ్మదేవుడు వచ్చి సృష్టికర్మ నుండి అతణ్ణి వారించాడు. ఈ రాక్షస భావంతో అతడు వశిష్ఠుని పుత్రుల నందరినీ భక్షించి వేసాడు.

'నీరవ జ్యోత్స్నలో తపస్సు చేస్తూన్న విశ్వామిత్రుడు ధన్యుడు కదా! వశిష్ఠ మహర్షి రాత్రివేళ ఏకాంత తపోవనంలో తన భార్యతో భాషిస్తున్నాడు. విశ్వామిత్రుడు అతణ్ణి అంతం చెయ్యాలని వచ్చాడు. ఏకాంతంలో యిట్టి శత్రువును కూడ ప్రశంసించునట్టి ఈ మహాపురుషుడు- శస్త్రా లన్నింటినీ విసరివేసాడు. అతడు పోయి వశిష్ఠ మహర్షి చరణా లపై పడిపోయాడు.

"మీరు ఆదిలోనే నన్ను 'బ్రహ్మర్షి' అని ఏల అంగీకరించ లేదు? అనాడు వశిష్ఠ మహర్షి విశ్వామిత్రుణ్ణి 'బ్రహ్మర్షి' అని సంబోధించి కౌగ లించుకున్నాడు.

'నేడు మీరు రజోగుణాన్ని, దాని ప్రతీకమైన శస్త్రాలనూ దూరం చేయగలిగారు' బ్రాహ్మణత్వం యొక్క ముఖ్య ధర్మం 'క్షమ' యని వశిష్ఠ మహర్షి వ్యక్తంచేసాడు.

హరిశ్చంద్ర చక్రవర్తియొక్క సత్యత్వాన్ని విశ్వామిత్రుడే పరీ క్షించాడు. విశ్వామిత్రుడు త్రేతాయుగంలో తన యాగ రక్షణార్థం శ్రీరామ లక్ష్మణులను తీసుకు వెళ్లాలని అయోధ్యకు వచ్చాడు. సీతా స్వయం వరంలోకి శ్రీరాముని విశ్వామిత్రుడే ప్రవేశ పెట్టాడు. శంకర భగవత్ప్రసాద లబ్ధమైన దివ్యాస్త్ర సర్వస్వాన్ని అతడు శ్రీరామునకు యిచ్చేసాడు. శ్రీరామ భగవానుడు సాంకేత ధామం చేరిన తరవాత విశ్వామిత్రర్షి సప్తర్షి మండలంలో ప్రతిష్ఠితు డయ్యాడు.

తపస్సు ద్వారా ఏకైక జన్మలో క్షత్రియత్వం నుండి బ్రాహ్మ ణత్వాన్ని పొందునట్టి అపూర్వాదర్శాన్ని విశ్వామిత్రుడు మాత్రమే స్థాపించ గలిగాడు. అతనిచే నిర్మితమైన ధనుర్వేదం, నీతి, ధర్మ గ్రంథాల నామాలు మాత్రం లభిస్తున్నాయి. కానీ గ్రంథాలు మాత్రం లభించడంలేదు.

—0—

# దధీచి మహర్షి

కర్దమ ప్రజాపతి నందిని అయిన శాంతి గర్భం నుండి అధ్వర్య మహర్షికి నైష్ఠిక శివభక్తుడైన దధీచి వంటి సంతానం లభించింది. రుద్ర భాగ హీన యాగానికి సంసిద్ధుడైన దక్షునికి దధీచి మహర్షి ఎంతగానో నచ్చచెప్పాడు. దక్ష ప్రజాపతి తన పలుకులను తిరస్కరించడంతో దధీచి మహర్షి యాగస్థలాన్ని విడనాడి స్వాశ్రమానికి వెళ్లిపోయాడు.

దధీచి నా పదవిని ఆక్రమిస్తాడు. మహేంద్రునికి ప్రతీ కఠోర తపస్వియందూ సందేహమే కలుగుతూ ఉంటుంది. అతని తపస్సుకు విఘ్నం కలుగజేసి రమ్మని అతడు అలంబుష అనే అప్సరసను పంపాడు. అప్సరస చేసిన సంపూర్ణ నృత్య, గాన, హావభావాలు వ్యర్థమైపోయాయి. మదనుని సమ్మోహన శర, వసంతుని శోభలు అక్కడ ఎట్టి ప్రభావాన్ని కలిగించ లేదు. మహర్షి ప్రతీకారమేమీ చేయ నవసరం లేదు. కానీ అతని తపస్తేజమూ, అతని ఆరాధ్యుడూ, త్రిశూలధారీ అయిన మహా రుద్రుడూ అప్రమత్తంగా ఉండరు కదా! వరుణ పాశ, యమ దండ, ఇంద్రుని అమోఘశక్తీ అన్నీ వ్యర్థమైపోయాయి. హీనతేజులై దేవత లక్కడినుండి వెనుదిరిగి పోయారు.

'మేము ఆపదలో పడి మిమ్మల్ని యాచించ వచ్చాము. మాకు మీ శరీరాస్తులు కావాలి.' ఆ ఇంద్రుడే, ఆ దేవతలే వృత్రాసుర పరాజితులై ఆ దధీచి మహర్షి సన్నిధానానికే యాచనార్థం వచ్చారు. మహోదార హృదయుడైన ఆ మహర్షి వారి గత కృత్యాలను మనస్సులో ఉంచుకోక యోగం ద్వారా శరీరాన్ని త్యజించాడు. తద్వారా దేవేంద్రుడు అతని అస్థులను గ్రహించ గలిగాడు. అరణ్య గోవులు అతని చర్మాన్ని

నాకివేసాయి. అంత యింద్రుడు ఆయ్యస్థులతో వజ్రాన్ని నిర్మించి దేవ కార్యాన్ని పూర్తిచేసాడు.

—0—

## ఆ ది క వి వా ల్మీ కి

శ్లో॥ మా నిషాద ప్రతిష్ఠాం త్వగమగమః శాశ్వతీః సమాః,
యత్క్రౌంచ మిథునా దేకమవధీః కామ మోహితమ్.

ఆదికవి ముఖతః ప్రథమ లౌకిక శ్లోకం - వ్యాధుని ద్వారా క్రౌంచ పక్షి ద్వయంలో ఒకటి కొట్టబడిన తరువాత దయా లేశంలో బహిర్గత మయింది.

శ్రీరామ నిర్వాసిత. నిత్య నిష్కళంక, రజక - లాంఛిత అయిన జనక నందిని తమసా తీరంలో వాల్మీకి మహర్షి ఆశ్రమంలోనే నివసించింది. అక్కడే లవకుశులు ప్రభవించారు. మహర్షి వారికి శస్త్రవిద్యతో బాటు ఆదికావ్యమైన రామాయణాన్ని కూడ నేర్పాడు. వాల్మీకి రామాయణం ఇతిహాసంతో బాటు సంస్కృత సాహిత్యంలో అపూర్వ కావ్యమై భాసిల్లుతూనే ఉంటుంది.

వాల్మీకి మహర్షి బ్రాహ్మణ సంతానమే అయినా బందిపోటుల సాంగత్యం వల్ల మహా చోరుడై పోయాడు. యాత్రికులను దోచుకుని వారిని అంతం చెయ్యడం అతని ఉద్యోగము. హింస అతని స్వభావమై పోయింది. అతడు లూటీ చేస్తూన్న మార్గం గుండా సప్తర్షులు వచ్చారు. స్వభావానుసారం సప్తర్షులను అతడు బంధించాడు. దయామయు లయిన సప్తర్షులు దయ చూపించారు. కుటుంబ జనులను అడిగిన మీదట తన పాప ఫలాన్ని తానే అనుభవించాలి కానీ వారు పాలు పంచుకోరని తెలిసింది.

'మరా, మరా, మరా........' వాల్మీకి ముఖం నుండి 'రామ' శబ్దం వెలువడ లేదు. కానీ అతని నిష్ఠ దృఢమైనది. ఏకైకాసనం కై

అతడు జపంలో సంలగ్నమైపోయాడు. సంవత్సరాలు కాల ప్రవాహంలో సంలగ్నమైపోయాడు. సంవత్సరాలు కాల ప్రవాహంలో లీనమై పోతు న్నాయి. శరీరం చెదల పుట్టలతో లయమైపోతోంది. అంతమందు బ్రహ్మ భగవానుడు - ఆదికవి వవుతావు - అని వరమిచ్చాడు. వల్మీకం (చెదల మట్టి పుట్ట) నుండి బహిర్గతం కావడం వల్లనే 'వాల్మీకి' నామంతో అతడు ప్రఖ్యాతి చెందాడు.

—0—

## మార్కండేయ మహర్షి

మృకండు మహర్షి పుత్రుడైన మార్కండేయుడు జన్మించిన తరువాత - అతడు అల్పాయుర్దాయం కలవాడనీ, 12 సంవత్సరాలు మాత్రమే జీవిస్తాడనీ తెలిసింది. మార్కండేయుడు పెద్దవాడు అవుతూం డగా, తండ్రిని నిశ్చింతగా ఉండమని చెబుతూ 'నేను మృత్యువును జయి స్తాను అన్నాడు.

కల్ప భేదానుసారం మార్కండేయుని అమరత్వ ప్రాప్తి విష యంలో భిన్న భిన్న వర్ణనలు లభిస్తున్నాయి. ఓ కల్పంలో సప్తర్షులు - బ్రహ్మదేవుని ద్వారా అతనికి దీర్ఘాయుర్దాయాన్ని ప్రసాదింపజేసారు. ఓ కల్పంలో అతడు విష్ణు భగవదారాధన ద్వారా మృత్యువును జయించ గలిగాడు. ఓ కల్పంలో శంకర భగవాడు అతని తపస్సుకు సంతుష్టుడై అతణ్ణి యముని నుండి రక్షించాడు.

మార్కండేయుని తపస్సుకు భయపడి మహేంద్రుడు మన్మథుణ్ణి అప్సరసలనూ పంపాడు. మన్మథుని ప్రయత్నాలు వ్యర్థమైపోయాయి. అతడు మరలి దేవ సభలో మార్కండేయుని ప్రశంసించక తప్పలేదు. నరనారాయణులు ఆ పరమ తాపసుని తపస్సును సఫలం చెయ్యాలని

వచ్చారు. 'నేను మీ మాయను చూడగోరుతూన్నాను' అని మహర్షి వరం కోరాడు,

అది సంధ్యాసమయం. ముని తీరంలో సంధ్య చేసుకుంటున్నాడు. అకస్మాత్తుగా పెను తుపాను వచ్చింది. నలువైపులా సముద్ర తరంగాలు చెలరేగుతూన్నాయి. పృథ్వి, నక్షత్రాదులు జలమగ్న మైపోయాయి. నిరాలోకమైన ఆ సాగరోత్తుంగ తరంగ గాఘాతాలకు జల జంతువులు వ్యథితమైపోతూన్నాయి. మహర్షి వేలాది సంవత్సరాలు ఆ సాగరంలో ఈదుతూనే ఉన్నాడు. అకస్మాత్తుగా ఆ మహోదధిలో ఓ వటవృక్షం కనిపించింది. దాని ఈశాన కోణంలోని శాఖలో వర్ణపుటంలో తేజరిల్లుతూన్న నీలకమల సమసుందర శిశువు తన చరణాంగుష్ఠాన్ని ముఖారవిందంలో ఉంచుకుని నాకుతూన్నాడు. మహర్షి ఆ బాలుని చేరగా అతని శ్వాసద్వారా వివశుడై నాసికా ఛిద్రంలో ప్రవేశించాడు. ఆ శిశువుయొక్క ఉదరంలో సాగర సమేతంగా పృథ్వీ, సమస్త నద నదీ పర్వతారణ్య, చరాచర జగత్సమేతమైన యావద్బ్రహ్మాండాన్నీ చూసాడు. అక్కడ కూడ అతడు అనేక సంవత్సరాలు పరిభ్రమిస్తూన్నాడు. ఆ శిశువు శ్వాసతో బాటు అతడు పునః సాగరంలో పడి పరిభ్రమించ సాగాడు. అంతే అకస్మాత్తుగా ఆ వటవృక్షమూ శిశువూ, ప్రళయ సాగరమూ అదృశ్యమైపోయాయి. అతడా నదీ తీరంలోనే ఉన్నాడు. అంతా స్వప్నం తిలకించినట్లనిపించ సాగింది అతనికి.

పార్వతీ మాత అనురోధంపై శంకర భగవానుడు మార్కండేయునికి దర్శన మిచ్చాడు. శశాంక శేఖరుని అనుగ్రహం వల్ల అతని వరదానాను సారం మార్కండేయుడు పురాణాచార్యుడు కాగలిగాడు. అతడు కల్పాంత పర్యంతం చిరంజీవియై ఉంటాడు. అతని భార్య పేరు ధూమావతి 'వేదశిర' నామధేయుడైన అతని కుమారుడు శ్రుతి ద్రష్టయైన ఋషి, ధర్మాచార్యు డయ్యాడు.

—0—

## ముద్గల మహర్షి

'స్వామీ! మీరు మహా పుణ్యశీలురు. ఈ శరీరంతోనే స్వర్గానికి విచ్చేసి మమ్ములను కృతార్థులను చేసెదరు గాక!' దేవదూతలు విమానం తీసుకు వచ్చారు. శిలోంఛ వృత్తితో 34 శేర్ల ధాన్యం కన్న అధికంగా సేకరించకూడదన్న వ్రతంతో కేవలం అమావాస్య, పూర్ణిమలనాడు మాత్రమే ఆహారాన్ని గ్రహించునట్టి ముద్గల కుటుంబానికి గత 6 పక్షాలుగా రెండు పర్వ సమయాలలో దుర్వాస మహర్షి అతిధిగా వస్తూ పోతూన్నాడు. ఆయనకు ఆతిథ్య మీయడంలో వారు సేకరించిన దంతా వ్యయమైపోయేది. బ్రాహ్మణ పరివారం మూడు మాసాలనుండి ఉపవసించి కూడ ప్రసన్నంగా ధర్మ మార్గ స్థితుడై ఉన్నాడు. అట్టి మహాపురుషుడు విజయం చేసినంత మాత్రాన స్వర్గం సార్ధక మవుతుంది.

'నేను మీకు ప్రణమిల్లు తూన్నాను. దుఃఖ పూర్ణమైన స్వర్గం కానీ, బ్రహ్మలోకం కానీ నాకు వద్దు.' అంటూ ముద్గల మహర్షి దేవదూతలను తిరిగి పంపివేసాడు. అడుగగా ఊర్ధ్వ లోకాలలో కూడ ఈర్ష్య, భయ అభావ బోధాదులన్నీ ఉన్నాయని గ్రహించాడు. శాశ్వత సుఖాభిలాషి అయిన వాడు ఈ తుచ్ఛ ప్రలోభాలకు ఎలా ఆకర్షింప బడతాడు? నిజత్యాగ వైరాగ్యాలవల్ల ముద్గలమహర్షి పరమపదాన్ని పొందాడు.

—0—

## కణాద మహర్షి

వైశేషిక దర్శన సూత్రకారుడైన కణాద మహర్షి గురించి అతని వాస్తవిక నామం 'ఉలూక ముని' అన్న విషయం తప్ప మరేమీ తెలియదు. బజారులో క్రయ విక్రయానంతరం మార్గంలో మిగిలిన గింజలను

అతడు ఏరుకుని యింటికి తెచ్చుకున్నాడు. ఆ కణాలపై జీవన నిర్వాహణ చేసుకోవడం కారణంగా 'కణాదుడు' అని అతడు పిలువబడ సాగాడు. అట్టి వీతరాగుడు తన పరిచయార్థం ఏదైనా విడచి వెడతాడని ఎలా ఆశించేది? భారతీయ సంస్కృతిలో నశ్వరమైన నామరూపాదుల ఆసక్తికి స్థాన మెక్కడ?

—0—

# గౌతమ మహర్షి

న్యాయదర్శన కర్త అయిన గౌతమ మహర్షి పరమ తపస్వి. సంయమీ కూడ. వృద్ధాశ్వ మహర్షి పుత్రి అయిన అహల్య ఈతని పత్నియే. అతని శాపంవల్ల ఆమె పాషాణి అయిపోయింది.

త్రేతాయుగంలో శ్రీరామచంద్రుని చరణ రజస్పర్శవల్ల ఆమె శాపం దూరమయింది. పునః ఆమె ఋషిపత్ని కాగలిగింది. గౌతమ మహర్షి బాణ విద్యలో అత్యంత నిపుణుడు. వివాహానంతరం కొన్నాళ్లు గడచిన తరువాత అతడు బాణ విద్యాభ్యాసం చేస్తూన్నాడు దూరంగా పడుతూన్న బాణాలను తెచ్చి అహల్య అతనికిస్తూ ఉండేది. ఓసారి ఆమె ఆలశ్యంగా మరలి వచ్చింది. జ్యేష్ఠ మాసంలోని గ్రీష్మ సంతాపం వల్ల ఆమె పాదాలు తప్తమై పోయాయి. విశ్రాంతికై ఆమె వృక్ష ఛాయలో కూర్చుండిపోయింది. మహర్షికి సూర్యదేవునిపై కోపం వచ్చింది. బ్రాహ్మణ వేషాన్ని ధరించి సూర్యు డాయనకు గొడుగునూ, పాదరక్షలనూ యిచ్చాడు. ఉష్ణత్వ నివారకమైన ఉపకరణాలు రెండూ నాటినుండియే ప్రచారంలోకి వచ్చాయి.

న్యాయశాస్త్ర కర్తయే కాక గౌతముడు స్మృతి కర్త కూడ. అతడు ధనుర్వేదం మీద కూడ ఓ గ్రంథం వ్రాసినట్లు విద్వాంసులు అభిప్రాయ పడుతూన్నారు. అతని పుత్రుడైన శతానందుడు నిమికులాచార్యు డయ్యాడు.

## పతంజలి మహర్షి

శరీర శుద్ధికి వైద్య శాస్త్రాన్నీ, వాణీ శుద్ధ్యర్థం వ్యాకరణ శాస్త్రాన్నీ, చిత్తశుద్ధికై యోగశాస్త్రాన్నీ రచించిన పతంజలి మహర్షి గోణికాదేవి గర్భం నుండి ప్రాదుర్భవించాడు. ఇతడు గోవర్ధన దేశంలో నివసించేవాడు. యోగ దర్శనాతిరిక్తంగా ఇతడు పాణిని వ్యాకరణంపై మహాభాష్యాన్ని వ్రాసాడు.

శ్రీహరి భగవానుడు మత్స్యావతారాన్ని ధరించి వేదాలను ఉద్ధరించే సమయంలో శేష భగవానుడు అథర్వ అనంత భగవానుడు పృథ్వీపై గుప్త రూపంతో పరిభ్రమిస్తూన్నాడు. మానవ మాత్రులు, శారీరిక, మానసిక రోగపీడితులై వేదన చెందుతూండడం గమనించిన అతని హృదయం ద్రవించిపోయింది. అతడు పృథ్వీపై అవతరించాడు. శారీరిక వ్యాధి నివృత్త్యర్థం అతడు ఆయుర్వేదాన్ని ప్రకటించాడు. చరునివలె అతడు ఆదిలో పృథ్వీపైకి వచ్చినాడు. ఆయుర్వేదంలో 'చరక' మని దానికి పేరు వచ్చింది. అయ్యనంత భగవానుదే 'పతంజలి' నామంతో యోగదర్శన, మహా భాష్యాదులను రచించాడు.

చరకాచార్యులవారు ఆయుర్వేదంలో ఆత్రేయ ఋషి పరంపరను ప్రతిపాదించారు. ఆత్రేయ మహర్షి శిష్యుడైన అగ్నివేశముని ఆయుర్వేదంపై అనేక గ్రంథాలు వ్రాసాడు. వాటి అన్నింటి సారతత్త్వం చరక సంహితాంతంలో అగ్నివేశుదే దాని కర్త అని చెప్పబడింది. భావ ప్రకాశ కర్త కూడ చరకుణ్ణే చికిత్సా జ్ఞాన సంకలన కర్తగా వ్యక్తం చేసాడు.

—0—

## జైమిని మహర్షి

వజ్రకారకులలో జైమిని మహర్షి పరిగణనకు వచ్చాడు. ఈతడు శ్రీకృష్ణ ద్వైపాయను డగు వ్యాసర్షి శిష్యుడు. అతని నుండి జైమిని

సామవేదాన్ని, మహా భారతాన్ని గ్రహించాడు. పూర్వ మీమాంసా దర్శన రచయిత ఈతడే. అదే కాకుండా ఇతడు భారత సంహితను 'జైమినీ భారత' మన్న పేరుతో వ్రాసాడు. ద్రోణ పుత్రులైన పక్షి శ్రేష్ఠుల ద్వారా యితడు మార్కండేయ పురాణాన్ని ఆలకించాడు. ఇతని కుమారుని పేరు సుమంతుడు. పౌత్రుని పేరు సత్వంతుడు. వీరు ముగ్గురూ కూడ వేదాల లోని ఒక్కొక్క సంహితను రచించారు. హిరణ్యనాభ, పైష్వంజి, అవన్త్య నామకులైన వీరి శిష్యులు ముగ్గురూ ఆ సంహితలను అధ్యయనం చేసారు.

—0—

## అయోద ధౌమ్యుడు - అతని శిష్యులు

ధౌమ్య మహర్షి ఆశ్రమ సేవ, తితిక్ష, సంయమాదులకు ప్రఖ్యాతి వహించాయి. ఈయన తన శిష్యులను సుయోగ్యులను చేసేందుకు వారిని తపస్సంపన్నులను చేస్తూండేవాడు. ధౌమ్య మహర్షి తపశ్శక్తి మాత్రమే అతని శిష్యులను శాస్త్రజ్ఞులనుగా చేయడంలో సమర్థంగా ఉండేది. అరుణి ఉపమన్యువు, కీదుడు - శాస్త్రకారులైన ఈ ముగ్గురూ ధౌమ్యుల వారి శిష్యులే.

'అరుణీ! నువ్వెక్కడున్నావు?' మహర్షి పాంచాల దేశస్థుడైన తన అరుణి శిష్యుని గత సాయంకాలం - వర్షం కురుస్తూండగా పొలంలోని నీరు బయటకు పోకుండా ఉండేటట్లు గట్టువేసి రమ్మని పంపాడు. రాత్రి అంతా గడచిపోయింది. కానీ ఆ శిష్యుడు తిరిగి రాలేదు. చింతితుడైన మహర్షి ప్రాతఃకాలంలో ఆ శిష్యుని అన్వేషిస్తూ బయలుదేరాడు.

'గురుదేవా! నే నిక్కడున్నాను' అరుణి గట్టుకు సహకారంగా నీరు పోకుండా అడ్డంగా పడుక్కునే బదులు పలికాడు, అతని శరీరం

శైత్యానికీ, జలాలకు తట్టుకోలేక కొంకరలు పోయింది. అడ్డుగట్టు వేయ డంలో అతడు సాయంకాల వేళ సఫలుడు కాలేదు. జల వేగం అధికంగా ఉంది. మట్టి ముద్దలు తీసివేస్తుంటే అవి కరిగితే గాలికి కొట్టుకు పోతున్నాయి. చివరకు ప్రవాహానికి అడ్డంగా అతడే పడుకొని పోయాడు. రాత్రి అంతా స్థిరంగా పడుక్కొన్నాడు.

'వత్సా! వేదాలన్నీ నీలో తేజరిల్లును గాక! మహర్షి స్నేహ గద్గ దుడై శిష్యుని గాఢాలింగనం చేసుకున్నాడు. గురు ప్రసాదాన్ని పొంది ఆరుణి ధన్యుడయ్యాడు. ఈ మహర్షియే ఉద్దాలక నామంతో ఉపనిషత్ ప్రఖ్యాతు డయ్యాడు. ఇతని కుమారుడు శ్వేతకేతువు బ్రహ్మ విద్యా ప్రవీ ణుడై ధర్మశాస్త్ర రచన చేసాడు కూడ.

—0—

## ఉపమన్యువు

'వత్సా! నువ్వు ఏం భుజిస్తున్నావు?' ఆవులను మేప పంపిన ఉప మన్యువును-ఆచార్యుడైన ఆయోద ధౌమ్యుడు ప్రశ్నించాడు. మహర్షి ఏమీ పెట్టేవాడు కాదు. తిండి లేకుండా అతడంత బలిష్ఠంగా ఉండనూ లేదు.

"గురుదేవా భిక్షాన్నంతో నా జీవయాత్ర చక్కగా గడచిపోతూన్నది." ఉపమన్యువు సరళంగా బదులు పలికాడు. నాకు అర్పించకుండ నువ్వు భిక్షా న్నాన్ని స్వీకరించరాదు." ఆచార్యుడు శిష్యునిచే తపస్సు కొనసాగించవలసి ఉంది.

"ఉపమన్యూ! నువ్వు రెండవసారి భిక్షార్థం వెళ్ళడం వల్ల అన్య భిక్షకులకు యిబ్బంది కలుగు తూన్నది. పైగా అది గృహస్థులకు అధిక

భారమవుతుంది. ఉపమన్యువు భిక్షాటన చేసి లభించిన దానిని తెచ్చి గురుదేవులకు అర్పించగా అందులో అతని కేమీ మిగలడం లేదు. తన కోసం రెండవసారి అతడు చేసే భిక్షాటనాన్ని గురుదేవులు నిరోధించారు.

'ఉపమన్యూ! ఆవుదూడలకు దయ ఎక్కువగా ఉంటుంది. అవి నీ కోసం అధిక ఫేనాన్ని యిస్తూండడం వల్ల వాటి ఆకలి తీరదు. అవి క్షుద్బాధను అనుభవిస్తూంటాయి, భిక్షాటన మానిన తరువాత ఉపమన్యువు దూడల పాలు తాగుతూండగా వెలువడే నురగను స్వీకరించే వాడు. గురుదేవులు దానిని కూడ ఆపివేసారు.

"నేను ఉపమన్యుని భోజనాదుల నన్నింటినీ బంధించి వేసాను. కోపం వల్లనే కాబోలు అతడింత వరకూ ఆశ్రమానికి మరలి రాలేదు. మన మందరం కలిసి అతన్ని వెతికి తీసుకురావాలి. రాత్రి అయిపోయింది. ఉపమన్యువు అడవుల నుండి మరలి రాలేదు. మహర్షికి విచారం కలిగింది. ఆయన శిష్యులతో సహా అరణ్యాలకు బయలుదేరారు.

'వత్సా! నువ్వు అశ్వినీ కుమారులను స్తుతించు' పాపం ఉపమన్యువు జలహీన కూపంలో పడిపోయాడు. క్షుద్బాధను సహించలేక అతడు జిల్లేడాకులను భక్షించి వేసాడు. ఆ పత్ర విషం అతణ్ణి అంధుణ్ణి చేసి వేసింది.

'నీ దంతాలన్నీ స్వర్ణమయ మగును గాక! నీ నేత్రజ్యోతి ఆటంక రహితంగా ప్రకాశించుగాక!' అశ్వినీ కుమారులు బాహ్య నేత్ర జ్యోతిని ప్రసాదించగా గురుదేవుడు శిష్యునికి జ్ఞాన నేత్రాన్ని ప్రసాదించాడు. గురుకృప వల్ల ఉపమన్యువు ధర్మశాస్త్రాచార్యుడై పోయాడు.

—0—

## ఉత్తంకుడు.

"నేను ఋతుస్నాతనై సిద్ధంగా ఉన్నాను." అయోద ధౌమ్యుని తృతీయ శిష్యుడై వేదముని పత్ని - అతని అనుపస్థితిలో ఉత్తంకుని

"సర్ప రాజైన తక్షకుడు ఈ కుండలాలకై ఎదురు చూస్తున్నాడు. సావధానంగా తీసుకు వెళ్ళు." సానందంగా కుండలాలను యిస్తూ ధర్మాత్మురాలైన మహారాణి పలికింది.

ఉత్తంకుడు నదీ తీరంలో నిత్యకర్మ లాచరించు కొంటూ దగా మానవ వేషంలో వచ్చి కుండలాలు అపహరించి సరాసరి పాతాళంలో ప్రవేశించాడు. మహేంద్రుని సహకారంతో ఉత్తంకుడు సరియైన సమయానికి కుండలాలను తెచ్చి గురు పత్నికి సమర్పించాడు. ఉత్తంకా! నీకు సిద్ధులన్నీ లభించును గాక! గురుపత్ని ఆశీర్వదించింది.

'ఇంద్రుడు నా మిత్రుడు' ఉత్తంకుని వృత్తాంతాన్ని ఆలకించి వేద ముని పలికాడు. "ఆ గోమయం అమృతం. దాని ప్రభావం వల్లనే నువ్వు పాతాళ ప్రవేశం చెయ్యగలిగావు. నీ భక్తి సాహసాలకు నేను పరమ ప్రసన్నుడ నయ్యాను. నువ్వు స్వగృహానికి వెళ్ళవచ్చును." గురు పాద ధూళిని శిరస్సుపై దాల్చి ఉత్తంకుడు స్వగృహానికి మరలాడు.

ఉత్తంకుడు త్యాగ - వైరాగ్యమూర్తి. తపో జ్ఞానాలయందు ఇతడు సర్వోత్కృష్టుడుగా పరిగణనకు వచ్చాడు. మహా భారత యుద్ధానంతరం ద్వారకకు మరలివస్తూన్న శ్రీకృష్ణ భగవానుడు యితనిచే తన విరాట్స్వ రూపాన్ని దర్శింపజేసాడు.

—0—

## శుకమహర్షి

పరమానంద ఘనుడైన శ్రీకృష్ణ భగవానుడు రాసేశ్వరీ సమేతంగా గోలోకధామంనుండి వ్రజ భూమికి వచ్చాడు. గోలోక ధామంలో నిత్య పార్షదుల చిత్తాలు ఈ లీలలను దర్శించకుండ ఎలా ఉండ గలుగుతాయి. శ్రీ రాధికాదేవి యొక్క క్రీడాశుకం ఓ పరమ పావన శుక రూపాన్ని ధరించింది. హిమాల పావన ప్రదేశంలో విహరించ సాగింది. పార్వతీ

భగవతి శ్రీకృష్ణ చంద్రుని అమృత గాథను వినవలసి ఉంది. ఆ గుహ్య రహస్యాన్ని పరమేశ్వరుడు ఏకాంతంలో వినిపించా లనుకున్నాడు. అమర నాథ ప్రదేశంలోని నిర్జన స్థానంలో ఓ శుకాండం కూడ ఉంది. దానిమీదకు ధ్యానం పోలేదు. శంకర భగవానుడు కథను వినిపించసాగాడు. పార్వతీదేవి నిద్రిస్తూండగా గ్రుడ్డునుండి వెలువడిన శుక శిశువు 'ఊ-ఊ' అనసాగింది.

'తిర్యగ్యోనిలో ప్రభవించిన ప్రాణి ఈ రహస్యానికి అనధికారి' అంటూ శంకర భగవానుడు త్రిశూలాన్నెత్తి పరుగెత్తాడు. శుక శాబకం ఎగిరెగిరి వ్యాసపత్ని అయిన వటిక ముఖంలో దూరిపోయింది.

"స్వామీ! మీరు నాకు పుత్రుడు కలుగుతాడని వరమిచ్చారు" వ్యాసర్షి మహాదేవ భగవానుని శాంతింప జేసాడు. వ్యాసర్షి కఠోర తపస్సుకు ప్రసన్నుడైన శంకర భగవానుడు అతనికి పరమ తేజస్వియైన పుత్రరత్నాన్ని కలుగుతాడని వరమిచ్చాడు.

కుమారా! నువ్వు బయటకు రా. నేను నీ సుందర ముఖాన్ని చూడ గోరు తూన్నాను." ద్వాదశ వర్షాలు గతించిపోయాయి. కానీ వ్యాసపత్ని యొక్క గర్భస్థ బాలుడు బహిర్గతుడు కావడంలేదు. వ్యాస భగవానుడు గ్రహించి పలికాడు - "వత్సా! నువ్వు నీ తల్లిని కష్టపెట్టకు. బయటకు వచ్చినా నిన్ను మాయ బేధించదు.' - అన్నాడు.

"శ్రీకృష్ణ చంద్రుడు మాట యిస్తే నేను బయటకు వస్తాను" గర్భస్థ బాలకుడు పూర్ణ వేదజ్ఞుడైపోయాడు. శ్యామసుందరుడు వచ్చి ఆశ్వాసన మీయక తప్పలేదు. బాలుడు ప్రభవిస్తూనే అరణ్యాలకు వెళ్ళి పోయాడు. మాయా ప్రభావంతేని దానిపై ఆసక్తి మోహాలేమి పనిచేస్తాయి. అతడు ఏకాంతంలో తపస్సు చేసుకోవాలి.

"పుత్రా! అంటూ వ్యాసర్షి విరహ కాతరుడై కుమారుని వెంట బయలుదేరాడు. కానీ వృక్షా లన్నింటినుండీ అతనికి వినిపించింది. తంద్రీ సర్వాత్మ భావాన్ని పొందిన అతని శుకుడు మరలివస్తాడా ?'

నువ్వు నాచే ఈశ్లోకాన్ని పూర్తిగా చదివించు. బ్రహ్మచారులుకొందరు అర్ధ శ్లోకాన్ని మాటికీ మాటికీ అధ్యయనిం చేస్తున్నారు. అత్యంత మంద రుడైన శ్యామసుందరుని శోభ - అందులో వర్ణించబడి ఉంది. శుకదేవు డది విని ఆ విద్యార్థుల దగ్గరకు వచ్చాడు. విద్యార్థులకు అర్ధ శ్లోకం మాత్రమే వచ్చును. వారు ఆచార్యుని దగ్గరకు రావలసి వచ్చింది.

'ఇటువంటివి 18 వేల శ్లోకాలను నేను తయారు చేసాను. వ్యాస భగవానుడు పుత్రునిచే భాగవతాన్ని సంపూర్ణంగా అధ్యయనం చేయిం చాడు. మరోవిధంగా శుకదేవుణ్ణి పిలవడం కానీ, ఆపడం కాని సాధ్యంకాదు.

వత్సా ! గురు రహితమైన జ్ఞానం అసంపూర్ణంగానే ఉండిపోతుంది. కనుక నువ్వు జనకమహారాజు ద్వారా అధ్యాత్మ విద్యను గ్రహించు." శుకదేవుడు తండ్రియొక్క అయ్యాజ్ఞను శిరసావహించాడు. మిథిలా నగరంలో పరీక్షించి జనక మహారాజు - శుకదేవుడు సమస్త భోగాల యందూ అనాసక్తంగా ఉన్న విషయాన్ని గ్రహించాడు. అట్టి అధికారిని పొందియే బ్రహ్మవిద్య సార్ధక మవుతుంది.

పరమ విరక్తుడు, సాక్షాత్తూ నంద నందన స్వరూపుడూ గోదోహన మాత్ర సమయం కూడ ఎక్కడా ఆగనివాడు అయిన శుకమహర్షి పరీక్షి న్మహారాజు దగ్గరకు విజయం చేసాడు. పరీక్షిన్మహారాజు ఋషి శాప గ్రస్తుడై గంగాతీరం చేరాడు. నాటికి 7 రోజులలో తక్షకుడు అతణ్ణి కాటు వేస్తాడు. ముని మండలి అంతా లేచి శుక మహర్షికి స్వాగతం పలికింది. పరీక్షిత్ ప్రశ్నానుసారం సప్తాహ కాలంలో శుకమహర్షి అతనికి సంపూర్ణ భాగవతాన్ని వినిపించాడు.

"మంగళం మహత్"

—0—